RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 22.09.2024 | సంపుటి : 11 సంచిక : 72 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్









## పెట్టుబడులే లక్ష్యంగా..

**విదేశాలకు డిప్యూటీ సీఎం భట్టి**

**అక్టోబర్ 4 వరకు కొనసాగనున్న పర్యటన**

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అధికారుల బృందం అమెరికా, జపాన్ దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్లింది. మైనింగ్, గ్రీన్ పవర్ విభాగాలకు సంబంధించి ఆధునిక పద్ధతులు,

మిగతా 2లో..



## ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణం

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిశీ శనివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.

మిగతా 7లో..

# అధికార దాహం.. జమిలి నాటకం

## కేంద్ర కుయుక్తులను తిప్పికొడతాం

- ఎన్నికల ముసుగులో దేశాన్ని బీజేపీ కబళించాలని చూస్తోంది
- యూనియన్ ఆఫ్ స్టేట్స్ భావనను దెబ్బతీయాలని చూస్తోంది
- ఇలాంటి పరిస్థితుల్లో ఏచూరి లేకపోవడం తీరని లోటు
- దశాబ్దాలపాటు పేదల సమస్యలపై విశేష కృషి చేశారు
- కాషాయ పార్టీని నిలువరించడంలో ఆయనది కీలకపాత్ర
- సీతారం ఏచూరి సంస్మరణ సభలో : సీఎం రేవంత్



హైదరాబాద్(జనంసాక్షి):జమిలి ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన సీతారం ఏచూరి సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్, జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని బీజేపీ కబళించాలని చూస్తోందని తీవ్రంగా స్పందించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏచూరి లేకపోవడం తీరని లోటని, ఆయన చూపిన మార్గంలోనే ఈ జమిలి ఎన్నికలకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన రేవంత్‌రెడ్డి, జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని బీజేపీ కబళించాలని చూస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు.

మిగతా 2లో..

## మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కోర్సులు

- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటీఐ/ ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ఐటీఐ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆయా

మిగతా 2లో..

### జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన

# బాధ్యత యువతదే

- ప్రతి ఒక్కరూ పరస్పరం ఎదుటి వారి మనోభావాలు దెబ్బతీయ కుండా శాంతియుతంగా ముందుకు సాగాలి
- ప్రపంచంలో ఘర్షణ పెరుగుతున్న క్రమంలో ప్రేమ, కరుణ, మానవాళికి దశ దిశ చూపుతుంది : మంత్రి ఉత్తమ్



హైదరాబాద్ (జనంసాక్షి):అనూహ్య వాతావరణ మార్పుల నేపథ్యంలో భూగోళం, పర్యావరణం, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరులోని కన్హా శాంతి వనంలో రెండోరోజు జరుగుతున్న'రైజింగ్ విత్ కైండ్‌నెస్'జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాయెద్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ది ఎన్విరాన్‌మెంట్ డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ హమ్దాన్ అల్‌షార్, ప్రపంచ బ్యాంకు దక్షిణాసియా ప్రతినిధి మార్టిన్ రైజర్, హరి క్రిష్నా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఈఓ బ్రిజేష్ ధోలాకియా తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చారు.ప్రపంచంలో శరవేగంగా సాగుతున్న అభివృద్ధి దృష్ట్యా ప్రతి ఒక్కరూ పరస్పరం ఎదుటి వారి మనోభావాలు దెబ్బతీయ కుండా శాంతియుతంగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఘర్షణ వాతావరణం పెరుగుతున్న క్రమంలో ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక చింతన మానవాళికి దశ దిశ చూపుతుందన్నారు. శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో కన్హా శాంతి వనం అద్భుతంగా పని చేస్తుందని, ప్రభుత్వం తరపున అవసరమైన మద్దతు ఇస్తామని మంత్రి ఉత్తమ్ భరోసానిచ్చారు.

## నేటి నుంచే మూసీ ప్రక్షాళన

**నదీదిశగా కదిలిన బుల్డోజర్లు**

**పరివాహక ప్రాంతాల్లోని ఆక్రమణలను తొలగించేందుకు సిద్ధమవుతున్న హైడ్రా**



2లో

## అమృత్ టెండర్లలో గోల్‌మాల్

**బీజేపీ ప్రభుత్వం విచారణ జరపాలి.. కేటీఆర్ డిమాండ్**



హైదరాబాద్(జనంసాక్షి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పురపాలికల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతి చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సీఎం తన అధికారాన్ని ఉపయోగించి బావమరిదికి పనులు అప్పగించారని ఆరోపించారు.

మిగతా 2లో..

### ఆరోపణలు నిరూపిస్తే

## రాజీనామాకు సిద్ధం

**లేకపోతే కేటీఆర్ రాజీనామా చేస్తారా? మంత్రి పొంగులేటి సవాల్**



హైదరాబాద్(జనంసాక్షి): భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ. 8,888 కోట్ల టెండర్లు ఎవరు దక్కించుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో..

## 28న హైదరాబాద్‌కు రాష్ట్రపతి ముర్ము

**ఒకరోజు పర్యటనలో నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవానికి హాజరు**

వార్త 2లో

### అరికెపూడి నేతృత్వంలో

## తొలిసారి పీఏసీ భేటీ

**సమావేశాన్ని బహిష్కరించిన బీఆర్ఎస్**

హైదరాబాద్(జనంసాక్షి): తొలిసారి ఏర్పడ్డ పిఏసి భేటీని విపక్ష బిఆర్ఎస్ బహిష్కరించింది. తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్‌లో పీఏసీ సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ అరెకపూడి గాంధీ అధ్యక్షతన దీన్ని ఏర్పాటు చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు, పీఏసీ సభ్యులు హాజరయ్యారు. పీఏసీ సమావేశాన్ని భారాస సభ్యులు బహిష్కరించారు. ఛైర్మన్‌గా అరెకపూడి గాంధీని నియమించడంపై

మిగతా 2లో..



## పనిగంటలపై పోరాడుతా

**వారానికి 40 గంటలకు మించకూడదు**

**పార్లమెంట్‌లో చట్టం తెచ్చేందుకు కృషి చేస్తాం**


**రాహుల్ గాంధీ**

దిల్లీ(జనంసాక్షి): పని ఒత్తిడి కారణంగా యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియాలో పనిచేస్తున్న 26 ఏళ్ల ఛార్టర్డ్ అకౌంటెంట్ అన్నా సెబాస్టియన్ మృతిచెందిన ఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం బాధితురాలి తల్లిదండ్రులతో మాట్లాడారు. పని విధానాలను మెరుగుపర్చే అంశంపై తాను పోరాడుతానని

మిగతా 2లో..

## కమిషన్‌ను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారా!?

**క్వాలిటీ ఇంజినీర్ల పొంతనలేని సమాధానాలపై జస్టిస్ ఘోష్ సీరియస్**



హైదరాబాద్(జనంసాక్షి):కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఈ మేరకు ఇవాళ కమిషన్ ముందు క్వాలిటీ కంట్రోల్ విభాగం ఇంజినీర్లు హాజరయ్యారు. అఫిడవిట్ల ఆధారంగా ఇంజినీర్ల క్రాస్ ఎగ్జామినేషన్ విచారణ జరుగింది. కమిషన్ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పకపోవడంతో ఓ దశలో జస్టిస్ పీసీఘోష్ సీరియస్ అయ్యారు.మేడిగడ్డ సహా అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పనులు, నాణ్యత, నిర్మాణ సమయంలో నాణ్యతా పరీక్షలు, ధ్రువీకరణకు సంబంధించి ఇంజినీర్లను జస్టిస్ పీసీఘోష్ ప్రశ్నించారు. కాళేశ్వరం విచారణ కమిషన్ ముందు క్వాలిటీ కంట్రోల్ విభాగానికి చెందిన పది మంది ఇంజినీర్లు హాజరయ్యారు. గతంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల వద్ద క్యూసీ విధులు నిర్వర్తించిన ఇంజినీర్లు అందులో ఉన్నారు. కమిషన్ ముందు గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా జస్టిస్ పీసీ ఘోష్ వారిని ప్రశ్నించారు. మేడిగడ్డ ఆనకట్ట అంచనా వ్యయం పెరుగుదల, బ్యాంకు గ్యారంటీలు, కుంగుబాటు గురించి ఎస్ఈ, ఈఈలను కమిషన్ ప్రశ్నించింది. శాఖాపరమైన వైఫల్యాల వల్లే ఆనకట్ట కుంగినట్లు ఇంజినీర్లు చెప్పారు. మేడిగడ్డ ఆనకట్ట 3,4,5 బ్లాకుల్లో సమస్యలు ఉన్నాయని ఐఐటీ బృందం చెప్పిందని నిబంధనల

మిగతా 2లో..





## కొండా లక్ష్మణ్ బాపూజీకి

# సీఎం రేవంత్ నివాళి

హైదరాబాద్(జనంసాక్షి):

తొలి, మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీని సీఎం రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. తన నివాసంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. 1969లో తన మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను సీఎం గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యేగా, శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయటంతో పాటు నిరంతరం బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి బాపూజీ తపించారన్నారు. కాగా, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఈ నెల 27న అధికారికంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు.

## పెట్టుబడులే లక్ష్యంగా..

లోతైన అధ్యయనంతోపాటు పెట్టుబడులను ఆహ్వానించడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అధికారుల బృందం ఈ రోజు హైదరాబాద్ నుంచి అమెరికాకు బయలుదేరింది. ఈనెల 21 నుంచి అక్టోబర్ 4 వరకు పర్యటన కొనసాగనుంది. మైనింగ్, గ్రీన్ పవర్ విభాగాలకు సంబంధించి ఇంటర్నేషనల్ ఎక్స్–పోతోపాటు, ప్రముఖ కంపెనీల ప్రధాన కార్యాలయాల సందర్శన, పెట్టుబడిదారులతో డిప్యూటీ సీఎం సమావేశం కానున్నారు. ఈనెల 24,25 తేదీల్లో అమెరికాలోని లాస్‌వేగాస్‌లో జరగనున్న అంతర్జాతీయ మైనింగ్ ఎక్స్‌పోలో పాల్గొంటారు. అక్కడ వివిధ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. ఈనెల 26న లాస్ ఏంజెల్స్‌కు చేరుకుంటారు. ఈనెల 27న ఎడ్ వార్డ్స్, సన్ బోర్న్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ విధానాన్ని పరిశీలిస్తారు. ఈనెల 28వ తేదీన పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. ఈ నెల 29న టోక్యోకి చేరుకుంటారు. ఈనెల 30న స్థానిక పెట్టుబడిదారులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు. అక్టోబర్ 1న పెట్టుబడిదారులతో వ్యక్తిగతంగా (వన్ టు వన్) సమావేశమవుతారు. యామాన్షి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంటును సందర్శిస్తారు. అక్టోబర్ 2న తోషిబా, కవాసాకి, అక్టోబర్ 3న పానసోనిక్ ప్రధాన కార్యాలయాలను సందర్శిస్తారు, అక్టోబర్ 4న హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. ఈ పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ తదితరులు వెళ్లారు.

## అరికెపూడి నేతృత్వంలో

# తొలిసారి పీఏసీ భేటీ

శ్రీధర్‌బాబును నిలదీశారు. పీఏసీ ఎంపిక తీరును నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించామని భారాస నేత ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఎంపిక అప్రజాస్వామికంగా జరిగిందన్నారు. ఇటీవల పీఏసీ ఛైర్మన్‌గా అరెకపూడి గాంధీని నియమించ డాన్ని భారాస నేతలు విమర్శించారు. ఈక్రమంలో భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, గాంధీ సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకున్నారు. అరికెపూడి నియామకం తరవాత శనివారం తొలిసారిగా పీఏసీ సమావేశమైంది. అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రులతోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు హాజరయ్యారు. సమావేశం ప్రారంభమైన కాసేపటికే బీఆర్ఎస్ నేతలు మంత్రులతో వాగ్వాదానికి దిగారు. అర్హత లేని గాంధీకి పీఏసీ ఛైర్మన్‌గా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యకు నిరసనగా తాము సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉదయం 11 గంటల తర్వాత సమావేశమైన ప్రజాపద్దుల కమిటీ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబుతోపాటు సభ్యులైన ప్రశాంత్ రెడ్డి, రావూరి ప్రకాశ్ రెడ్డి, వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, గంగుల కమలాకర్, రామ్‌రావు పవార్, అహ్మద్ బిన్న అబ్దుల్లా బలాల,కూనంనేని సాంబశివరావు సహా ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, బానుప్రసాద్‌రావు, జీవన్ రెడ్డి, ఎల్ రమణ హాజరయ్యారు.

# అధికార దాహం.. జమిలి నాటకం

రాష్ట్రాల కలయికే భారత్ అన్న ముఖ్యమంత్రి, యూనియన్ ఆఫ్ స్టేట్స్ భావనను దెబ్బతీసేలా బీజేపీ జమిలి ఎన్నికలను తీసుకొస్తుందని ధ్వజమెత్తారు. కాషాయ పార్టీని నిలువరించడానికి కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పనిచేసేలా ఏచూరి కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ రాజకీయాల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని సీతారాం ఏచూరి నిలిపారని కీర్తించారు."దశాబ్దాలపాటు పేదల సమస్యలపై సీతారాం ఏచూరి కృషి చేశారు. సీతారాం ఏచూరితో మాట్లాడుతుంటే జైపాల్‌రెడ్డితో మాట్లాడుతున్నట్లు అనిపించింది. జీవితకాలం నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడే ఉండి వ్యక్తులు అరుదు. రాహుల్‌గాంధీతో సీతారాం ఏచూరికి చాలా మంచి సంబంధాలు ఉన్నాయి. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు కలిసి యూపీఏ–1, 2 ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. యూపీఏ–1, 2 హయాంలో పేదలకు అనుకూలమైన పథకాలు తెచ్చారు. పేదలకు అనుకూలమైన పథకాలు తీసుకురావడంలో ఏచూరి కృషి చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్‌పై కేంద్రమంత్రి బిట్టూ అసభ్యంగా మాట్లాడారు. కేంద్రమంత్రి బిట్టూ చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ ఖండించలేదు. భాష, ప్రాంతం, మతాల మధ్య బీజేపీ చిచ్చుపెట్టి అధికారంలో ఉండాలని చూస్తోందన్నారు.

# మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కోర్సులు

కోర్సులకు అవసరమైన సిలబస్ రూపకల్పనకు ఓ కమిటీని నియమించి, నిపుణులు, విద్యావేత్తలు సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక, ఉపాధి కల్పన శాఖ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రతి ఐటీఐ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు ఉండేలా చూడాలని, శిక్షణ తీసుకుంటున్న వారికి సమగ్రమైన శిక్షణ అందేలా జాగ్రత్త పడాలని సూచించారు. ఐటీఐ కళాశాలల పర్యవేక్షణ, తనిఖీలు క్రమం తప్పకుండా చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో ఐటీఐ/ ఏటీసీ లేని శాసనసభ నియోజకవర్గాలను గుర్తించి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ నగరం మినహా 100 నియోజకవర్గాల్లో ఐటీఐ/ఏటీసీలు ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ/ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్దన్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పనిగంటలపై పోరాడుతా

వారికి హామీ ఇచ్చారు.కేరళ లోని కోచిలో గల అన్నా సెబాస్టియన్ నివాసానికి నేడు ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ ఛైర్మన్ వెళ్లారు. అక్కడి నుంచి ఆయన రాహుల్ గాంధీకి వీడియోకాల్ చేయగా.. బాధితురాలి తల్లిదండ్రులను కాంగ్రెస్ నేత పరామర్శించారు. బిడ్డను కోల్పోయిన బాధలోనూ వారు ఆఫీసుల్లో పని పరిస్థితులు మెరుగుపడాలని గళమెత్తడాన్ని అభినందించారు. కోట్లాది మంది వృత్తి నిపుణుల ప్రయోజనాల కోసం వారు ధైర్యంగా మాట్లాడుతున్నారని అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఈ అంశంపై తాను కూడా శాయశక్తులా పోరాడుతానని హామీ ఇచ్చారు. అంతేగాక.. అన్నా జ్ఞాపకార్థం దేశవ్యాప్తంగా వృత్తి నిపుణుల కోసం ఓ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఏఐపీసీ ఛైర్మన్‌కు రాహుల్ సూచించారు. ఆయన సూచన మేరకు.. పనిఒత్తిడి, వర్క్ కల్చర్‌కు సంబంధించిన సమస్యలను తెలుసుకోవడం కోసం త్వరలోనే ఓ హెల్ప్‌లైన్ నంబరును ఏర్పాటు చేయనున్నట్లు ఏఐపీసీ ఓ ప్రకటనలో వెల్లడించింది.ఇదిలా ఉండగా.. అన్నా సెబాస్టియన్ తండ్రితో కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కూడా మాట్లాడిన సంగతి తెలిసిందే. పని ప్రదేశాల్లో మానవ హక్కులను అడ్డుకోకూడదని ఆయన అన్నారు. వారానికి 40 గంటలకు మించి పని ఉండకూదని, ఇందుకోసం పార్లమెంట్‌లో చట్టం తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు.యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌లో పనిచేస్తున్న కోచికి చెందిన అన్నా సెబాస్టియన్ ఈ ఏడాది జులై 20న మరణించారు. పుణెలోని సంస్థ కార్యాలయంలో విధుల్లో ఉండగా.. అస్వస్థతకు గురవడంతో తోటి ఉద్యోగులు ఆస్పత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. పని ఒత్తిడే ఆమె మరణానికి కారణమంటూ కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు అన్నా సెబాస్టియన్ తల్లి అనితా ఇటీవల ఈవై ఇండియా హెడ్‌కు రాసిన లేఖతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

## కమిషన్‌ను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారా!?



ప్రకారం తగిన చర్యలు తీసుకున్నప్పటికీ పరిష్కారం కాలేదని తెలిపారు.అంచనా వ్యయం పెంపు, బ్యాంకు గ్యారంటీలకు సంబంధించిన ప్రశ్నలకు ఇంజినీర్లు సమాధానాలు దాట వేశారు. అన్నారం ఆనకట్ట డిజైన్ సరిగా లేదని సంబంధిత ఈఈ తెలిపారు. వరదకు తగ్గట్లుగా డిజైన్ లేదని సెకనుకు ఐదు మీటర్ల వరదను తట్టుకునేలా రూపొందిస్తే 18 మీటర్ల వరకు వరద వస్తోందని ఇంజినీర్లు తెలిపారు. అన్నారం బ్యారేజీ అలైన్‌మెంట్ సరిగా లేకపోవడంతో సమస్యలు వస్తున్నాయన్న ఇంజినీర్లు మొన్నటి వరదలకు కూడా ఏడు మీటర్ల లోతు ఇసుక పేరుకుపోయిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గేట్లు మూసివేసే పరిస్థితి కూడా లేదని పేర్కొన్నారు. మూడు ఆనకట్టలకు సంబంధించిన నాణ్యత, నియంత్రణ గురించి క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లను కమిషన్ ప్రశ్నించింది. కమిషన్ ముందు వారు భిన్న సమాధానాలు చెప్పారు. బ్యారేజీల సైట్ విజిట్లు రెండు, మూడు నెలలకోమారు అని కొందరు అసలు సైట్ విజిట్ చేయలేదని మరికొందరు సమాధానం ఇచ్చారు.ప్రాజెక్టు నిర్మాణంలో క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్ల పాత్ర, చేసిన పరీక్షల గురించి కమిషన్ ప్రశ్నించింది. మూడు బ్యారేజీలకు ఎంత చొప్పున ఇసుక, సిమెంట్, కాంక్రీట్ వాడారని అడిగింది. కమిషన్ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పకపోవడంతో ఓ దశలో జస్టిస్ పీసీ ఘోష్ సీరియస్ అయ్యారు. పొంతన లేని సమధానాలు చెబుతూ కమిషన్?ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ దగ్గర వివరాలు అన్నీ ఉన్నాయని, అడిగిన వాటికి తగిన సమాధానాలు చెప్పాలని స్పష్టం చేశారు.

# నేటి నుంచే మూసీ ప్రక్షాళన

హైదరాబాద్(జనంసాక్షి):

ఆదివారం నుంచి మూసీ పరివాహక ప్రాంతాల్లోని ఆక్రమణలను తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది .మొదటి విడతగా నది గర్భంలోని ఆక్రమణలను తొలగించనున్నారు. వీటిని తొలగించేందుకు హైడ్రాకు బాధ్యతలు అప్పగించారు. సుమారు 12 వేల ఆక్రమణలున్నట్లు గుర్తించిన ప్రభుత్వం, 55 కిలో మీటర్ల మేర మూసీ నదిని అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించింది.శనివారం ఉదయం మలక్‌పేట నియోజకవర్గంలోని పిల్లి గుడిసెలలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. మూసీ పరివాహక ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసీ సుందరీకరణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని ఆయన తెలిపారు. మూసీ ప్రాంతాన్ని పర్యాటక , పారిశ్రామిక, ఉపాధి అవకాశాలు పెంచే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కొత్త ఇన్నోవేటెడ్ కార్యక్ర మంగా తీసుకుని ముందుకు వెళ్తుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, పునః నిర్మాణాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇంటి నిర్మాణాలు ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే విషయాలను అధికారులను అడిగి తెలు సుకు న్నారు.అనంతరం చంచల్‌గూడ ప్రభుత్వ డిగ్రీ కళా శాల నూతన భవనాన్ని పరిశీలించారు. భవనం పూర్త యినప్పటికీ ఇంకా వసతి సౌకర్యాలు కల్పించలేదని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఈ క్రమంలో విద్యార్థులతోనూ మాట్లాడుతూ సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హైద రాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు మలక్‌పేట్ నియోజకవర్గం లోని పిల్లి గుడిసెలు ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను సందర్శిస్తున్న సమయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కి చేదు అనుభవం ఎదురయ్యింది. డబుల్ బెడ్ రూమ్‌ఇళ్లు రాని స్థానికులు మంత్రి పొన్నం ప్రభాకర్ వద్ద ఆవేదన వ్యక్తంచేశారు. తమకు ఇళ్లను కేటాయించి న్యాయం చేయ్యాలంటూ డిమాండ్ చేశారు. తమ సమస్యలను విన్నవించినప్పటికీ మంత్రి పట్టించుకోకుండా వెళ్లారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అమృత్ టెండర్లలో గోల్‌మాల్

హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు అప్పగించారు. రూ.2 కోట్ల లాభం ఉన్న కంపెనీ రూ.1000 కోట్ల విలువైన పనులు చేస్తుందా? అమృత్ పథకంలో జరిగిన టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదు. టెండర్లపై కేంద్రం విచారణ జరిపించాలి. ఇప్పటి వరకు జరిగిన అమృత్ పథకం టెండర్లను రద్దు చేయాలి. ఈ టెండర్ల అవినీతిపై కేంద్రానికి లేఖ రాశాం. ప్రభుత్వం చేసిన అక్రమాలన్నీ బయటపెడతాం అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథాచిత్రం నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్ష్యాలతో సహా బయటపెట్టారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8,888 కోట్ల రూపాయల భారీ అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కేటీఆర్ విమర్శించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారని అన్నారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకపోయినా వేల కోట్ల రూపాయల పనులను కట్టబెట్టారని విమర్శించారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి, ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని తెలిపారు. పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారని కేటీఆర్ అన్నారు. ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారని తెలిపారు. 1,137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ



20 శాతం పని చేస్తుందని, రేవంత్ రెడ్డి బావమరిది 80 శాతం వెయ్యి కోట్ల పని చేస్తుందని అంటున్నారని పేర్కొన్నారు. ఐహెచ్‌పీ అనే కంపెనీ ఈ మేరకు సెబీకి సమాచారం ఇచ్చిందని అన్నారు. ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన్ రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్వయంగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తెరలేపారని కేటీఆర్ అన్నారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7, 11, 13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణను ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పదవి కోల్పోతారని అన్నారు. తన కుటుంబ సభ్యులకు లబ్ది చేకూరిస్తే, ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులేనని స్పష్టం చేశారు. ఇవే చట్టాల కింద సోనియా గాంధీ తన పదవిని కోల్పోయిందని గుర్తుచేశారు. 2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ ఛైర్‌పర్సన్‌గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం తన పదవిని కోల్పోయిందని తెలిపారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప కూడా అక్రమ మైనింగ్ అనుమతులు తన కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు తన పదవి కోల్పోయారని గుర్తుచేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవన్ ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారని అన్నారు. ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం వలన ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చిందని తెలిపారు. వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదని అన్నారు. టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతామని కేటీఆర్ తెలిపారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు. అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వ పథకమని.. అందుకే ఈ టెండర్లలో జరిగిన అభివృద్ధి అక్రమాలపై నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశామని తెలిపారు. ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరామని అన్నారు.రాష్ట్రంలో బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకంలో జరిగిన అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో బీజేపీ కుమ్మక్కు కాకపోతే పూర్తిస్థాయి ఎంక్వైరీకి కేంద్రం ఆదేశించాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు.

# నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

టెండర్లను గత ప్రభుత్వమే రూ.3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలుగా పిలిచిందని వివరించారు. పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే గత ప్రభుత్వం ఈ టెండర్లను కట్టబెట్టిందని గుర్తు చేశారు."రూ.8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే నేను రాజీనామాకు సిద్ధం. నిరూపించలేకపోతే కేటీఆర్ రాజీనామా చేస్తారా? ఈ ప్రభుత్వం కేవలం రూ.3,516 కోట్ల పనులకే టెండర్లు పిలిచింది. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పేరు మీద రూ.39వేల కోట్ల ప్రజాధనం లూటీ చేశారు. విమర్శనాత్మకంగా ఉండే విమర్శలు చేయాలని కేటీఆర్‌కు సూచిస్తున్నా. ఆధారాలతో కూడిన విమర్శలు చేయాలి. ఖమ్మంలో నాపై పోటీ చేసిన ఉపేందర్‌రెడ్డి అల్లుడు సృజన్‌రెడ్డి ఒకటి దక్కించుకున్నారు. టెండర్లు వేయొద్దని ఏ కంపెనీని కూడా ప్రభుత్వంలోని పెద్దలు బెదిరించలేదు. మేం పిలిచిన రీ టెండర్లలో గతంకంటే రూ.54 కోట్లు తక్కువకే బిడ్లు వచ్చాయి" అని మంత్రి పొంగులేటి వివరించారు.

## ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్‌బొల్లా మరో టాప్ కమాండర్ మృతి

బీరూర్(జనంసాక్షి):

హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ వరుస దాడులతో విరుచుకుపడుతోంది. లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ క్షిపణులు ప్రయోగించిన సంగతి తెలిసిందే.ఈ దాడుల్లో కనీసం 31 మంది మృతి చెందారు. వారిలో మరో సీనియర్ కమాండర్ ఉన్నాడని తాజాగా హెజ్‌బొల్లా వెల్లడించింది. గత అక్టోబర్ నుంచి ఈ ఏడాది ప్రారంభం వరకు హెజ్‌బొల్లా ప్రత్యేక దళం రద్వాన్‌కు సంబంధించిన మిలిటరీ కార్యకలాపాలను పర్యవేక్షించిన అహ్మద్ మహ్మద్ వాహ్బీ.. ఇజ్రాయెల్ దాడిలో చనిపోయినట్లు హెజ్‌బొల్లా తెలిపింది. మంగళ, బుధవారాల్లో పేజర్లు, వాకీటాకీల పేలుళ్లతో హెజ్‌బొల్లా శ్రేణుల్లో వణుకు పుట్టించిన ఇజ్రాయెల్ శుక్రవారం క్షిపణులతో విరుచుకుపడింది.

# 28న హైదరాబాద్‌కు రాష్ట్రపతి

హైదరాబాద్(జనంసాక్షి): ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. ముర్ము తన ఒకరోజు పర్యటన సందర్భంగా నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతారని ఆమె తెలియజేశారు. అనంతరం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభిస్తారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా, రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖను ఆదేశించారు.డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పొలిటికల్ కార్యదర్శి రఘునం దన్ రావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి, సీఎండీ టీ ఎస్‌పీడీసీఎల్ ముషారఫ్, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
యూనిట్-1, నాగర్‌కర్నూల్ జిల్లా

సంఖ్య.జి2/236/2024 తేది: 12-08-2024
గెజిట్ నెం.35/2024

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం -VII

(Declaration) రూడీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.26 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-82 (MJR-20) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.26 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-82 (MJR-20) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూడీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము:తాండ్ర మండలం:కల్వకుర్తి జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 83 | పట్టా | మెట్ట | 0.26 | లింగం సావిత్రి భర్త మల్లయ్య (0.26)<br>లింగం రాఘవేందర్ తండ్రి మల్లయ్య<br>లింగం నాగేష్ తండ్రి మల్లయ్య<br>లింగం పెద్దమ్మ భర్త చంద్రయ్య<br>ఈదులపల్లి రామయ్య తండ్రి సాయన్న<br>ఈద్దులపల్లి నర్సమ్మ భర్త రామయ్య<br>చలికె పావని భర్త నాగరాజు<br>ఈదులపల్లి పార్వతమ్మ భర్త కృష్ణయ్య<br>ఈదులపల్లి కృష్ణయ్య తండ్రి రామయ్య<br>ఈ బాలయ్య తండ్రి రాములు<br>ఈ లక్ష్మమ్మ భర్త బాలయ్య<br>ఈదులపల్లి శ్రీనివాస్ తండ్రి రాములు<br>లింగం పార్వతమ్మ భర్త శాయిలు<br>ఎగిరిశెట్టి శ్రీనివాస్ తండ్రి బాలయ్య<br>లింగం చంద్రయ్య తండ్రి జంగయ్య<br>లింగం సాయిలు తండ్రి జంగయ్య<br>జనిగెల నారమ్మ భర్త నారయ్య<br>జనిగెల యల్లయ్య తండ్రి జంగయ్య<br>పబ్బు రాజు తండ్రి లక్ష్మయ్య<br>జనిగ గణేష్ తండ్రి ఎల్లయ్య | 89 | 82 | 104 | 84 | లేవు | లేవు | లేవు | లేవు |
| మొత్తము | | | | ఎ.0.26గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూడీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే) యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

సం/- అదనపు కలెక్టరు, నాగర్‌కర్నూల్

సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.258/LA/PP/Advt/Pub/2024-25

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి






- అడిషనల్ కలెక్టర్ మోతిలాల్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని క్రీడలలో పాల్గొనడం వల్ల విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటారని జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ పేర్కొన్నారు, శనివారం మంచిర్యాలలోని హైటెక్ సిటీ లో గల మంచిర్యాల క్లబ్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో మంచిర్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల ప్రారంభ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు, క్రీడలలో గెలుపోటములు సహజమని కిరాస్ఫూర్తితో స్వీకరించాలని తెలిపారు, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడలో మన జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని గత సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో అత్యున్నత కనబరిచిన విధంగానే ఈ సంవత్సరం కూడా మంచి రిజల్ట్ సాధించాలని జిల్లాకు పేరు తేవాలని తెలిపారు, స్కూల్ గేమ్స్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహణకు సహకారం అందించిన బ్యాడ్మింటన్ అసోసియేషన్, మంచిర్యాల క్లబ్ వారిని డీఈఓ ప్రత్యేకంగా అభినందించారు, మంచిర్యాల క్లబ్ అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్రావు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడానికి మంచిర్యాల క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి రాజు వీర్, మంచిర్యాల జిల్లా ఎస్జిఎఫ్ సెక్రటరీ పని రాజా, కాలేజ్ గేమ్స్ సెక్రటరీ బాబురావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లూరు సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ మీనారెడ్డి, జాయింట్ సెక్రెటరీ రమేష్ రెడ్డి,కార్యవర్గ సభ్యుడు కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్లు రాజయ్య, నందం శ్రీనివాస్, బెల్లం శ్రీనివాస్, రాజేష్, రవి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు, ఈ ఎంపిక పోటీలలో అదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల నుంచి అండర్ 14, 17, 19 బాల బాలికలు పాల్గొన్నారు.

# ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌ను జయించవచ్చు






- వాసవీ శ్రీ నిలయం లో మహిళల ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ప్రారంభించిన హైదరాబాద్ జిల్లా అడిషినల్ జడ్జ్ శ్రీ.కె.మురళీమోహన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ద్వారా ఉచితంగా క్యాన్సర్ టెస్టులను చింతలకుంటలోని వాసవి శ్రీ నిలయంలో మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక వారు ఎమ్ ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన హైదరాబాద్ జిల్లా అడిషినల్ జడ్జ్ శ్రీ.కె.మురళీమోహన్ గారు మాట్లాడుతూ మహిళలు ప్రతి సంవత్సరం క్యాన్సర్ తో పాటు అన్ని రకాల ఆరోగ్య సంబంధిత టెస్టులు చేయించుకోవాలని సూచించారు. తద్వారా క్యాన్సర్ ను సులువుగా జయించవచ్చునీ , క్యాన్సర్ వలన భయపడవలసిన అవసరం లేదనీ ఎంతో మంది ప్రముఖులు ముందస్తుగానే టెస్ట్ చేయించుకొని కాన్సర్ విజేతలుగా జీవిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి శ్రీ నిలయం సొసైటీ డైరెక్టర్లు వెంకట్ రెడ్డి, సంజీవ రావు మరియు మాభూమి మహిళా సభ్యులు పద్మలత,శరణ్య,దివ్య,రాజేశ్వరి, సుధా గుప్త తదితరులు పాల్గొన్నారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 160 మందికీ ఓరల్, సర్వైకల్, పాప్ స్మియర్, మెమోగ్రామ్ టెస్టులు చేసినట్లు రేడియాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక మరియు కో ఆర్డినేటర్ సర్వేశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ క్యాన్సరు స్క్రీనింగ్ క్యాంపులో ఎన్ జె కాన్సర్ ఆసుపత్రికి చెందిన 12 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వాసవీ శ్రీ నిలయం లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటు చేయమని కోరగానే క్యాంపు ఏర్పాటు చేసిన ఎం ఎన్ జె కాన్సర్ ఆసుపత్రి డైరక్టర్ ఎం శ్రీనివాసులు గారికి మాభూమి సాహిత్య సాంస్కృతిక చైతన్య వేదిక పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సమన్వయకర్త గొర్రెపాటి నర్సింహ ప్రసాదు సభ్యులు ఉదయశంకర్, నాగిరెడ్డి, ఇ.రఘునందన్ , శంకర్ లు తెలిపారు.



# యథా రాజా తథా పోలీసులు

- రాష్ట్రప్రభుత్వ తీరుపై హరీష్ మండిపాటు

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే.. సీనియర్ పోలీస్ అధికారులు పడిన కష్టమంతా వృథా అవుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు పోలీసు అధికారులకు సంబంధించి అవినీతి ఆరోపణలపై వచ్చిన కథనాలపై ఎక్స్ వేదికగా స్పందించారు. యువ అఖిల భారత సర్వీస్ అధికారులకు ప్రభుత్వాలు ఆదర్శంగా ఉండి, వాళ్లకి పని పట్ల నిబద్ధత, ప్రజా సేవ పట్ల అంకితభావాన్ని నేర్పించాలన్నారు. కానీ 'యథా రాజా తథా పోలీసులు' అన్నట్లు రాష్ట్రంలో పరిస్థితి తయారైందని వ్యాఖ్యానించారు. భారాస అధినేత కేసీఆర్ ఆలోచనలతో గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దామని, ఆ ప్రక్రియలో ఎందరో తెలంగాణ సీనియర్ ఐపీఎస్ పోలీస్ అధికారుల పాత్ర కచ్చితంగా ఉందన్నారు. అలాంటి తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే పోలీస్ అధికారులు పడ్డ కష్టమంతా వృథా అవుతుందన్నారు. ఒక్కసారి ఈ విషయాన్ని తెలంగాణ సీనియర్ పోలీస్ అధికారులు పునరాలోచించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి సూచించారు.

# కాంగ్రెస్ హయాంలో భూ దందాలు, కిడ్నాప్‌లు

- మైనింగ్ ఇసుక మాఫియాలో ఉంది కాంగ్రెస్ నాయకులే
- బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్ లను ఆపాలి
- బిఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఉరేకునేదే లేదు
- కాంగ్రెస్ గుండల్లారా తస్మాత్ జాగ్రత్త
- ప్రజల కోసం జైలు కైనా వెళ్తా
- మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి/దేవరుప్పుల, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గంలో భూకబ్జాలు కిడ్నాప్లు ఇసుక మాఫియా దందాలు జరుగు తున్నాయని, అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని, తమ కార్యకర్తలను నాయకులను కాపాడుకు నేందుకు తాను జైలుకు వెళ్లేందుకు అయినా సిద్ధమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు, శనివారం జనగామ జిల్లా, పాలకుర్తి నియోజక వర్గం లోని దేవరుప్పుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్ ని నిరసిస్తూ వెంటనే బిఆర్ఎస్ నాయకులను విడుదల చేయాలని పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో భూ దందాలు, కిడ్నప్ లు.మైనింగ్ ఇసుక మాఫియాలో కాంగ్రెస్ నాయకుల ఆగడాలు పెట్రేగిపోతున్నాయని, ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ధ్వజమెత్తారు, అధికారం ఉంది కదా అని, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఉరేకునేదే లేదని హెచ్చరించారు, కాంగ్రెస్ నాయకులు గుండల్లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజల కోసం జైలు కైనా వెళ్లేందుకు సిద్ధమని హెచ్చరించారు, కాంగ్రెస్ నాయకుల ప్రోత్బలంతో పోలీసులు బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు, కాంగ్రెస్ నాయకులకు పోలీస్ లు సహకరిస్తున్నా రన్నారు,ప్రజల పక్షన నిలబడి పోరాటం చేస్తానని, ఎన్ని కేసులు అయినా ఎదుర్కొంటానని, జైలుకు వెళ్లడానికైనా సిద్ధమన్నారు, అధికార పార్టీ అండతో పోలీసులు బిఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారన్నారు, సిపి, డీసీపీ, ఏసీపీ హామీ మేరకు ధర్నా విరమిస్తున్నామని తెలిపారు, ఈనెల 26 వరకు కాంగ్రెస్ నాయకులపై కేసు పెట్టనట్ల యితే రాష్ట్రం, జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు తో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు, గత నెలలో ఫిర్యాదు చేసిన పాండురంగారావు ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నాయకులపై కిడ్నాప్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు, ఆయనను చంపేస్తామని కాంగ్రెస్ నాయకులు బెదిరిస్తున్నారని,పాండురంగా రావు అందుకే బయటకు రావడం లేదన్నారు,ఆడియో కాల్స్, ఫోటోలతో సహా ఆధారాలు ఇచ్చారని. కేసు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు, 14 నెలల క్రితం జరిగిన లావాదేవీలను ఫిర్యాదుగా తీసుకొని చిన్నమడూరు గ్రామానికి చెందిన సర్పంచ్ కొడుకు, ఎంపీటీసీ భర్తపై కేసు నమోదు చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని అన్నారు,కాంగ్రెస్ నాయకుల అక్రమ మైనింగ్, ఇసుక దందాలపై విచారణ చేసి కేసులు నమోదు చేయాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# కోట్లాది హిందువుల మనోభావాల వ్యవహారం

- నటుడు ప్రకాశ్ రాజ్ కామెంట్స్‌పై మంచు విష్ణు

**హైదరాబాద్, సెప్టెంబర్21 (జనంసాక్షి) :** తిరుమల లడ్డూ మహా ప్రసాదం కల్తీ జరిగిందన్న ఆరోపణలపై దేశవ్యాప్తంగా భక్తులు, ధార్మిక సంస్థలు మండిపడు తున్నాయి. సత్వర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌కు మరో నటుడు, 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఘాటుగా సమాధానం ఇచ్చారు. దయచేసి ఇలాంటి విషయాల్లో ప్రకాశ్ సంయమనంతో వ్యవహరించాలని హితవు పలికారు. ప్రకాశ్‌రాజ్... దయచేసి మీరు మరీ అంతలా నిరుత్సాహపడి, అసహనం వ్యక్తం చేయాల్సిన అవసరం లేదు. తిరుమల లడ్డూ కేవలం ప్రసాదం మాత్రమే కాదు. నాలాంటి కోట్లాది హిందువుల విశ్వాసానికి ప్రతీక. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేయాలని ఇప్పటికే కోరారు. ధర్మ పరిరక్షణ కోసం తగిన చర్యలు తీసుకుంటారు. ఇలాంటి వ్యవహారంలో మీలాంటి వారు ఉంటే, మతం ఏ రంగు పులుము కుంటుందో? మీ పరిధుల్లో మీరు ఉండండి. అని మంచు విష్ణు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంపై శుక్రవారం సాయంత్రం నటుడు ప్రకాశ్‌రాజ్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను కోట్ చేస్తూ, 'మీరు ఉపముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో జరిగిన ఘటన ఇది. విచారించి నేరస్థులపై చర్యలు తీసుకోండి. మీరెందుకు అనవసర భయాలు కల్పించి, దీన్ని జాతీయ స్థాయిలో చర్చించుకునేలా చేస్తున్నారు. మనదేశంలో ఇప్పటికే ఉన్న మతపరమైన ఉద్రిక్తలు చాలు (కేంద్రంలో ఉన్న మీ స్నేహితులకు ధన్యవాదాలు జస్ట్ ఆస్కింగ్)' అని పోస్ట్ చేశారు.

# ఎస్‌బిఐ చైర్మన్ సిఎస్ శెట్టి హైదరాబాద్ పర్యటన

- సుస్థిరత, సామాజిక సంక్షేమం, బ్యాంకింగ్ ఉన్నతికి త్రిముఖ వ్యూహం




**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** భారతీయ స్టేట్ బ్యాంక్ చైర్మన్ సిఎస్ శెట్టి హైదరాబాద్ పర్యటన సందర్భంగా బ్యాంకు సుస్థిరత, సామాజిక సంక్షేమం మరియు బ్యాంకింగ్ ఉన్నతి పట్ల బ్యాంకు త్రిముఖ వ్యూహాన్ని చాటిచెప్పారు. ఈ పర్యటనలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ స్టాఫ్ కాలేజీలో విజిలెన్స్ వర్క్‌షాప్‌ను ప్రారంభించి, హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జోన్ల బ్రాంచ్ మేనేజర్‌లను ఉద్దేశించి ప్రసంగించారు. విశిష్ట కస్టమర్ సేవతో పాటు వ్యాపారంలో అన్ని రంగాల్లోనూ రాణించాలని మేనేజర్‌లకు పిలుపునిచ్చారు. ఈ దశాబ్దం దేశానికి స్వర్ణయుగం అయితే అది ఎస్‌బిఐకి కూడా స్వర్ణయుగమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఎస్బీఐ చైర్మన్ శెట్టి, అంధుల సంక్షేమం కోసం పనిచేస్తున్న దేవ్‌నార్ ఫౌండేషన్‌కు రూ.51 లక్షల విరాళం అందజేశారు. ఫౌండేషన్ లో అగ్నిమాపక వ్యవస్థ, రూఫ్‌టాప్ సౌర ఫోటోవోల్టాయిక్ వ్యవస్థల ఏర్పాటుకు ఈ విరాళం అందించానట్లు ఈ సందర్భంగా చైర్మన్ తెలిపారు.

ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎ. సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ, విభిన్న సామర్థ్యాలున్న విద్యార్థుల భద్రతకు ఎస్‌బిఐ చూపుతున్న శ్రద్ధకు ఈ విరాళం నిదర్శనమని కృతజ్ఞతలు తెలిపారు. కాగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా, ఎస్బీఐ చైర్మన్ 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది బ్యాంకు 1.8 మిలియన్ మొక్కలను నాటినట్లు, 2055 నాటికి నెట్ జీరో (స్కోప్ 1, 2, 3) లక్ష్యాన్ని సాధించాలనే ఎస్‌బిఐ దార్శనికతను శెట్టి ప్రస్తావించారు. ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఎస్బీఐ ఎన్క్లేవ్ లో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అఖిల భారత ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి సూర్య ముఖ్య అతిథిగా పాల్గొని దాతృత్వ కార్యక్రమాన్ని చేపట్టారు. సాయి సేవా సంఘ్‌కు వాటర్ డిస్పెన్సర్, కుట్టు యంత్రాలు, స్టేషనరీ వస్తువులు, పండ్లు, స్నాక్స్, కిరాణా సామాగ్రి వంటి నిత్యావసర వస్తువులను విరాళంగా అందజేసింది. ఎస్‌బిఐ, హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. దేవ్‌నార్ ఫౌండేషన్‌కు మద్దతు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సర్కిల్‌కు కేటాయించిన సీఎస్ఆర్ నిధులు పూర్తిగా వినియోగిం చబడుతున్నాయని, ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణం, పారిశుధ్యం, మహిళలు, సీనియర్ సిటిజన్ల సాధికారత, యుద్ధ వీరుల సంక్షేమం, జీవనోపాధి, వ్యవస్థాపకతను ప్రోత్సహించడంపై దృష్టి సారించి, అవసరమైన వారికి సహాయం అందిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ బహుముఖ కార్యక్రమాల ద్వారా బ్యాంకింగ్ రంగంలో విశేష ప్రతిభతో పాటు, సుస్థిరత, సామాజిక సంక్షేమం పట్ల తన నిబద్ధతను చాటుకుంటూ, ప్రతి భారతీయుని సంక్షేమానికి ఎస్‌బిఐ కృషి చేస్తోందని మరోసారి రుజువైందని నిర్వాహకులు తెలిపారు.

# షోరూమ్, కస్టమర్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన మెర్సిడెస్-బెంజ్ సిల్వర్ స్టార్






**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** విలాసవంతమైన కొనుగోలు సౌకర్యాలు, సేవా అనుభవంలో కొత్త ప్రమాణాలను ఆవిష్కరిస్తూ హైదరాబాద్‌లో నూతనంగా పునర్నిర్మించిన షోరూం మెర్సిడెస్-బెంజ్ సిల్వర్ స్టార్ మరియు కస్టమర్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించింది.

మెర్సిడెస్-బెంజ్ ఇండియా ఎండి, సీఈఓ సంతోష్ అయ్యర్ ప్రారంభించిన ఈ అత్యాధునిక సౌకర్యాలు కలిగిన షో రూం భారతదేశంలోనే మొట్టమొదటి 'మేబాచ్ లాంజ్' తో సహా అనేక విశేషాలను కలిగి ఉందని షో రూం మేనేజ్మెంట్ తెలిసింది. ఇక్కడ కస్టమర్‌లు మేబాచ్ బ్రాండ్ యొక్క సంపన్నతను ప్రత్యేకంగా అనుభవించవచ్చునని పేర్కొంది. కస్టమర్ లాబీ, స్టేజ్ కార్ డిస్‌ప్లే, హ్యాండ్‌ఓవర్ బే మరియు ప్రత్యేకమైన మేబాచ్ కార్నర్ డిస్‌ప్లే వంటి అధునాతన కస్టమర్ ఎంగేజ్‌మెంట్ స్థలాలతో పాటుగా, పునరుద్ధరించబడిన షోరూమ్ మెర్సిడెస్-బెంజ్ యొక్క మోడరన్ ఆర్కిటెక్చర్ ఆఫ్ రిటైల్ భావనను కలిగిస్తుందని వివరించింది. అదనంగా, విశ్రాంతి తీసుకోవడానికి మరియు బ్రాండ్ యొక్క సమర్పణలను అన్వేషించడానికి కస్టమర్ లాంజ్ ఏరియా కూడా ఉందనీ, అప్‌గ్రేడ్ చేయబడిన కస్టమర్ సర్వీస్ సెంటర్, రెండు పెయింట్ బూత్‌లు, డిజిటలైజ్ అనుభవం మరియు విస్తరించిన సేవా సామర్థ్యంతో, సులభమైన, ప్రీమియం సేవా అనుభవాన్ని అందిస్తుందని తెలిపింది. ఈ సెంటర్ లోపల మెర్సిడెస్-బెంజ్ కలెక్షన్‌ల ప్రత్యేక ప్రదర్శన కూడా ఉంది. ఈ పునర్నిర్మాణం అసమానమైన లగ్జరీ మరియు సజావుగా కస్టమర్స్ కు సౌకర్యవంతంగా ప్రయాణం అందించడంలో తమ బ్రాండ్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని మెర్సిడెస్బెంజ్-సిల్వర్ స్టార్ తెలిసింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో యాదగిరి శేఖర్‌రావ్‌కు మద్దతు

- ట్రాస్మా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** కరీంనగర్, ఆదిలాబాద్ ,నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేస్తున్న ట్రాస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు కు ట్రాస్మా నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ట్రాస్మా జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం స్థానిక వశిష్ట ఇంపల్స్ ఈ టెక్నో స్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యాదగిరి శేఖర్ రావ్ ను ట్రాస్మా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగాల సమస్యలు ప్రస్తావించే వారు ఇప్పటి వరకు శాసనమండలిలో ఎవరు లేరన్నారు.తనకు మద్దతు తెలిపి గెలిపించినట్లయితె ప్రైవేట్ రంగంలో ఉన్న సమస్యలను ప్రస్తావించే అవకాశం చేకూరుతుందని ఆయన ఈ సందర్భంగా ఉద్ఘటించారు,పట్టభద్రుల అభివృద్ధికి కృషి చేస్తానని, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థుల ఫీజు రియంబర్మెంట్, పెండింగ్ స్కాలర్ షిప్ లను మంజూరు చేయిస్తానని అన్నారు. రాష్ట్ర సభ్యులు ముస్తక్ ,నిర్మల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్బాస్ ,నిర్మల్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీధర్ ,టౌన్ సెక్రటరీ శ్యామ్, ట్రెజరర్ కౌశిక్ ,భైంసా టౌన్ ప్రెసిడెంట్ రఘునాథ చారి, నిర్మల్ జిల్లా ట్రాస్మా సభ్యులు పాల్గొన్నారు .

# త్వరలోనే ఇండ్ల పట్టాల పంపిణీ

- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**నస్పూర్,సెప్టెంబర్ 21, జనం సాక్షి):** సింగరేణి స్థలాలలో గత మూడు దశాబ్దాలుగా ఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారికి త్వరలోనే ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.శనివారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3,4,5,6,7,9,16,17 వార్డులలో బతుకమ్మ పండుగ కానుకగా ఆడపడుచులకు కీర్తిశేషులు కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు.

## ఆపరేషన్ కగార్...

# ఆదివాసీలపై అంతిమ యుద్ధమా?

1 జనవరి 2024 నుండి ప్రారంభమైన ఆపరేషన్ కగార్ (అంతిమ యుద్ధం) హత్యాకాండ 3 సెప్టెంబర్ 2024న జరిగిన బైరంగూడ, బస్తర్ ఎన్‌కౌంటర్‌లో 9 మందిని హత్యచేసింది. అందులో వరంగల్ జిల్లా కాజీపేట దగ్గరలో ఉన్న టేకులగూడ గ్రామానికి చెందిన యేసోబు (రణదీర్)ను కూడా హత్యచేశారు. అతనికి ముగ్గురు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు ఉన్నారు. సుమారు 35 ఏళ్ళ సుదీర్ఘ విప్లవ జీవితంలో కుటుంబం వైపు చూడకుండా ప్రజల కోసం నిరంతరంగా పోరాడుతున్నవాన్ని ఈ ఎన్‌కౌంటర్‌లో హత్య చేశారు. అతని అంత్యక్రియలు నిన్న టేకులగూడలో వేలాదిమంది ప్రజల మధ్యన చాలా విజయవంతంగా జరిగింది. అతని అంత్యక్రియలకు వెళదామనుకుంటున్న సమయంలోనే బద్రాచలం బార్డర్, కరరీడంలో మరొక ఎన్కౌంటర్ జరిగింది. ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. ఒకవైపు అంత్యక్రియలు జరుగుతుండగానే మరొక ఆరుగురిని అతికిరాతకంగా ఎన్‌కౌంటర్ పేరుతో చంపడాన్ని పౌరహక్కుల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. అధికారం ఉన్నదని ఆయుధాలు ఉన్నాయని చట్టాన్ని గుప్పిట్లో పెట్టుకొని ఎంతటి మారణహోమాన్నైనా సృష్టించగలనని ధైర్యంతో ప్రభుత్వాలు కగార్ హత్యాకాండని కొనసాగిస్తున్నాయి. ఇటువంటి హత్యాకాండలు ప్రజాస్వామ్యంలో ఎక్కువ కాలం ఉండవు. ఎందుకంటే ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించబడాలను కుంటున్నారు. ప్రజాస్వామ్యం నాలుగు కాలాల పాటు ఉండాలనుకుంటున్నారు. కానీ ప్రభుత్వాలు తాము ప్రజాస్వామికంగా పరిపాలన చేయని స్థితిలో పూర్తిగా సైన్యంపై, పోలీసులపై, మాఫియాలపై, ప్రైవేటు సాయుధ గ్యాంగులపై ఆధారపడి ప్రశ్నిస్తున్నా, పోరాడుతున్న ప్రజలపై కాని ఉద్యమకారులపై కాని తీవ్ర అణచివేతను కొనసాగిస్తున్నది. అది 2005 సాల్వాజుడుంతో ప్రారంభమై నేడు 2024 కగార్ ఇంకా కొనసాగుతుంది. దీన్ని చివరి యుద్ధంగా ప్రభుత్వం ప్రచారం చేస్తుంది. కాని ప్రజలకు ఆకలి, సమస్యలు తీరనంత కాలం ఎంతటి నిర్బంధాన్ని అమలు చేసినా పోరాటాలు ఆందోళనలు ఉంటాయి అన్న నగ్న సత్యాన్ని ప్రజలు మరచిపోకుంటే బాగుండునని పౌరహక్కుల సంఘం మరొకసారి గుర్తుచేస్తుంది. ఇప్పటికే ఉన్న అన్ని పాలక వర్గాలకు వామపక్ష ఉద్యమాలన్ని కూడా ప్రజల వైపు ఉండి ప్రాణత్యాగాలు చేస్తూ ప్రజల మౌళిక సమస్యలను పరిష్కరించడంలో ముందు భాగంలో ఉన్నాయని పార్లమెంటరీ ప్రభుత్వాలే ప్రజలకు చాలా దూరంగా ఉన్నాయని మెజారిటి ప్రజానీకం విశ్వసిస్తున్నది.

ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రారంభం నుండి ఒక వైపు శాంతి చర్చలు అంటూనే మరొక వైపు ఆదివాసీలను శవాలుగా మారుస్తూ గుర్తించడానికి వీలుకాని విధంగా చిత్రహింసలతో హత్య చేసిన వైనాన్ని చూస్తూ ఉండగలమా? ఆ శవాలను చూసినవారెవ్వరు అవి మావోయిస్టులవైనా, ఆదివాసీలవైనా అవి ఎన్ కౌంటర్గా విశ్వాసంలోకి తీసుకోలేరు. ఆ శవాలపై పాశవిక చిత్రహింసలు ప్రయోగించబడి ఉంటున్నాయి. మరణించిన కమ్లి కన్న తల్లి కూడా తన బిడ్డ శవాన్ని గుర్తించలేకపోతే, అదే గ్రామం నుండి డిఆర్జి పోలీస్‌గా ఉండి అరెస్ట్ చేసిన అతనే ఆ శవం ఆ తల్లి బిడ్డదే అని నిర్ధారణగా చెప్పాడు. తల్లిదండ్రులే గుర్తుపట్టలేని విధంగా మనుషులను హింసించి శవాలుగా మార్చిన పోలీసులకే ఆ శవాలెవరివో తెలుస్తున్నాయి. ఎంతటి అమానవీయ స్థితిలోకి ఆదివాసి జీవితాలను నెట్టివేసిందో కదా ప్రభుత్వం. ఆదివాసీలను శవాలుగా మార్చి వారి పోరాటాన్ని నిశ్శబ్దం చేసి సంపదను కార్పొరేట్లకు అందించడమే ఆపరేషన్ కగార్ లక్ష్యం. కార్పొరేట్ల కోసం కాశ్మీర్ జీలం నది, గడ్చిరోలి ఇంద్రావతి, ఛత్తీస్ ఘడ్ శబరి నదులను శవాలతో నింపే ప్రయత్నాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి. సామ్రాజ్య వాదుల కార్పొరేట్ల పెట్టుబడుల కోసమే ఆదివాసీ ప్రాంతాలను సాయుధ సరిహద్దు భద్రతా దళాలతో నింపేసి సరిహద్దు సైనిక ప్రాంతాలుగా మార్చేస్తున్నారు. నేడు బస్తర్ 7 జిల్లాల్లో అక్రమ కేసులు, బూటకపు ఎన్‌కౌంటర్‌లు శవాల మాయం, గ్రామాల్లో అర్ధసైనిక బలగాల నిరంతర దాడులతో ఆదివాసీ జీవితాలు పూర్తి ఆందోళనగా మారిపోయాయి. ఇది మరొక బలమైన సల్వాజుడుం దాడిగా కొనసాగుతున్నది. సల్వాజుడుం కాలంలోనైనా హక్కుల సంఘాలు విజనిర్ధారణ చేయగలిగే అవకాశం ఉండేది, కాని నేడు అడుగుడుగున మిలటరీ క్యాంపులతో ఇతరులెవ్వరూ అడవిలో అడుగు పెట్టలేని స్థితిని ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. భారత ప్రభుత్వం రిపబ్లిక్ అని చెప్పుకున్నప్పటికి సామ్రాజ్యవాదుల పెట్టుబడుల కోసం ఆదివాసులను హతమారుస్తున్న సత్యాన్ని మనం గుర్తించాలి. మధ్యభారత ఆదివాసులను కాపాడడంలో భాగంగా ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలనే డిమాండుతో ప్రజాసమూహాలుగా మనందరం కదులుదాం.

ఆపరేషన్ కగార్ ఈ ఏడాది 1 నుండి ప్రారంభమైన నేపథ్యంలో సుమారు వందకు పైగా ఎన్‌కౌంటర్లో 800 పైగా ఆదివాసీలు మావోయిస్టులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హతమార్చాయి. ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేసే చట్టబద్ధతను ప్రభుత్వాలు పొందినట్టుగా పరిస్థితి ఏర్పడింది. ఆపరేషన్ కగార్ పేరుతో జరిగిన ఎన్ కౌంటర్లపై నిజనిర్ధారణలను కూడా ప్రభుత్వాలు చేయనివ్వడం లేదు. ఇది ప్రభుత్వాలు తాము హత్యలు, అవి బూటకపు ఎన్కౌంటర్లుగా ప్రజల్లో ప్రచారం అయితే వాళ్లకున్నా కనీస విశ్వాసం కూడా కోల్పోతామనే భయంతో నిజాలను బయటికి రానియ్యకుండా హక్కులు సంఘాలు నిజనిర్ధారణలు చేయనివ్వడం లేదు. కానీ దేశంలో ఎన్ కౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలన్నింటిని ప్రజలు, మేధావులు, బుద్ధిజీవులు అందరూ వ్యతిరేకిస్తూనే ఉన్నారు. 3వసారి ఎన్నికైన మోదీ ప్రభుత్వం ఈసారి ఎలాగైనా సరే మావోయిస్టు ఆదివాసీ పోరాటాలను సమూలంగా నిర్మూలించాలనే పట్టుదలతో దండకారణ్యాన్ని ఒక యుద్ధక్షేత్రంగా మారుస్తున్నది. ఇప్పటికే ఆదివాసి జీవితాల్లో ఒక బలమైన ఆందోళన చోటు చేసుకున్నది. బస్తర్ నిజంగానే



సాయుధ బలగాల పహారాలో ఉచ్ఛ్వాస నిచ్వాసాలు తీస్తున్నది. వాళ్లకు రాజ్యాంగం కల్పించిన అన్ని మౌలిక హక్కులను సాయిధ బలగాల క్యాంపులు అణచివేస్తున్నాయి. ఆదివాసీల పక్షాన ఆదివాసీ బాధిత సంఘాలు ఎవరు మాట్లాడిన వారిని అరెస్టు చేసి, జైలు నిర్భంధాలకు గురిచేస్తున్నారు. అందులో భాగంగానే మూలవాసి బచావో మంచుకు చెందిన చాలామంది నేతలు అక్రమ ఉపా కేసులలో బంధీలుగా జైళ్లో ఖైదు చేయబడ్డారు. ఆదివాసీ సమాజంలో ఇంతటి నిర్బంధ పరిస్థితిని ఒకవైపు కొనసాగిస్తూనే, మరొకవైపు ఎన్ కౌంటర్ హత్యాకాండను చాలా క్రూరాతి క్రూరంగా కొనసాగిస్తూ ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేసే అధికారం తమకు ఉన్నట్టుగా ప్రకటిస్తున్నాయి. కానీ హక్కుల సంఘాలు అర్ధ శతాబ్ద కాలం నుండి ఎన్ కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే అని ఇప్పటికీ నినదిస్తూనే ఉంది. ఆది సత్యం కూడా. ఈ ఏడాది 1 జనవరి 2024, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగులూరు ముద్దం గ్రామం 6 నెలల పాపను కాల్చి చంపారు. మంగ్లీ సోడి అనే ఆరు నెలల ఆదివాసీ బాలిక గుడిసెపై పోలీసు బలగాలు విచక్షణారహితంగా కాల్పులు జరిపాయి. ఆమె తల్లి అమెకు ఆహారం పెడుతోంది. బుల్లెట్లు తగలడంతో పాప మరణించింది. ఆమె తల్లికి తీవ్ర గాయాలయ్యాయి. 7 ఫిబ్రవరి 2024 న గోందోడు గ్రామంలో ఎన్కౌంటర్ ఒకరి మృతి, మావోయిస్టు పార్టీ సీనియర్ కార్యకర్త (జగర్ గుండా ఏసిఎం) చంద్రన్నను గోందోడ్ గ్రామంలో ప్రజల ముందే పట్టుకొని తీవ్ర చిత్రహింసల అనంతరం చెట్టుకు కట్టి కాల్చి చంపి ఎదురు కాల్పులు నాటకమాడారు. 24 ఫిబ్రవరి 2024 సుక్క జిల్లా బూర్గులంకలో ఎన్కౌంటర్ ఒకరి మృతి చెందారు. సుకుమ జిల్లా బూర్గులంక గ్రామానికి చెందిన కర్తం భీమా అనే యువకున్ని రాత్రి తన ఇంటి దగ్గర పట్టుకొని తీవ్ర చిత్రహింసలకు గురి చేసి చంపేసి, ఉదయం ఎప్పటి లాగే ఎదురు కాల్పులను ప్రకటించారు. 19 మార్చి 2024 కోళ్ళమార్కలో జరిగిన ఎన్ కౌంటర్లో నలుగురి హత్య జరిగినట్టుగా ప్రకటించారు. గడ్చిరోలి జిల్లా ఐరి తాలుకా కోళ్ళమార్క్ ఐడవిలో మంగు (డివిసిఎం), వర్గీష్ (డివిసిఎం), రాజు (పిఎం), బుద్రామ్ (పిఎం)లను పోలీసులు ప్రాణాలతో పట్టుకొని విషం పెట్టి క్రూరంగా హింసించి ఉదయం 6 గంటలకు కాల్చి చంపి ఎప్పటిలాగే ఎదురుకాల్పుల్లో చనిపోయినట్లు ప్రకటించి శవాలను కూడా మాయం చేశారని మావోయిస్టు పార్టీ ప్రకటించింది. 27 మార్చి 2024 న బీజాపూర్ జిల్లా చీపురుబట్టి ఎన్ కౌంటర్లో ఆరుగురు మరణించారు, అందులో ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులు. బీజాపూర్ జిల్లా చీపురుబట్టి గ్రామ సమీపంలో కొందరు నిరాయుధంగా అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో ఒక ఆదివాసీని బలగాలు అదుపులోకి తీసుకున్న దృశ్యాలు బయదీకి వచ్చాయి. ఆ తరువాత ఇతనిని కూడా కాల్చి చంపారని ఒక ప్రకటనలో బహిర్గతమైంది. 2 ఏప్రిల్ 2024 బీజాపూర్ కోర్చిల్ ఎస్ కౌంటర్లో 13 మంది మరణించారు. బీజాపూర్ జిల్లా కొర్చిల్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులు చుట్టుముట్టి 13 మందిని కాల్చి చంపారని తెలియవచ్చింది. 16 ఏప్రిల్ 2024 కాంకేరి జిల్లా చోటా బెడియా పోలీస్ స్టేషన్ పరిధిలో కల్పర్ అపటోలా అడవిలో ఎదురు కాల్పులు జరిగాయి. అందులో 29 మంది మరణించారు. అందులో 15 మంది మహిళలు, 14 మంది పురుషులు మరణించారు. ఈ మరణాలపై ఆ ప్రాంత విప్లవ పార్టీ ప్రతినిధి మంగ్లీ విడుదల చేసింది. పోలీస్ ఎదురు కాల్పులలో 12 మంది విప్లవకారులు మరణించారు. గాయాలతో దొరికిన ఆరుగురిని పోలీసులు పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు. అంతేకాక మరో 11 మందిని వెంటాడి పట్టుకొని ఊళ్ళో ఉన్న అమరుల స్తూపం వద్దకు తీసుకెళ్ళి ఒక్కొక్కరిని కాల్చి చంపారని మీడియాకు విడుదల చేసారు. అయితే ఇక్కడే బతికి ఉన్న వారితోనే మరణించిన వారి శవాలను తమ వాహనాల వరకు మోయించి అక్కడే వారిని చంపి కారుతున్న రక్తంతోనే వాహనంలో తీసుకెళ్తుండే దారంతా నెత్తురుదారిగా మారింది. మే 10న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగులూరులో ఎన్ కౌంటర్లో 12 మంది మృతి చెందారని తెలిసింది. కూలీ కోసం తెలంగాణకు వలస వస్తున్న స్థితిలో 30 మంది పట్టుకొని అందులో నుండి 12 మందిని ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపారు. వీళ్లందరూ గ్రామస్థులేనని ఆదివాసి హక్కుల కార్యకర్త సోనీసోరి బీజాపూర్ కలెక్టర్ వద్దకు ఆదివాసి మహిళలను తీసుకువెళ్లి నిలదీస్తున్న వీడియో మన ముందుకు వచ్చిన నేపథ్యంలో ఇది బూటకపు ఎన్కౌంటర్‌గా భావిస్తున్నాం. మే 13న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఇద్దరు చిన్నపిల్లల మృతి. గతంలో బద్రతా బలగాలు కాల్చగ పేలకుండా ఉండిపోయిన బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్ పేలి చనిపోయారు. పౌరహక్కుల సంఘం 1973లో ఎన్కౌంటర్ హత్యాకాండలను ప్రశ్నించడానికి, నిలువరించడానికి, ఎన్‌కౌంటర్ పేరుతో హత్యచేసిన పాలకులను శిక్షించడానికి ఆవిర్భవించింది. ఆందోళన చేసింది. న్యాయస్థానంలో సుదీర్ఘకాలం పోరాడింది కూడా. దానికి ప్రతిఫలంగా 2009లో నచ్చిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వెలువరించిన ఫులెంచి తీర్పుతో ఎన్కౌంటర్ హత్యలకు కొద్దిగా విరామం ఏర్పడింది. కానీ ఆనాడు ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుప్రీంకోర్టులో ఆ తీర్పును చాలెంజ్ చేస్తూ ఆ తీర్పుపై స్టే తెచ్చుకున్నాడు. ఈ మధ్యకాలంలో మాత్రమే ఎన్ కౌంటర్లు జరగకుండా ఉన్నాయి. తరువాత 2005 నుంచి సాల్వాజుడుం పేరుతో జరిగిన హత్యాకాండలన్నింటిని చత్తీస్‌ఘడ్‌లో ప్రజల కోసం పనిచేస్తున్న ప్రముఖ గాంధేయవాది హిమాంష్ కుమార్ 519 హత్యాకేసులను సుప్రీం కోర్టు ముందుకు తీసుకెళ్ళారు. న్యాయస్థానాలు ఘటనలో బాధితులకు న్యాయం చేయాల్సిన విషయాన్ని పక్కకు పెట్టి న్యాయస్థానానికి తీసుకురావడమే నేరంగా పరిగణించి అతనిపై 5లక్షల జరిమానా విధించింది. ఇది ఇలా ఉండగా 2009లో ఆపరేషన్ గ్రీన్‌లాంట్ పేరుతో హత్యాకాండ, 2011లో ఆపరేషన్ గ్రీన్ హంట్ రెండవ దశ, 2017లో ఆపరేషన్ సమాధాన్, 2019లో సమాధాన్ రెండవ దశ, ఇలా కొనసాగుతూ సామ్రాజ్యవాదు పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం మధ్యభారతంలో ఏర్పడనందున 1 జనవరి 2024 నుండి ఆపరేషన్ కగార్ అంతిమయుద్ధం పేరుతో ఆదివాసుల మావోయిస్టుల హత్యాకాండను నిరంతరాయంగా కొనసాగిస్తున్నది. అందులో భాగమే 3, సెప్టెంబర్‌న 9 మంది హత్యాకాండ, 5 సెప్టెంబర్‌న 6గురి హత్యాకాండలతో ఇప్పటికే 300కుపైగా ఎన్‌కౌంటర్ హత్యలు కొనసాగాయ. మనం గాజా ఉక్రేయిన్, మణిపూర్ మారణకాండలే కాదు మన పక్క రాష్ట్రంలో ఆదివాసీల హత్యాకాండను కూడా ప్రశ్నించాల్సిన, నిలదీయాల్సిన కనీస బాధ్యత మనందరిపై ఉన్నది. ఇదే ఉద్యమాన్ని అన్ని రాజకీయ పార్టీలు (ఒక బిజెపి మినహా) ఏదో ఒక రూపంలో ఎప్పుడో ఒకప్పుడు ప్రశ్నిస్తూనే వస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మావోయిస్టు నాయకుల అంతిమ యాత్రలో పాల్గొన్న సందర్భాలు అనేకంగా ఉన్నాయి. కాబట్టి మావోయిస్టు ఉద్యమ సిద్ధాంతాలు, ఆచరణ పేద ప్రజలకు, దళితులకు, ఆదివాసులకు వాళ్ళు జీవించే, జీవనోపాధి హక్కులకు బలంగా పనిచేస్తున్నాయి. కేవలం పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాదులకు మన దేశ పాలక వర్గాల దళారులకు వ్యతిరేకంగా ఉన్నాయి. దేశాన్ని ప్రేమించడమంటే దేశ ప్రజలను ప్రేమించడమే. కాని దేశ ప్రజలను హత్యలకు గురిచేస్తూ దేశాన్ని ప్రేమిస్తామంటున్న పాలకుల మాటలను ప్రజలు విశ్వసించవద్దు. రాజ్యాంగ పరిరక్షణే మన బాధ్యతగా ప్రధానంగా 1/70, పేసా చట్టం గ్రామ సభ తీర్మాణాలు ప్రధానంగా అమలయ్యేలా మన ఆచరణ, ఆందోళన, ఉద్యమాలు కొనసాగాలని, అవే రేపొద్దున అందరి జీవించే హక్కుకు భద్రత కల్పిస్తుందని విశ్వసిస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని దండకారణ్యవ్యాప్తంగా 250కిపైగా ఉన్న సాయుధ మిలిట్రీ బలగాల క్యాంపులను ఎత్తివేయాలని, రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని పౌరహక్కుల సంఘంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

**ఎస్. నారాయణ రావు**
**ప్రధాన కార్యదర్శి**
**పౌరహక్కుల సంఘం**

# సైనికుల బిడ్డలకే రక్షణ లేదు


మన దేశంలో ఆడబిడ్డలకు రక్షణ లేదు. మొత్తం జగం ఎరిగిన సత్యం ఇది. కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై అత్యాచారం, హత్య సంఘటనపై చెలరేగిన ఆందోళనలు చూసాము! ఆ సంఘటన నుంచి తేరుకోకముందే మరో రాష్ట్రంలో ఒక బస్సులో ఒక యువతి మీద గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ నెల 15న ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఒక మాజీ సైన్యధికారి, న్యాయవాది అయిన తన కూతురుతో, కాబోయే అల్లుడితో కలిసి రాత్రి వాహనంలో ఇంటికి వెళుతుండగా మూడు వాహనాల్లో 12 మంది దాకా యువకులు ఫాలో చేసి ఇబ్బంది పెట్టారు. వెంటనే మాజీ సైనిక అధికారి కూతురు, ముగ్గురు భరత్‌పూర్ పిఎస్‌కు వెళ్లగా అక్కడ ఒక కానిస్టేబుల్ మాత్రమే ఉండి పిర్యాదు తీసుకోలేదు. అమ్మాయి న్యాయవాది కాబట్టి కాస్త గట్టిగానే పిర్యాదు ఎందుకు తీసుకోవడం లేదని, తాను భారతదేశం పౌరురాలును కాదా అంటూ నిలదీయడం జరిగింది. ఈలోపు ఇద్దరు మహిళా ఎస్సైలు ఒక మహిళా కానిస్టేబుల్, ఇద్దరు మేల్ కానిస్టేబుల్‌లు వచ్చారు. వారు వచ్చిరాగానే చెప్పేది వినకుండా జాకెట్ విప్పేసి వెనుకకు చేతులు,కాళ్ళు కట్టేసారు.

**తల పట్టుకుని కొట్టుకుంటూ..**

అంతకుముందు అమె తల వెంట్రుకలు పట్టి పోలీస్ స్టేషన్ కారిడార్‌లో నుంచి ఒక గదిలోకి లాక్కెళ్లారు, కాళ్ళతో తన్నారు. ముఖం మీద పిడి గుద్దులు గుద్దారు, అమె తండ్రి మాజీ సైనిక అధికారిని లాకప్‌లో వేశారు. అమె కాబోయే భర్త ఫోన్‌తో ఇదంతా వీడియో తీస్తుంటే లాక్కున్నారు. ఇంకో విషయం ఏమంటే భరత్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను నూతన టెక్నాలజీ అంతా ఏర్పాటుతో ఈ ఏడాది మార్చ్ లోనే నిర్మించి ప్రారంభించారు. దీనికి నాలుగున్నర కోట్లు ఖర్చు పెట్టారట. కనీసం ఇందులో సీసీ టీవీ లేదట. ఫుటేజ్ కోసం వెతుకగా విషయం తెలిసింది. ఇక విషయానికి వస్తే.. పోలీస్ స్టేషన్ ఇంచార్జి ఇన్‌స్పెక్టర్ కృష్ణ మిశ్రా అదే అర్ధరాత్రి కాస్త ఆలస్యంగా వచ్చాడు. అతను మొత్తం బట్టలను ఊడదీసే ప్రయత్నం చేసాడు. కాళ్ల తో ఛాతి మీద తన్నాడు. రాత్రి ఒంటి గంట నుంచి ఉదయం ఐదు గంటల వరకు ఇదంతా జరిగింది.

**కంటి తడి పెట్టిన మహిళా జర్నలిస్ట్**

ఆ మహిళా న్యాయవాది తన మీద జరిగిన దాష్టికం




గురించి పాత్రికేయులకు చెబుతుంటే అందులో అమె స్టేట్మెంట్ రికార్డు చేస్తున్న ఒక మహిళా జర్నలిస్ట్ కండ్లు నీళ్లు తీసుకున్న దృశ్యం కనిపించింది. బాధితురాలు తండ్రి మాజీ బ్రిగేడియర్ ఒడిశా రాష్ట్రం మాజీ సైనికాధికారుల అధ్యక్షుడుగా కూడా ఉన్నారు. పది ఏండ్లు మంత్రిగా కూడ ఉన్న, మాజీ సైనికాధికారి వి కే సింగ్ కూడ చర్యలు తీసుకువాలని కోరారు. ఐదుగురు పోలీస్ లను సస్పెండ్ చేశారు. ఇంకా అరెస్ట్ చేయలేదు. మధ్యప్రదేశ్ లో ఇద్దరు ట్రైని సైనిక అధికారులు, ఒక మహిళా పైన కూడ ఇలాగే




దుండగులు ఇటీవల రాత్రి పూట దౌర్జన్యం చేసి పది లక్షలు డిమాండ్ చేశారు. ఆ మహిళను గ్యాంగ్ రేప్ చేసి ఫరార్ అయ్యారు. ఇందులో ఎదుగురిని పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. గత 16 నెలలుగా హింసాత్మక సంఘటనలతో మంది పోతున్న మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరిగించిన సంఘటనలోనూ ఒక మహిళ ఒక మాజీ సైనికుడి భార్య అని వెల్లడి అయ్యింది. ఒడిశాలో పోలీస్‌ల దెబ్బలకు న్యాయవాది అయిన ఆ యువతి గదువ, మెడకు ఫ్రాక్చర్ అయ్యింది. చాలా భీకరంగా ఈ దౌర్జన్యం చేశారు. ఒక మాజీ మిలిటరీ అధికారి కూతురు కాబట్టి సహజంగానే ధైర్యం గా ఉంటుంది. పోలీస్‌లు ఆమెను కొట్టేటప్పుడు తీవ్రంగా ప్రతిఘటించింది. పరుగులు తీసింది.

**బిడ్డను చూసి బ్రిగేడియర్ కంట తడి**

తండ్రి లాకప్ నుంచి బయటకు రాగానే పోలీసులు కొట్టిన దెబ్బలకు గాయపడిన, అర్ధనగ్నంగా, రక్తపు మడుగులో ఉన్న బిడ్డను చూసి ఆందోళన పడ్డాడు! చెప్పలేని, రాయలేని దౌర్జన్యకాండ ఇది. బీజేపీ రిపబ్లిక్‌లో ఉన్నవారు కొందరు అయితే, నిజంగా పబ్లిక్‌లో ఉన్నవారు కొందరు! కోల్‌కతాలో డాక్టర్‌పై అత్యాచారం సంఘటన మీద వచ్చిన స్పందన, ఒడిశాలో న్యాయవాది మీద జరిగిన ఘోర దాష్టికం మీద కనబడలేదు. అలా స్పందన రావాలంటే బహుశా చావాలేమో. చస్తేనే స్పందన ఉంటుందా. మనుషులు బతికి ఉన్నారు, అనడానికి, మానవత్వం ఇంకా బతికి ఉందని తెలియజెప్పడానికి స్పందన అవసరం. మౌనం అంగీకారమే, ఒక రాజీ అయిపోతుంది. మన బిడ్డలను మనం కాపాడుకోలేము. రక్షించుకోలేము. ఆవాజ్ దో అభి హమ్ జిందా హై.



**ఎండి. మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్**
**విశ్లేషకులు, 9951865223**

# కుల గణన కోరే వ్యక్తి రిజర్వేషన్ వ్యతిరేకా?




కులగణన కోరే నేత రిజర్వేషన్ వ్యతిరేకి అవుతాడా?ఇలా రాహుల్ గాంధీని ట్రోల్ చేస్తున్నారు, నిత్యం తప్పుడు ట్రోల్ జీవులు! కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంట్‌లో విపక్ష నాయకుడు రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా మాట్లాడారని బీజేపీ నాయకులు ఇప్పుడు కొత్త టూల్ కిట్ పట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్న నేపథ్యంలో రాహుల్ గాంధీకి సపోర్ట్ గా బాబా సాహెబ్ అంబేద్కర్ మనమడు రాజ్ రతన్ అంబేద్కర్ స్టేట్మెంట్ ఇచ్చారు. రాహుల్ అలా అనలేదని స్పష్టంగా చెప్పారు.సామాజిక అసమానతలు దూరం అయ్యే వరకు అందరికీ హక్కులు లభించే వరకు రిజర్వేషన్ లు కొనసాగుతాయని రాహుల్ గాంధీ చెప్పారు. ఇందులో నిజమే ఉంది అన్నారు రాజ్ రతన్, దీనితో బీజేపీ వాళ్ళ అబద్ధం మరోసారి జనంలో పలుచనఅయిపోయింది.జాతీయ కుల గణన ను రాహుల్ చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు.ఎవరి సంఖ్య ఎంత ఉంటే, అన్నింటిలో భాగస్వామ్యం అంత అనేది రాహుల్ నినాదం, దేశంలో, విదేశాల్లో కూడ ఆయన ఇదే విషయం చెబుతున్నారు. జర్నలిస్ట్ అడిగిన ఇండియా లో రిజర్వేషన్ లు ఇంకెంత కాలం కొనసాగుతాయి అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాదానం ఇచ్చారు. ఇందులో తప్పు, రిజర్వేషన్ లు రద్దు చేయాలని, ఎక్కడ చెప్పలేదు కదా! బ్యూరోక్రాట్లలో ఎస్సి లు, ఎస్టీ లు, ఓబీసీ లు, మైనారిటీలు ఐదు శాతం కూడ లేరు! అలాగే బిజినెస్ హౌసెస్ లో ఇదే పరిస్థితి ఉన్నది. 200 మందిలో కనీసం పదిమంది ఎస్టీ లు, ఎస్సిలు, ఓబీసీలు ఉండరు, ఈ అన్యాయం ను కులగణన ద్వారా పరిష్కారం చేయవచ్చు, ఇప్పుడున్న 50 శాతం కన్నా రిజర్వేషన్ పెంచాలి అనేదే రాహుల్ గాంధీ చెప్పింది, పదే, పదే చెబుతున్నది. రాహుల్ గాంధీకి విషయం మీద స్పష్టత ఉన్నది. స్పష్టత లేని దల్లా బీజేపీ కి పీఎం నరేంద్రమోడీ కి మాత్రమే అనేది నిజం! ఇక్కడ ఇంకో విషయం ఏమంటే, దీనితో బీజేపీ వాళ్ళ అసలు రంగును విషయం వెల్లడి చేయడం ద్వారా రాజ్ రతన్ అంబేద్కర్ బయట పెట్టారు. తన మీద రాహుల్ గాంధీ రిజర్వేషన్ ల వ్యతిరేకి అని స్టేట్మెంట్ ఇవ్వాలని, ర్యాలీ చేయాలని బీజేపీ ఒత్తిడి చేసిందని, అయితే నిజం చెప్పే రాహుల్ కు వ్యతిరేకం గా తాను స్టేట్మెంట్ ఇచ్చేది లేదని చెప్పినట్లు రాజ్ రతన్ అంబేద్కర్ పేర్కొన్నారు. ఇందుకు సంబందించిన, ఆయన మాట్లాడిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతున్నది. ప్రపంచ వ్యాపితంగా ఈ వీడియో బీజేపీ నేతలు రాహుల్ పై చేస్తున్న తప్పుడు ప్రచారానికి వాస్తవం వెల్లడి చేస్తున్న కౌంటర్ అయ్యిందంటే అతిషయోక్తి కాదు!బీజేపీ నేతలకు అబద్దాలు పెద్ద ఎత్తున అది నిజం మాదిరే ప్రచారం చేయడం అలవాటు అయిపోయింది. చీల్ ఉడి అంటే నహీ భైన్స్ ఉడి అంటారు. ( గద్ద ఎగిరరిందట కదా అంటే,కాదు కాదు గేదె ఎగిరింది, మేము చూసాము అని అంటారు. )ఏమి చేసి అయినా రాహుల్ గాంధీ పాపులరిటీ ని దెబ్బ తీయాలి!ఆక్స్ ఫర్డ్, కేం బ్రిడ్జి లలో చదివి వచ్చిన రాహుల్ గాంధీని పప్పు అని ప్రచారం చేశారు. ఆయన పుట్టుక మీద, కులం మీద అభ్యంతరకరంగా మాట్లాడారు. పార్లమెంట్ లో బయట ఆయనను అవమానించారు.నానమ్మ, తాత, తండ్రి గురించి అబద్దాలు ప్రచారం చేశారు. పెళ్లి కాకున్నా, పిల్లలు ఉన్నారని ఫోటోలు పెట్టి మరీ ఫేక్ ప్రచారం చేశారు.గత పార్లమెంట్ లో పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడం, ఇల్లు ఖాళీ చేయించడం, 50 గంటలకు పైగా ఏజెన్సీ ల విచారణలు, భారత్ జోడో, భారత్ జోడో న్యాయ్ యాత్ర లు చేసినపుడు ఆటంకాలు కలిగించే ప్రయత్నాలు చేశారు. అయినా రాహుల్ ను ఈ దేశంలోని పీడిత, తాడిత ప్రజల వైపు రాహుల్ నిలబడి నేనున్నానని భరోసా ఇవ్వడం మాత్రం ఆయన మానలేదు!రాహుల్ న్యాయ ప్రయాణం ను,కుల, మతాలకు అతీతంగా,అసమానతలు లేని దేశంగా భారత్ ను తీర్చి దిద్దాలనే లక్ష్యం తో ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా చిరుదరహాసంతో ఆయన కొనసాగిస్తూనే ఉన్నారు. భయపడేది లేదు, భయపడకు అనే సందేశం తో ఆయన కాంగ్రెస్ పార్టీ ని కదిలిస్తున్న తీరు ఇప్పుడు బీజేపీ కి మింగుడు పడడం లేదు అంటే అతిషయోక్తి కాదు! ఇదే నేపథ్యంలో ఆయనకు బెదిరింపులు, రాహుల్ నాలుక కోసి తెస్తే 11 లక్షల నిజనా ప్రకటనలు, ఛాలెంజ్ లు దేశం చూస్తూనే ఉన్నది.అబద్దంకు ఎన్నటికైనా ఓటమి తప్పదు! నిజం ఆలస్యంగా అయితేనేమి, విజయం సాధిస్తుంది! అలాంటి నేల మీది నిజమే రాహుల్ గాంధీ! ఎవరెన్ని కుట్రలు కుహకాలు చేసిన, రాహుల్ ఇప్పుడు దేశానికీ, ముఖ్యంగా పీడిత, తాడితులకు ఒక వెలుగు లాంటి వాడు అనక తప్పదు.

**ఎండి. మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్,**
**విశ్లేషకులు, 9951865223**

## మై 'థఖా' నహీ హూన్

ఎస్ అభి మై 'థఖా' నహీ హూన్! (అవును నేనింకా అలసి పోలేదు!) అభి మై జిందా హూన్ తో.. కుచ్ దిన్ ఔర్ దిన్, మహినే యా సాల్ జీలేనేదో! కుచ్ లిక్ లేనే దో! కుచ్ బోల్ లేనేదో! కుచ్ యాదెన్ తాజ కర్లెనేదో!కుచ్ లొగొంకో గలే మిల్ లేనేదో! కుచ్ లోగోన్సే గాలి ఖాలే నేదో! సమాజ్ కో బదల్నా, నహీ చాహా! సిర్ఫ్ కుచ్ సచ్చాయిసే! జూట్ కే ఆంఖోకే పర్దెకో నికాల్నా చాహా థా! క్యా యహి గల్తీ హొగయి క్యా! న్యాయం, నేల మీది నిజం! చూడలేని కండ్లు! వినలేని చెవులు! మాట్లాడలేని నోరు! ఉండి లేనట్లే!కదా!అబద్దం రాజ్యమేలు తున్న కాడ, నిజం కు కొంత వెలుగు చూడడానికి సమయం పడుతుంది! అందుకే కాలం కోసం వెయిట్ చేద్దాం! అప్పటి దాకా నిజాన్ని కనీసం అర్థం చేసుకునే ప్రయత్నం అయినా చేద్దాం! అందుకే నేనింకా అలసి పోలేదు! అలసిపోయిన నాడు అంటారా? ఊపిరి విడిచేసాను అనుకోండి! అందుకే నన్ను బతికి ఉన్నన్ని రోజులు బతుకనియ్యండి!పీడిత, తాడిత జనం కోసం,మానవ హక్కుల కోసం మాట్లాడనీయండి!రాయనీయండి!డోంట్ ఇంటరప్ట్ మీ! అభి మై జిందా హూన్!ఎస్ నా ఉనికి నా రాతలు, నా మాటలు.

**ఎండి. మునీర్, 9951865223,**

## సరస్వతీపుత్రుడు

అతని
పెదవులు కదులుతుంటే
తేనెచుక్కలు చిందుతాయి
అతని
గళము తెరచుకుంటే
గాంధర్వగానము వినిపిస్తుంది
అతని
కలము కదులుతుంటే
కమ్మనికవితలు
రూపుదిద్దుకుంటాయి
అతని
చూపులు తగులుతుంటే
చెప్పరాని
ఆనందముకలుగుతుంది
అతని
నగుమోము చూస్తుంటే
మనసు ముచ్చటపడిపోతుంది
అతని
పేరు తలచుకుంటే
చక్కనికైతలు గుర్తుకొస్తాయి
అతను
మహాకవి ఢిల్లిసగని
చిరంజీవి సరస్వతీపుత్రుడు

**గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,**
**భాగ్యనగరం**

జనంసాక్షి

## ప్రజా కవి కాళోజీ

కాళోజీ అంటే ఒక అక్షరం గళం
కాళోజీ ఒక అక్షర యుద్ధం
కాళోజీ నిరంతర ఉద్యమ జీవి
ప్రశ్నించే గొంతుక కాళోజీ..

వివక్షత ఎక్కడున్నా వ్యతిరేకించే కాళోజీ
మంచి ఎక్కడున్నా స్వాగతించే వ్యక్తి కాళోజీ
అన్యాయం అనిచివేతలపై
తిరగబడ్డ కాళోజీ
తెలంగాణ వైతాళికుడు కాళోజీ..

జీవభాష వైపే మొగ్గు చూపే కవి కాళోజీ
వీర తెలంగాణ నాది వేరు తెలంగాణ నాది
వీరై కూడా తెలంగాణ వీర తెలంగాణ
ముమ్మాటికి
ఎలుగెత్తి చాటిన ప్రజా కవి కాళోజీ..

కాళోజి కవిత్వంలో కథల్లో స్వచ్ఛత కలిగిన
కాళోజీ
అన్యాయాన్ని ఎదిరించినోడే తనకు
ఆరాధ్యుడని చెప్పిన కాళోజీ
స్వచ్ఛమైన మనసున్న ప్రజాకవి కాళోజీ
తెలంగాణ ఆధునిక సాహిత్య ముఖద్వారం
కాళోజీ
కాళోజీ కవిత్వం భావితరాలకు ఆదర్శం..



**దేవులపల్లి రమేశ్**
**నంగునూర్, సిద్దిపేట జిల్లా**
**చరవాణి : 9963701294**

## ఆ జలపాతం

పై నుండి దూకుతున్న నీళ్ళని చూస్తూ
పిల్లలు
మురిసిపోయి కేరింతలు కోడ్తుంటే
ఒంటరిగానో జతగానో తడుస్తూ
స్నానాలు చేస్తూ
యువతీ యువకులు ఆనందాలు
పోతుంటే
సెల్ఫీలు ఫోటోలు తీసుకుంటూ పెద్దలు
చిన్ననాటి జ్ఞాపకాలు
నెమరేసుకుంటుంటే
ఆ జలపాతం పులకించిపోయింది
నీటిబొట్టులో విద్యులత ఆవిష్కరించి
నివాసాలను చీకటి ఆవాసాలను
వెల్గిస్తుంటే
ఆ జలపాతమే పునీతమైంది

**కోటం చంద్రశేఖర్**
**9492043348**

# నేర పవృత్తి వివక్షకుతావులేని సమాజాన్ని స్థాపిద్దాం..!

- దళితులు ఎలాంటి వివక్షకు గురి కావొద్దు
- కేసుల్లో రాజకీయ ఒత్తి ళ్లకు తావివ్వద్దు
- తెలంగాణ శాసనసభాపతి ప్రసాద్ కుమార్




**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** సమాజ మార్పులో భాగంగా ప్రజల్లో సమానత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షన జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల అత్యాచారాల కేసులకు సంబంధించిన విషయాలపై సమీక్షించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మాట్లాడుతూ..నేర ప్రవృత్తి, వివక్షకు తావులేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలని ఆయన తెలిపారు. అత్యాచార కేసులకు సంబంధించి పోలీస్ అధికారుల సహకారం తీసుకుంటూ సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డివిఎంసి సభ్యులకు సూచించారు. దళితులు ఎలాంటి వివక్షకు గురికాకుండా, వారిలో మనస్థర్యాన్ని పెంపొందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం ప్రాముఖ్యతను కళాబృందాల ద్వారా అవగాహన కల్పించాలని ఆయన అధికారులు సూచించారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావునీయకుండా నిష్పక్షపాతంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని అతి తొందరలో ఇవ్వడం జరుగుతుందని సభాపతి హామీ ఇచ్చారు. జిల్లాలో కేసులను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా డివిఎంసి సమావేశాలు నిర్వహించాలని సభాపతి అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లో సూచిక బోర్డులను ప్రదర్శింపచేయాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి పోలీస్, రెవెన్యూ అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఎస్సీ , ఎస్టీల భూ సమస్యలపై దృష్టి సారించి పరిష్కార దిశగా పనిచేయాలని సభాపతి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ , డిఏస్సిడిఓ మల్లేశం, డిబీసీడిఓ ఉపేందర్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎఫ్ఓ వెంకన్న, డీఎస్ఓ మోహన్ బాబు, కమిటీ సభ్యులు అనంతయ్య, జగదీష్, దస్తప్ప, కిరణ్ రోనాల్డ్, సురెందర్ లు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుంది

**అల్లాదుర్గం సెప్టెంబర్ 21 (జనం సాక్షి)** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్లు అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు పత్రాలను శనివారం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీ పథకాలను సంవత్సరం గడవకముందే ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పక్షపాతి అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలప్రధాన కార్యదర్శి బాలకిషన్, నాయకులు సదానందం, బేతయ్య. మధు, నాగిశెట్టి, తదితరులున్నారు.



## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం భవానినగర్ లోని డబుల్ బెడ్రూం ఇళ్లను శనివారం పరిశీలించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్,రోడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి.ఈ సంధర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నీరు, విద్యుత్, తదితర అంశాలపై, అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. స్థానికంగా ఉంటున్న వారికి డబుల్ బెడ్రూం లు ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని కొత్త ఇన్నోవేటేడ్ కార్యక్రమంగా తీసుకుని ముందుకు వెళు _తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన మూసి పునః నిర్మాణం భవిష్యత్ ప్రణాళికలతో పోతున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, లక్ష్మీ ప్రసన్న, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహ యాదవ్, శ్రీపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వేణు యాదవ్, ఆనంద్ గౌడ్, ప్రేమ్, యువజన కాంగ్రెస్ నాయకులు పన్యాల జైపాల్ రెడ్డి, శ్యామ్ చరణ్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, గణేష్ రెడ్డి, జెబి గౌడ్, బద్రి, గణేష్ నాయక్, కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాలను పరిశుభ్రంగా అందరి బాధ్యత

**కంగ్టి సెప్టెంబర్ 21( జనం సాక్షి)** గ్రామాలలో స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో సత్తయ్య, మండల ప్రత్యేక అధికారి నూతన్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం గాజులపాడు సుక్కల తీర్థ గ్రామాలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో పిచ్చి మొక్కలను తొలగించారు. అదేవిధంగాప్రజలు త్రాగే నీరు ఏవి మంచివి ఏవి చెడువి రెండిటికి తేడా చూపించారు కాబట్టి ప్రతి ఒక్కరూ పరిశుభ్రమైన నీటిని త్రాగాలని అన్నారు ఖాళీ స్థలాలు ప్రదేశాలలో మొక్కలను నాటారు అంగన్వాడి కేంద్రంలో సందర్శించి పిల్లలకు ప లు విషయాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో మురికి కాలువలను పరిశీలించి ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్ గ్రామస్తులు మాధవరావు పాటిల్ సాయిలు విఠల్ పాల్గొన్నారు.

## పేదలకు మేలు చేయడం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాలనీలో 20 లక్షలతో సైడ్ డ్రైన్ పనులకు శ్రీకారం
- ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వైట్ వాష్ ప్రారంభం
- కాలనీలో అన్ని బ్లాక్ లకు పూర్తిగా కలరింగ్ చేసే భాద్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 21(జనంసాక్షి)** పేదలకు మేలు చేయడం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూరు మున్సిపల్ పరిదిలోని 8వ వార్డు రాజీవ్ స్వగృహ, ఇందిరమ్మ కాలనీలలో వైట్ వాష్ మరియు సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నేరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని, గత ప్రభుత్వంలో రాజీవ్ స్వగృహ ఇందిరమ్మ కాలనీలు పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ళకు కనీసం సున్నాలు కూడా వేయలేని ఘనత గత ప్రభుత్వానిదేనని గతంలో పేదాలకు ఇళ్ళు కట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇప్పుడు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని అన్నారు. దశల వారీగా రాజీవ్ స్వగృహ ఇందిరమ్మ కాలనీలను పూర్తి స్థాయిలో డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు నిర్మాణం చేసి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్ వెంకన్న గౌడ్, పార్టీ అధ్యక్షులు హాబీబ్ లాల తో పాటు పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

**మిడ్జిల్ ఆగస్టు 21 (జనం సాక్షి)** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి (షూ) బూట్లను పంపిణీ చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర చేస్తున్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కాళ్లకు చెప్పులు బూట్లు లేకుండా ఆటలాడుతున్న విషయాన్ని గమనించిన అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే తన సొంత ఖర్చులతో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ తన కొడుకు వేసుకునే బాటా కంపెనీ బూట్లను అందిస్తానని ఆరోజు హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం శనివారం మిడ్జిల్ మండలంలోని దోనూరు, వస్పుల, వల్లభూరావు పల్లి, అయ్యవారిపల్లి, వాడియాల, వేముల, మిడ్జిల్, బోయినపల్లి గ్రామాలలో ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ తన సొంత డబ్బులతో తెచ్చిన బాటా కంపెనీ బూట్లను ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు ఈ సంవత్సరం బూట్లు పంపిణీ చేస్తున్నానని వచ్చే సంవత్సరం బూట్లతో పాటు స్కూల్ బ్యాగులను , వాటర్ బాటిల్లను అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు కావలసిన వసతులను కల్పించడానికి నా శాయశక్తుల కృషి చేస్తానన్నారు . ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను గమనించి చక్కగా చదువుకొని 100% ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు , గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఉచితంగా బూట్లను పంపిణీ చేయడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మున్ననూరు గ్రామ సమీపంలో తెగిపోయిన కేఎల్ఐ కాలువను పరిశీలించారు. తెగిపోయిన కాలువను వెంటనే పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించే విధంగా చూడాలని ఇరిగేషన్ ఎస్ ఈ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రబ్బాని, మాజీ ఎంపీటీసీ గౌస్, తాసిల్దార్ రాజు నాయక్ , ఎంఈఓ మంజులాదేవి,నాయకులు మల్లికార్జున్ రెడ్డి, వెంకటయ్య,సాయిలు, ప్రశాంత్ రెడ్డి, బంగారు, కృష్ణ, శివ, బొర్ర రవి, శివ ప్రసాద్, బాబా ఆయా గ్రామాల పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంలో తప్పులను సరి చేయడానికి మరో అవకాశం

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపట్టిన " మహాలక్ష్మి పథకం రూ 500/- లకు వంట గ్యాస్ సిలిండర్లు " లో బాగంగా లబ్ది దారులకు వారి పేర్లు, నెంబర్లు సరి చేసుకొనుటకు అవకాశము కల్పిస్తునట్లు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్పిజి వినియోగదారుల వివరాల తప్పులను సవరించవలసిందిగా సంబంధిత ఎల్‌పిజి గ్యాస్ ఏజెన్సీలకు లకు ఆదేశాలు జారి చేయడం జరిగిందన్నారు. వినియోగదారుల పేర్లు, నెంబర్లు తప్పుగా ఉన్నచో సంబంధిత గ్యాస్ ఎజెన్సిలకు ఆదార్ కార్డు, రేషన్ కార్డు , బ్యాంక్ పాస్ బుక్ తీసుకొని వెళ్లి ఇకేవైసి నమోదు చెయించుకొని తదుపరి ప్రజా పాలన సేవ కేంద్రములందు వార్డు ఆఫీస్ లలో ఏం పి డి ఓ లతో నమోదు చెయించుకొవలసిందిగా ఆయన సూచించారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి వినియోగదారు/లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపుని చ్చారు.చిన్న పిల్లల విద్యారంగంలో అంతర్జాతీయ బ్రాండ్ అయిన సఫారీ కిడ్ ప్రీస్కూల్ అండ్ డేకేర్ బంజారాహిల్స్ లో తన రెండో కేంద్రాన్ని అసదుద్దీన్ ఒవైసీ శనివారం సఫారీ కిడ్ ఇండియా ఛైర్మన్ జితేంద్ర కర్సన్ తో కలసి ప్రారంభించారు. అనంత రం జితేంద్ర కర్సన్ మాట్లాడుతూ భారత దేశం అంతటా ప్రపంచ స్థాయి పిల్లల విద్యను అందించా లనే సఫారీ కిడ్ మిషన్ లో ఈ విస్తరణ ఒక భాగం అన్నారు. 2005లో సిలికాన్ వ్యాలీలో స్థాపించిన సఫారీ కిడ్ అమెరికా, కెనడాతో పాటు భారత దేశంలో 50కి పైగా కేంద్రాలను కలిగి ఉందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే ఊరుకోం..!

### సిపిఎం నేత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం



**చేర్యాల సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి హెచ్చరించారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జనగామ నియోజకవర్గంలో కొమ్మూరి ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ కొమ్మూరి ప్రతాపరెడ్డి నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నారని, ఎలాంటి అవినీతి అక్రమాలు మచ్చలేని నాయకునిపై సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి రాజకీయంగా దిగజారి మాట్లాడుతున్నాడని విమర్శించారు. కొమ్మూరిపై వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక రాజకీయంగా దిగజారి నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. కమ్యూనిస్టు పార్టీ అంటే ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలి తప్ప కాంగ్రెస్ పార్టీ గురించి వ్యక్తిగత దూషణలు చేస్తూ పబ్బం గడుపుతున్నాడని అన్నారు. మల్లారెడ్డి గతంలో నేడు ఏ పరిస్థితిలో ఉన్నారని ప్రజలకు తెలుసని, అహంకారపూరితంగా వ్యవహారించడంతో వ్యతిరేకతతో ఎంతోమంది వారి పార్టీని వీడారని ఇంకా మరెందరో విడిపోవడానికి సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. తమ నాయకుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి పై అనవసరంగా విమర్శలు చేస్తే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, ముస్త్యాల తార యాదగిరి, తుమ్మలపల్లి లీల సంజీవులు, పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తడక లింగం, బైరగోని భాను గౌడ్, బైతి శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా సంఘం జిల్లా నాయకులు వంగ జయా రెడ్డి, రేకులపల్లి విజయలక్ష్మి, తొల్ల రాజేశ్వరి, అల్లం శ్రీనివాస్, ఆంబాల రాము గౌడ్, అందె నాని, ఎండీ. జహురద్దీన్ ఖాన్, పచ్చిమడ్ల వెంకటయ్య, తుమ్మలపల్లి సంతోష్, బండి శ్రీనివాస్, వంగపల్లి శ్రీనివాస్, బాల్ రెడ్డి, కాటం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం

### బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ ఎం .శ్రీనివాస్ సాగర్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయుల ఆశయాలను నేటి తరం కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీసీ సమాజ్ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి మరియు మలితరం ఉద్యమంలో బాపూజీ కీలక పాత్ర పోషించారని , తెలంగాణ పీపుల్స్ పార్టీని స్థాపించి తెలంగాణ సాధించడమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగారని, 96 సంవత్సరాల వయసులో కూడా తెలంగాణ కోసం ఢిల్లీలో దీక్ష చేసిన గొప్ప కార్యదీక్ష పరుడని శ్రీనివాస్ సాగర్ అభిప్రాయపడ్డాడు. వివిధ కుల సంఘ పెద్దలు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు దుర్గేష్, పద్మశాలి సంఘం నాయకుడు సుకుమార్,సామాజిక కార్యకర్త రామానంద్, జాంగ్ర సంఘం నాయకుడు జగదీష్ చందర్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, దేవరకద్ర నియోజకవర్గ బీసీ సమాజ్ కన్వీనర్ బి .శేఖర్, బీసీసమాజ్ మహబూబ్ నగర్ కో కన్వీనర్ మున్నూరు కేశవులు,బీసీ సమాజ్ సభ్యులు ఆంజనేయులు, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు..




## న్యూ లైఫ్ ఆసుపత్రి నిర్వహకులకు షో కాజ్ నోటీసు

### ఆస్పత్రి రిజిస్ట్రేషన్ ఎందుకు రద్దు చేయకూడదో సమాధానం ఇవ్వాలి

**నాగర్ కర్నూల్ ఆర్సీ సెప్టెంబర్ 21(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని న్యూ లైఫ్ ఆసుపత్రి నిర్వాహకులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శుక్రవారం షో కాజ్ నోటీసును జారీ చేశారు. న్యూ లైఫ్ ఆసుపత్రి పై వచ్చిన ఫిర్యాదులు స్థానిక పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు, మీడియా లో వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ నోటీసులను జారీ చేశారు. ఈనెల 19వ తేదీన తాడూరు మండలం ఎత్మతా పూర్ గ్రామానికి చెందిన ఎస్ స్వప్న అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు మరియు 18-03-2024 న బి,పృథ్వీరాజ్ బి.ఎస్.పి నాగర్ కర్నూల్ అధ్యక్షుడు ద్వారా అందిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ షో కాజ్ నోటీసు జారీ చేసినట్లు అందులో పేర్కొన్నారు. న్యూ లైఫ్ ఆసుపత్రిలో ఎండి,సమీర్ అర్హత లేకున్నా రోగులకు వైద్యం చేస్తున్నాడని, అదేవిధంగా ఆసుపత్రికి వచ్చిన మహిళా పేషెంట్ల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని, బిజినపల్లి మండలం గుడ్ల నర్వ గ్రామానికి చెందిన వట్టేపు అరవింద్ అనే యువకుడి విషయం పై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా న్యూ లైఫ్ ఆసుపత్రి లైసెన్స్ ను ఎందుకు రద్దు చేయకూడదో మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. పై ఆరోపణలకు సమాధానం ఇవ్వని ఎడల ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ను రద్దు చేయడం జరుగుతుందని అందులో పేర్కొన్నారు. ఇట్టి నోటీసును ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్‌కు మరియు న్యూ లైఫ్ ఆసుపత్రి కన్సల్టెంట్ డాక్టర్ కే, సుధాకర్ కు జారీ చేశారు.

# నిఖార్సయిన తెలంగాణ వాది బాపూజీ

### కొండ లక్ష్మణ్ బాపూజి సేవలు మరువలేనివి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్21 (జనంసాక్షి)**

నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనలో చేసిన ఏనలేని కృషిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్మరించుకున్నారు.నిఖార్సయిన తెలంగాణ వాది బాపూజీ.తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషిస్తూనే రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషి చేసిన గొప్ప రాజకీయవేత్త శ్రీ కొండా లక్ష్మణ్ బాబూజీ అని ఆయన జ్ఞాపకం చేశారు.

**విశ్వఖ్యాతి గడించిన "సురవరం"**

తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంగా నామకరణంకు క్యాబినెట్ ఆమోదం, ముఖ్యమంత్రి, మంత్రివర్గ సహచరుల నిర్ణయం హర్షించదగ్గ విషయం 1952లో వనపర్తి నియోజకవర్గానికి తొలి ఎమ్మెల్యేగా ఎన్నికైన సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టడం హర్షించదగ్గ విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు.శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి , సహచర మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ వైతాళికుడు గోల్కొండ పత్రిక సంపాదకుడైనా సురవరం పేరుకు పూర్తిస్థాయిలో గౌరవం దక్కిందన్నారు. మహిళా యూనివర్సిటీకి సైతం చాకలి ఐలమ్మ పేరును పెట్టడం గర్వకారణమన్నారు.మాన్యశ్రీ ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం చరిత్ర పుటల్లో నిలిచిపోతుందన్నారు.

**ఈ ఖరీఫ్ నుంచే సన్న వడ్లకు 500 రూపాయల బోనస్**

**హైడ్రా బలోపేతంకు క్యాబినెట్ నిర్ణయం**

పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం

రానున్న ఖరీఫ్ సీజన్ నుంచే అన్నదాతలకు క్వింటాల్కు 500 రూపాయల బోనస్ తెలంగాణ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల పట్ల సానుకూలంగా స్పందించారు.మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరును , తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడుతూ క్యాబినెట్ ఆమోదించడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.చెరువులు కుంటలు నాలాల పరిరక్షణకై ఏర్పాటు చేసిన హైడ్రాను పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తూ చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం సాహసోపేత నిర్ణయమని తెలిపారు.దినదినాభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగర చుట్టూ ఏర్పాటు చేసే ఔటర్ రింగురోడ్డు వరకు రేడియల్ రోడ్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలపడం శుభసూచకమని అన్నారు.24 గంటలు అత్యవసర సేవలు అందించే పోలీస్ లకు ఆరోగ్య భద్రత స్కీం ఏర్పాటు చేయడం పోలీసుల పట్ల ప్రభుత్వాన్నికి ఉన్నా చిత్తశుద్ధిని చాటుతోందని అన్నారు. వైద్యానికి సంబంధించి మెడికల్ కళాశాలలకు 3000 మంది సిబ్బంది నియామకాలకు క్యాబినెట్ ఆమోదం తెలపడం గర్వకారణం అన్నారు.నల్గొండ జిల్లాలోని ప్రాజెక్టు నిర్మాణం పనులు వేగవంతంగా చేయాలని దీంతో 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఇందుకు కావలసిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని క్యాబినెట్ ఆమోదం నిర్ణయం తీసుకుందని,శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డితో పాటు సహచర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధినీ చాటుతాయని అభిప్రాయపడ్డారు.

## సమస్యల వలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల

### వనపర్తి జిల్లా ఏబీవీపీ కన్వీనర్ సాతర్ల అర్జున్

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్21(జనంసాక్షి)**



సమస్యల వలయంగా వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల మారిందని వనపర్తి జిల్లా ఏబీవీపీ కన్వీనర్ సాతర్ల అర్జున్ అన్నారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం అర్జున్ మాట్లాడుతూ..వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల వలయంలో చిక్కుకున్నదని, అన్నారు. విద్యార్థులకు తాగడానికి నీళ్లు లేక సతమతమవుతున్నారు, మినరల్ వాటర్ మిషన్స్ ఉన్నా గాని అవి ఉపయోగించుకోలేని పరిస్థితిలో ఉన్నాయని, సరైన బాత్రూమ్స్ లేక విద్యార్థులు సతమతమవుతున్నారు. కళాశాలలో స్కావెంజర్లు లేక టాయిలెట్స్ మరియు బాత్రూమ్స్ వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది.బాత్రూంలో నుంచి వేస్ట్ వాటర్ గోడల నుంచి లీకేజీ అయి నేరుగా క్లాస్ రూమ్‌లోకి వస్తున్నాయి అని, ఆ దుర్వాసనకు విద్యార్థులు చదువుకోలేని పరిస్థితి నెలకొన్నది అని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న ఒకేషనల్ కళాశాల చెత్త కుప్పగా మారింది. స్వీపర్స్ లేక కళాశాల లోపల పెద్ద చెత్తకుప్ప ఏర్పడిందని.వర్షాలు పడినప్పుడు తరగతి గది పైకప్పు లీకేజీ అయి వాటర్ నేరుగా తరగతి గదిలోకి వస్తున్నాయని. వర్షం వచ్చిన రోజు తరగతి గదిలో విద్యార్థులు నిలబడి పాఠాలు వినవలసిన పరిస్థితి ఈ కళాశాలలో నెలకొంది. పైకప్పు పెచ్చులు ఉడి విద్యార్థుల మీద పడే ప్రమాదం ఉంది.ఇన్ని సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న సరే అధికారులు పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించని ఎడల ఏబీవీపీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నగర కార్యదర్శి జ్ఞానేశ్వర్, కార్తీక్ ,బంటి, యశ్వంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పడకేసిన పాలన

### రుణానికి 'మాఫీ' లేదు రైతుకు 'భరోసా' లేదు



**వనపర్తి,సెప్టెంబర్21(జనంసాక్షి):**

రాష్ట్రంలో ప్రజా పాలన కాకుండా పడకేసిన పాలన నడుస్తున్నదని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం నిరంజన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో రూ.2 లక్షల రుణం మాఫీ అయిన ఒక్క రైతునైనా చూపాలని డిమాండ్ చేశారు. 10 నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.80 వేల కోట్లు అప్పుచేసినా ఏ రంగంలోనూ ఒక గణనీయమైన మార్పు లేదని, 60 ఏండ్ల సమైక్య పాలనలో అధోగతి పాలైన తెలంగాణను కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. అందుకే ఈ రోజు దేశంలోనే ధనిక రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ 2 గా నిలిచిందని కితాబిచ్చారు. కేసీఆర్ పాలనలో అప్పులు చేసి అనేక రంగాల్లో సమూల మార్పులకు బాటలు వేశామని,అప్పులు చేసి కాంగ్రెస్ పాలకులు ఏం చేశారో చెప్పాలని కోరారు.రుణ మాఫీకి మొదట రూ.49 వేల కోట్లు రుణమాఫీకి అంచనా వేసి రేవంత్ రూ.41 వేల కోట్లు ప్రకటించారని,తీరా బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు ప్రకటించారన్నారు. చివరికి రూ.17 వేల కోట్లు మాఫీ చేసి అయిపోయిందని పూర్తి రుణాలు మాఫీ చేశామని రైతులను మోసం చేస్తున్నారని దెప్పి పొడిచారు. రైతుభరోసా ఎగ్గొట్టారు .. పంటకాలం పూర్తవుతున్నా రైతుకు పెట్టుబడి సాయం అందించలేదు,వరంగల్ డిక్లరేషన్‌లో రూ.2 లక్షల రుణమాఫీ, రైతుభరోసా, పంటలభీమా, పసుపు బోర్డు, చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తాం అని గొప్పలు చెప్పారు .. కానీ ఒక్క అడుగు ముందుకు పడలేదని విమర్శించారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన మూలంగా భీమా కంపెనీలకు లాభం తప్ప రైతులకు ప్రయోజనం ఉండదని చెప్పాం .. కేంద్రమే ఒక కొత్త పథకం తేవాలని అనేకమార్లు విజ్ఞప్తి చేశాం,భీమా కంపెనీలు తమ లాభం తప్ప రైతుల లాభం కోసం పనిచేయవని చెప్పామని అన్నారు.రూ.80 వేల కోట్లు అప్పు చేసినా రైతుభరోసా, రూ.2500 తులం బంగారం, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, విద్యార్థులకు అల్పాహారం అన్నీ మాయం అయ్యాయని అన్నారు. విపక్షాలు అధికార పార్టీ మీద ఆరోపణలు చేస్తే వివరణ ఇస్తాయి,కానీ విచిత్రంగా తెలంగాణలో అధికార పార్టీ నేతలు విపక్షాల మీద దాడి చేస్తున్నారని అన్నారు. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి .. అబద్దాలతోనే పాలన చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ తీరు మార్చుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# ప్లాస్టిక్ నిర్మూలించాలంటే.. జ్యూట్ బ్యాగులు వినియోగించాలి...!

### పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న

**హుస్నాబాద్ (జనంసాక్షి):**

ప్లాస్టిక్‌ను నిర్మించాలంటే ప్రతి ఒక్కరు జ్యూట్ బ్యాగులు వినియోగించాలని పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా కూరగాయల మార్కెట్లో చెత్త ఏరే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పట్టణ ప్రజలతో కలిసి కూరగాయల మార్కెట్లో చెత్తను ఉడ్చారు.పట్టణ ప్రజలందరూ కూరగాయల మార్కెట్ కు వచ్చేటప్పుడు జ్యూట్ బ్యాగు తప్పనిసరిగా తీసుకుని రావాలని అన్నారు.ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, భూకలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు ,15 రోజుల పాటు జరిగే స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్పర్సన్ అనిత, కో ఆప్షన్ మెంబర్ శంకర్ రెడ్డి , సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం , వన మహోత్సవ సూపర్వైజర్ శంకర్, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్స్ మమత,వెంకటేష్,శారద,శివ కుమార్ ,బసిల్ ఫౌండేషన్ ఫౌండర్ ఉదయ్, సూపర్వైజర్ నవీన్,ఆర్పీ సృజన, జవాన్ లు సారయ్య,ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# 25 నెలల నిరీక్షణ..?

- మహిళలకే ప్రాధాన్యత!
- పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ గౌని ప్రమోదిని
- వైస్ చైర్మన్‌గా ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి
- 12 మంది డైరెక్టర్లు నియామకం..





**పెబ్బేరు సెప్టెంబర్ 21 (జనం సాక్షి)**

పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన చైర్మన్ గా గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, 12 మంది డైరెక్టర్లు నియమిస్తూ, ప్రభుత్వం తరఫున ఏపీసి కార్యదర్శి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం చైర్మన్ స్థానాన్ని ఓ సి మహిళకు కేటాయించారు. పెబ్బేరు పట్టణానికి చెందిన గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ గౌరవప్రదంగా ఉన్నారు. రెండు వర్గాలు కావడంతో, మార్కెట్ చైర్మన్ స్థానానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వర్గం, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి వర్గానికి చెందినా నాయకులు వారిపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. అయినప్పటికీ రెండు వర్గాలకు సమన్యాయం చేకూర్చే విధంగా ఉందని అభిప్రాయపడుతున్నారు.

**డైరెక్టర్లు వీరే..**

ఈరపాగ ఆంజనేయులు బత్తుల కవిత కోటేశ్వర్ గౌడ్ ఈరసాని రామన్ గౌడ్ సయ్యద్ షాహినా బేగం పెద్దింటి రామకోటి బి కృష్ణయ్య ఎర్రవటి నరసింహనాయుడు మధు గాని శంకర్ కాట్రావత్ శంకర్ నాయక్ మోతే రాముడు ఆర్ చంద్రకళ ఇటుకూరి బుచ్చయ్య శెట్టితో పాటు పిఎసిఎస్ శ్రీరంగాపూర్ చైర్మన్. మున్సిపల్ చైర్మన్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తారు. గతాన్ని పరిశీలిద్దాం.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక అప్పటి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు సబ్ మార్కెట్ యార్డు ను వ్యవసాయ మార్కెట్ యార్డుగా ఉన్నతిని కల్పించారు. మార్కెట్ యార్డు చైర్మన్ స్థానాన్ని ఓసి జర్నల్ కు కేటాయించారు. దీంతో 2016 జూన్ 9న నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గౌని బుచ్చారెడ్డి 2018 జూన్ 8 వరుకు పదవిని అధిరోహించారు. ఆ తర్వాత ఎస్టి మహిళకు కేటాయించడంతో 2020 ఆగస్టు 6న మంగరాయి శ్యామల మన్యం బాధ్యతలు చేపట్టి ,2022 ఆగస్టు 5 వరకు రెండేళ్ల కాలం పాటు విజయ వంతంగా బాధ్యతలు నిర్వహించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోనే ఓసి మహిళకు చైర్మన్ స్థానాన్ని కేటాయించడంతో పోటీ తీవ్రతరమైంది. ఎవరికి కేటాయించిన అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వివాదం నెలకొం టుందని మార్కెట్ చైర్మన్ స్థానాన్ని భర్తీ చేయలేదు. తేదీ ఖరారు కాలేదు...?ప్రస్తుతం పెబ్బేరు నూతన కమిటీ మార్కెట్ చైర్మన్ తో పాటు పాలకవర్గాన్ని నియమించే తేదీని ఖరారు చేయాల్సి ఉంది... నూతన కమిటీ ఎన్నిక కావడం పట్ల ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు..



## విద్యార్థులను పాఠశాలలో కులం పేరుతో లెక్కించడం చట్ట విరుద్ధం

### అంబేద్కర్ యువజన సంఘం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

**మఖ్తల్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**

విద్యార్థులను పాఠశాలలో కులం పేరుతో లెక్కించడం చట్ట విరుద్ధమని అంబేద్కర్ యువజన సంఘం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి అనిల్ గౌడ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి రోజువారి విద్యార్థుల సంఖ్యను లెక్కించుటలో తరగతి గదులలోని విద్యార్థుల మధ్య ఉండే ఐక్యతను దెబ్బతీసే విధంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులను కులం పేరుతో నిలబెట్టి వారి సంఖ్యను లెక్క కట్టడం దారుణమైన విషయమని ఇలాంటి పద్ధతుల ద్వారా విద్యార్థులలో చిన్నప్పటినుండే సమైక్యత భావన లోపించి వైరుధ్య భావాలు పెంపొందడానికి కారణమవుతాయని తెలిపారు. ఉపాధ్యాయులు ఇతర ప్రత్యామ్నాయ పద్ధతులను ఎంచుకొని విద్యార్థుల మధ్య ఐక్యతకు తోడ్పడాలని ఉపాధ్యాయులను లేని యెడల సదరు ఉపాధ్యాయులపై ప్రజా సంఘాలుగా ఆందోళన చేపడతామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బుద్ధి రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు జీర్గల్ నాగేష్ మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక సభ్యులు తల్వార్ నరేష్, పసుపుల అరవింద్ పాల్గొన్నారు.



## రైతులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

రైతులు చట్టాలపై అవగాహన పెంచుకోని వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి న్యాయం పొందవచ్చు అని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్ నాగేశ్వరి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం ఊట్కూరు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయాధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం సంబంధిత శాస్త్రవేత్తలు విచారణ చేసి సంబంధిత కంపెనీలపై కేసులు నమోదు చేస్తారని తెలిపారు. తరువాత రైతువినియోగదారుల ఫోరం ఆశ్రయించి నష్టపరిహారం పొందవచ్చు అని తెలిపారు. నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయించే వారి సమాచారంను పోలీసులకు అందజేయాలని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం పొందాలనుకునేవారు 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చని అన్నారు. రైతుకు సంబంధించి నాలుగు చట్టాలు విత్తనాలు ఎరువులు పురుగుమందులు వినియోగదారుల చట్టం నిత్యావసరాల సరుకులు చట్టం ఉన్నాయని దీనికి సంబంధించి డీలర్ గానీ ఇతరులు గాని బండికి సంబంధించిన లైసెన్స్ కలిగే ఉండాలి. లేనిపక్షంలో చట్టం వారిని శిక్షిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి ఏఈఓ స్వరూప రాణి పి ఎల్ వి హాజమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు

## క్రీడలను ప్రోత్సహిద్దాం

### బిజెపి నాయకులు రాంగోపాల్ శెట్టి

### ఘనంగా మండల స్థాయి ఆట పోటీలు

**మాగనూర్(జనం సాక్షి):**



విద్యార్థులు,యువకులకు ఉపయోగపడే క్రీడలను ప్రోత్సాహిద్దామని బిజెపి నాయకులు రాంగోపాల్ శెట్టి కోరారు. శనివారం మాగనూరు మండల కేంద్రంలోమండల స్థాయి ఆట పోటీలు పిడి రాకేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఆటపోటీలకు వాసవి కిరాణం వ్యాపారి బిజెపి నాయకులు రాంగోపాల్ శెట్టి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా రాంగోపాల్ శెట్టి మాట్లాడుతూ మండలంలోని విద్యార్థులు ఆట పోటీలలో పాల్గొనడం వలన శారీరక మానసిక ఒత్తిడి నుండి బయటపడి ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా విద్యార్థులు ఆట పోటీలు ఆడాలని అన్నారు. ఓటమి ఎప్పుడు విజయానికి నాందిక పలకాలని ఓటమి అయినటువంటి విద్యార్థులు తప్పకుండా మళ్లీ భవిష్యత్తులో మంచిగా ఆటలు ఆడి విజయం సాధించాలని అన్నారు. జిల్లాస్థాయిలో ఆటలు ఆడి మాగనూరు మండలానికి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ మురళీధర్, ఎంపీడీవో రహ్మతుద్దీన్ పీఈటీలు వాణి మీనా రేణుక మధుసూదన్ పాల్గొని ఆట పోటీలలో విజయం సాధించినటువంటి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ ఆట పోటీలలో గెలుపొందినటువంటి విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగేటటువంటి ఆటల పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

## రాష్ట్ర చైతన్య సభ విజయవంతం చేద్దాం

### దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిడ్

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 21 (జనం సాక్షి)**



తెలంగాణ రాష్ట్రంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ సెప్టెంబర్ 27 శుక్రవారం రవీంద్ర భారతిలో నిర్వహించడం జరుగుతుందని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశ పోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిడ్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని, దళిత జర్నలిస్టులకు అభయస్థం పథకం కింద 12 లక్షలు ఇవ్వాలని, ప్రతి జిల్లాకు అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని, పత్రిక నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని, ప్రతి దళిత జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, సీనియర్ దళిత జర్నలిస్టులకు నామినేషన్ పదవులు కేటాయించాలని, దళిత జర్నలిస్టులు అకాల మరణం చెందితే పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా కల్పించాలని, ప్రతి దళిత జర్నలిస్టులపై ఎలాంటి దాడులు జరగకుండా రక్షణ కల్పించాలని, దళిత జర్నలిస్టులకు నిరుద్యోగ భృతి 5000 రూపాయలు ఇవ్వాలని కోరుతూ దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర చైతన్య సభ రవీంద్ర భారతిలో సెప్టెంబర్ 27వ తారీకు శుక్రవారం రోజు నిర్వహించడం జరుగుతుందని మన హక్కులను సాధించుట కొరకు ప్రతి ఒక్క దళిత జర్నలిస్టు వేలాదిగా తరలి రావాలని ఈ చైతన్య సభకు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, కార్యదర్శి దేవిడ్ అన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుంది

**అల్లాదుర్గం, సెప్టెంబర్ 21 (జనం సాక్షి)**



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్లు అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు పత్రాలను శనివారం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీ పథకాలను సంవత్సరం గడవకముందే ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పక్షపాతి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలప్రధాన కార్యదర్శి బాలకిషన్, నాయకులు సదానందం, బేతయ్య. మధు, నాగిశెట్టి, తదితరులున్నారు.

## ఉద్యమానికి ఆదిగురువు కొండా లక్ష్మణ్ బాపూజీ

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,సెప్టెంబర్21(జనంసాక్షి):**

భోలా తనానికి నిలువుటద్దమైన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆది గురువని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్ నందు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధననే లక్ష్యంగా ఉద్యమించి పోరాటాలు చేసినందుకే రాష్ట్ర ప్రజలు ఆయనను తెలంగాణ బాపూజీగా పిలుచు కుంటున్నారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ గారు తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని రాష్ట్ర సాధనలో ముఖ్యభూమిక పోషించారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉపసభాపతిగా, మంత్రిగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా ఘనపురం మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అడుగడుగునా తిరుగుబాటు..

– గీతా రామస్వామి
(గత సంచిక తరువాయి)



నేను చేరే నాటికి వీటన్నింటిలోనూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ముందుండేది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)గా పేరు మార్చుకున్న ఒకప్పటి జనసంఫ్? పార్టీ విద్యార్థి విభాగమే ఈ ఏబీవీపీ. దాన్ని హిందూ అతివాద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఫ్? (ఆర్ఎస్ఎస్) నడిపిస్తుండేది, క్యాంపస్‌లో దీని వ్యవహారాలన్నీ కూడా నారాయణ్‌దాస్ అనే ఓ ప్రచారక్ ముందుండి నడిపిస్తుండేవాడు. జనసంఫ్? ఆంధ్రప్రదేశ్‌లో వేరే ఎక్కడా బలంగా లేకపోయినా ఒక్క ఓయూ క్యాంపస్‌ను మాత్రం తన గుప్పిట్లోకి తెచ్చుకోగలిగింది. యూనివర్సిటీ దైనందిన పరిపాలనా వ్యవహారాల నుంచి పరీక్షల నిర్వహణ, విద్యార్థుల హాస్టళ్లు, పక్కనున్న బస్తీలు.. వీటన్నింటినీ కూడా ఈ మాఫియానే నియంత్రిస్తుండేది. అలాంటి సమయంలో జార్జి రెడ్డి వచ్చి వాళ్ల కబంధ హస్తాల పట్టు వదలగొట్టాడు. ఆయనా, ఆయనకున్న కొద్దిమంది అనుచరులూ కలిసి కొద్దిరోజుల్లోనే క్యాంపస్‌లో విద్యార్థులు‘ స్వేచ్ఛగా తమ అసమ్మతిని వ్యక్తం చేయగల వాతావరణాన్ని సృష్టించారు, ఓయూలో వామపక్ష విప్లవ విద్యార్థి ఉద్యమానికి బీజం వేశారు. ఆ రోజుల్లో వియత్నాం, క్యూబా, దక్షిణ అమెరికా, ఐరోపాల్లో పలుచోట్ల విప్లవ, విద్యార్థి ఉద్యమాలు ఎగసిపడుతూ యావత్ ప్రపంచాన్నీ ఉరకలెత్తిస్తున్నాయి. మరోవైపు మన దేశంలో నక్సల్బరీ. జార్జి రెడ్డి వీటన్నింటి నుంచీ స్ఫూర్తి పొందాడు. జార్జి రెడ్డి, ఆయన సహచరులంతా కలిసి ప్రగతి శీల విద్యార్థి కార్యాచరణ కోసం ‘ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్’ అనే విద్యార్థి సంఘాన్ని నెలకొల్పారు. తదనంతర కాలంలో అదే ‘ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ (పీడీఎస్‌యూ)’గా రూపుదిద్దుకుంది.

తాము నిర్మించుకున్న కంచుకోట బీటలువారుతుండటం చూసి ఆగ్రహించిన ఆర్ఎస్ఎస్ 1972 ఏప్రిల్ 14న క్యాంపస్‌లోని ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్‌లో, అదీ పోలీసుల సమక్షంలోనే జార్జి రెడ్డిని పొడిచి చంపేసింది. హత్యానేరం కింద తొమ్మిది మంది మీద కేసు నమోదు చేశారు. కానీ ఆ తర్వాత తొమ్మిది మందీ నిర్దోషులుగా విడుదలైపోయారు. హత్య విషయంలో రాజ్యం కూడా కుమ్మక్కవటంతో జార్జి సహచరులూ, ఆయన తమ్ముడు సిరిల్ ఇక న్యాయం కోసం, ప్రతీకారం కోసం పోరాటం తప్పదని నిశ్చయించుకున్నారు.

దాదాపు ఇదే సమయంలో భావసారూప్యం గల కొద్దిమంది యువకులతో నాకు స్నేహం కుదిరింది. వీరిలో నా క్లాస్‌మేట్, జార్జి రాజకీయాలను బలంగా సమర్థించే ప్రదీప్ బూర్గుల కూడా ఉన్నాడు. వాళ్ల అన్నయ్య బూర్గుల నర్సింగ్‌రావు తెలంగాణా సాయుధ పోరాట కాలంలో, విద్యార్థి కమ్యూనిస్టు రాజకీయాల్లో చురుకుగా ఉండేవారు. అతని సోదరి రమా మేల్కోటే కూడా వామపక్ష భావాలవైపు మొగ్గు చూపే ఉదారవాదే. ఇక స్కూలు రోజుల నుంచీ హై‘వై ద్వారా నాకు మంచి స్నేహితులైన గోపాల్, శశి కూడా ఉన్నారు. వాళ్లిద్దరూ క్యాంపస్ విద్యార్థులు కాకపోయినా వైఎంసీఏకు చెందిన యూని‘వై ద్వారా మా స్నేహం కొనసాగుతూనే ఉంది. ఈ యూని‘వై అనేది హై‘వైకు కొనసాగింపుగా, యూనివర్సిటీ విద్యార్థుల కోసం ఏర్పాటైన విభాగం. ప్రదీప్ కూడా వాళ్లకు సన్నిహితుడయ్యాడు. మేమంతా కలిసి ఓ చిన్న వామపక్ష బృందంలా తయారై.. క్యాంపస్‌లోని ఇతర బృందాలతో మాట్లాడుతుండే వాళ్లం. అందరం తరచుగా ఇరానీ కేఫుల్లో కలుసుకుని రాజకీయాల గురించీ, స్థానిక సంఘటనల గురించీ చర్చించుకునే వాళ్లం. కలిసి క్రికెట్ మ్యాచ్‌లు చూసేవాళ్లం. నగరంలో ఎక్కడెక్కడో దూరంగా జరుగుతుండే మీటింగులకు కూడా నడుచుకుంటూ వెళ్లి హాజరవుతుండే వాళ్లం. ఎంతో ఆత్మీయంగా ఉండే ఈ బృందం కొద్దిరోజుల్లోనే నన్ను అక్కునజేర్చుకుంది. గోపాల్ మంచి స్నేహశీలి, కొద్దిగా హడావుడి మనిషి. ప్రదీప్ ప్రశాంతంగా ఉంటాడు, ఆచితూచి అడుగేస్తాడు. శశి మేధావి, కాస్త అనూహ్యంగా కూడా ఉంటాడు. బయటి జీవితం తీరుతెన్నులను అర్థం చేసుకునేందుకు ఈ మిత్రబృందం నాకు ఎంతగానో తోడ్పాటునిచ్చింది. ఒక్కసారిగా ప్రపంచం మొత్తం రంగుల మయంగా మారిపోయింది. ఈ ప్రపంచాన్ని మార్చడం సాధ్యమేనన్న ఆశలను రేకెత్తించే ఎన్నో పుస్తకాలు నాకు పరిచయమయ్యాయి. మేం తరచుగా కలిసి ఈ విషయాలను లోతుగా చర్చించుకునే వాళ్లం, నేనిలాంటి ఎన్నో సమావేశాలకు హాజరయ్యేదాన్ని. ఇదంతా కూడా చాలా ఉత్సాహంగా, ఆకట్టుకునేలా ఉన్న టీనేజీ మగ పిల్లలతో! ఈ సమయంలోనే జీవితంలో మొట్టమొదటి సారిగా నేను ప్రేమలో పడ్డాను. అలాగని మేం శారీరరకంగా ఎప్పుడూ దగ్గరకాలేదు. అసలు ఇలాంటి విషయాల్లో మా తరం ఎందుకంత కచ్చితమైన నియంత్రణలు పాటించేదో ఆలోచిస్తే నాకు ఎప్పుడూ ఆశ్చర్యంగానే అనిపిస్తుంది. బహుశా, పెల్లుబుకుతున్న విప్లవ ఆకాంక్షలు మాలోని లైంగిక భావనలను, వాంఛలను తుడిచిపెట్టేశాయా? లేక కేవలం మా చుట్టుపక్కల ఉన్న ‘సభ్య’ సమాజం ప్రవచించే కట్టుబాట్లే ఇందుకు కారణమా? అన్నది ఇప్పటికీ నాకు అంతుబట్టదు. నేను ఇతరులతో కూడా సన్నిహితంగా వుండేదాన్ని, చివరికి నా జీవిత భాగస్వామిగా ఎవరవుతారా? అనీ ఆలోచిస్తుండేదాన్ని. లైంగికత గురించి ఎంతో ఉత్సుకతతో తెలుసుకునే వయసది. మా బృందంలోని యువకులంతా అతి జాగ్రత్తపరులు కావడం వల్ల చివరికి ఓసారి నేను బాగా ఇష్టపడే, నాకంటే పెద్దవాడైన వ్యక్తి వద్ద కోరికను వ్యక్తం చేశాను కూడా. అయితే, ఆయన చాలా సున్నితంగా తిరస్కరించేశాడు.


మేం 1971లో నాగపూర్‌లో జరిగిన ఒక యూత్ కాంగ్రెస్ సమావేశానికి హాజరయ్యాం. మా మొగ్గు వామపక్ష భావాల వైపే అయినా ఇతరత్రా అవకాశాలకు మేం తలుపులు మూసేసుకోలేదు. నాగపూర్ సమావేశానికి విమలా రామచంద్రన్, సంజయ్ బారు కూడా వచ్చారు. ఓ చిన్న చర్చాగోష్టిలో మేమందరం ఇందిరా గాంధీని కూడా కలుసుకున్నాం. విమలా, నేనూ ఒకే స్కూల్లో చదువుకున్నాం, తను హై‘వై, యునీ‘వై క్లబ్బుల్లో కూడా చురుకుగా వుండేది. తర్వాత తను విద్యా రంగంలో, ముఖ్యంగా ప్రభుత్వ బడుల్లో ఆడపిల్లల చదువుల మీద ప్రత్యేక దృష్టిపెడుతూ చాలా కృషి చేసింది. సంజయ్ ఆర్థికశాస్త్రం చదువుకుని, పత్రికా రంగంలో పనిచేసేవాడు. ఆ తర్వాత ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌కు మీడియా సలహాదారుగా పని చేశాడు, ప్రధాని కార్యాలయంలో తన అనుభవాలతో ఒక పుస్తకం కూడా రాశాడు. 1971లోనే మేం బొంబాయిలో జరిగిన మరో యువజన కాంగ్రెస్ సమావేశానికి కూడా వెళ్లాం. కానీ అక్కడి విలాసవంతమైన ఏర్పాట్లు, భారీ ఖర్చులు చూసి చికాకుగా అనిపించింది. ముఖ్యంగా అందంగా తయారై, ‘యువ’ కాంగ్రెస్ నాయకుల వెంట తిరుగుతున్న అమ్మాయిలను చూశాక నాకాస్త వెగటుపుట్టింది. ఇలాంటి రాజకీయాలు నాకు సరిపడవని అర్థమయింది. ఈ నా కార్యకలాపాలన్నీ కూడా ఇంట్లో అమ్మానాన్నలకు తెలీకుండా చేసినవే. ఊళ్లో కార్యక్రమాలైతే క్లాసులు ఎగ్గొట్టి వెళ్లే దాన్ని. దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు అక్కడి సంస్థలేవో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయంటూ సైక్లోస్టైల్ మెషీన్ మీద నకిలీ ఆహ్వాన పత్రాలు తయారు చేసి, ఇంట్లో చూపించి, వాళ్లను ఒప్పించేదాన్ని.

ఆ రోజుల్లో నాకు గట్టిగా మాట్లాడతాననీ, ఏ విషయాన్నైనా ధైర్యంగా చర్చిస్తాననీ పేరుండేది. ట్రౌజర్లు వేసుకుని చాలా చెలాకీగా కూడా ఉండేదాన్ని. 1972లో జార్జి రెడ్డి తొలి స్మారక సమావేశాన్ని నిర్వహించమని నన్ను అడిగినప్పుడు.. వెంటనే, సంతోషంగా ఒప్పుకున్నాను. ఒక రకంగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అదే నా తొలి అడుగు అని చెప్పొచ్చు. ఆ రోజు నేను తొలిసారిగా వామపక్ష వాదుల తరఫున బహిరంగంగా, బలంగా నిలబడటంతో‘ అప్పట్నించీ నేను వారి గ్రూపులకు చెందిన దాన్ననే గుర్తింపు వచ్చింది. జార్జి రెడ్డినీ, ఆయన రాజకీయాలనూ అభిమానించే వారంతా అప్పుడప్పుడే సంఘటితమవుతున్నారు. అంతా ఉత్సాహవంతులు, మంచి చదువరులు, తెలివిగలవాళ్లు, ముఖ్యంగా జీవితంలో ఏదైనా అర్థవంతమైన పని చేయాలన్న తపన ఉన్న వాళ్లు! వీరంతా రాజకీయాల గురించి విస్తృతంగా చదివేవాళ్లు, లోతుగా వాడివేడిగా చర్చించే వాళ్లు. అప్పుడే నాకు చే గవేరా, రెజీస్ దె బ్రై, డానియెల్ కాన్‘బెండిట్, జాన్ పాల్ సార్త్ర్, నోమ్ చోమ్‌స్కీ వంటి వారి రచనలను పరిచయం చేశారు. నేను కారల్ మార్క్స్, లెనిన్‌లను చదవాలని ప్రయత్నించాను కానీ పెద్దగా ముందుకెళ్లలేకపోయాను. వారికంటే ఏంగెల్స్, ట్రాట్స్కీ, పాల్ స్వీజీ, లియో హ్యూబర్‌మన్, క్లారా జెట్‌కిన్, రోసా లగ్జెంబర్గ్, ఎరిక్ ఫ్రామ్, ఇ.హెచ్.కార్‌లను చదవడం తేలిక అనిపించింది. అప్పట్లో నాకు చాలా సూటిగా, స్ఫూర్తిమంతంగా అనిపించిన రచయిత మావో. అంతా భారత రాజకీయాలను అర్థం చేసుకునేందుకు ఆర్.పి.దత్ రాసిన ‘ఇండియా టుడే’ చదవటం తప్పనిసరి అని చెబుతుంటే నేనా పుస్తకాన్ని మళ్లీమళ్లీ చదివాను. వీటితో పాటు నా ‘బూర్జువా’ పుస్తకాలనూ నేనేం వదిలిపెట్టలేదు. సోమర్‌సెట్ మామ్, జేన్ ఆస్టిన్, జేమ్స్ హెరియట్‌లను ఎప్పటికీ వదులుకోలేను. ఫిక్షన్ అంటే నాకు ప్రాణం!

1972‘73 మధ్య కాలం ఎంతో ఉద్విగ్నంగా వుండేది. అప్పటి క్యాంపస్ వాతావరణం నన్ను ఆకట్టుకోవటమే కాదు, పూర్తిగా ఆవహించేసింది కూడా. నాకు వామపక్ష రాజకీయాలు ఎంతో అర్థవంతమైనవిగా, ఉత్కృష్టమైనవిగా అనిపించేవి. నేను చదువుకున్న పుస్తకాలు, పీడీఎస్‌యూ విద్యార్థులతో నిరంతరం జరిగే చర్చల ద్వారా వామపక్ష రాజకీయాల మీద నాకున్న ఆసక్తి మరింత బలపడిరది. ఈ సమయంలో నాకు మళ్లీ నిజంగా

మిగతా రేపటి సంచికలో

# క్షణికావేశం.. చిన్నాభిన్నం



విలువైన జీవితాలు

## ప్రేమవిఫలమై ఒకరు.. ఆర్థిక సమస్యలతో మరొకరు..

- పలుకారణాలతో తనువు చాలిస్తున్న వైనం
- చిన్నచిన్న కారణాలకే ఆత్మహత్యలు చేసుకుంటున్న మరికొందరు
- సగటున రోజుకు ఒకరి చొప్పున ఆత్మహత్యలు



కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం కొనపూర్‌లో ఆత్మహత్య చేసుకున్న ప్రేమజంట (ఫైల్)

**కామారెడ్డిబ్యూరో,సెప్టెంబర్21(జనంసాక్షి):** చిన్న చిన్న సమస్యలతో క్షణికావేశంలో పలువురు ఆత్మహత్యలకు పాల్పడటంతో కుటుంబాలు విధిన పడుతున్నాయి.జిల్లాలో ప్రతి ఏటా సుమారు 300 నుంచి 400 వరకు ఆత్మహత్యలు నమోదవుతున్నాయంటే ఆ తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.ఏటా పెరుగుతున్న ఆత్మహత్యలే దీనికి నిదర్శనం.విలువైన ప్రాణం తీసుకుంటే మనపై ఆధారపడిన వారి జీవితాలు ఎలా ప్రభావితం అవుతాయో అర్థం కావడం లేదు.ఒక వ్యక్తి ఆత్మహత్య ఆ కుటుంబంలో తీరని శోభను మిగులుతుంది.ఒక్కోకసారి కుటుంబమే చిన్నబిన్నం అయ్యే పరిస్థితులకు దారి తీస్తుంది. క్షాణికావేశంలో ఏర్పడ సమస్యకు పరిష్కారం వెతకలేక ఉరితాడుతో కొందరు,పురుగుల మందుతో మరికొందరు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.ప్రేమ విఫలమైందని ప్రేమికులు,అప్పులు తీర్చలేకపోయామని కొందరు,ఉద్యోగం రాలేదని,పరీక్ష పెయిల్ అయ్యారని,తల్లితండ్రులు మందలించరని పిల్లలు,బిడ్డలు నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని తల్లితండ్రులు,తీర జిల్లాలో ఎక్కడో ఒకచోట రోజు రోజుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.చాలా వరకు చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.ముఖ్యంగా యువత క్షాణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలకు కన్నవారికి కడుపుకోత మిగుల్చుతుంది.దంపతుల్లో ఎ ఒక్కరు ఆత్మహత్య చేసుకున్న,బతికున్నవారికి ఎన్నో కష్టాలు ఎదురవుతున్నాయి.సామాజిక ఆర్థిక జీవనం దుర్భరంగా మారుతుంది.పిల్లలు చిన్నతనంలో ఉంటే వారి సంరక్షణ భారం ఒక్కరే మోయాల్సి వస్తుంది.పిల్లల సంరక్షణను చూసుకొని తల్లితండ్రులు ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబం ఆగం అవుతుంది.ముఖ్యంగా పిల్లలకు మార్గదర్శం చేసేవారు లేకుండా పోతారు.పసిపిల్లలు అయితే వారి జీవితకాలంలో తల్లి లేదా తండ్రి అనుబంధాన్ని కోల్పోతారు.కష్టాల్లో ఓదార్పు ఇవ్వడంలో తల్లితండ్రులను మించిన వారు ఉండరు.తోడ బుట్టిన వారు బలవ్మరణానికి పాల్పడితే మధుర జ్ఞాపకాలను పంచుకునే వారు దూరమవుతారు.జీవిత కాలంలో పరస్పర అనుబంధాలు దూరమవుతాయి.ఒంటరి భావన పెరుగుతుంది.కష్టకాలంలో కలిసిమెలసి జీవించడానికి దూరమవుతున్నారు.జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఆత్మహత్యల సంఖ్య ఎక్కువగా జరుగు తున్నాయి.దేవునిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఏడాది ఇప్పటి వరకు 29 మంది ఆత్మహత్యకు పాల్పడ్డారు. బాన్సువాడ, సదాశివనగర్,రామారెడ్డి,లింగంపేట్,దోమకొండ,భిక్కనూరుతదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఆత్మహత్యలు ఎక్కువగా ఉంటున్నాయి.ఈ ప్రాంతాలపై ప్రభుత్వం ప్రతేక్యంగా ప్రజల్లో అవగాహన కల్పించాలి.ఇబ్బందులకు గురైనప్పుడు గుండె దైర్యంతో సమస్యలను ఎదుర్కొవాలి.చిన్నపాటి సమస్యలకు పొంగిపోకుండా దైర్యాన్ని కలిగి ఉండాలి.ప్రజలలో అవగాహన కల్పించాలి. ప్రధానంగా ఈ ఆలోచన ఉన్నవారు ఆత్మహత్యల గురించి మాట్లాడుతారు.తక్కువగా మాట్లాడుతూ ఉన్న వారిపై ప్రత్యేకంగా పలకరించి వారి సమస్యలను తెలుసుకొని వారిని ఒత్తిడి నుండి దూరం చేయాలి.కామారెడ్డి జిల్లాలో పోలీసుల వివరాల ప్రకారం ఇప్పటి వరకు మొత్తం 282 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

### ఎక్కువగా ఆర్థిక సమస్యలే..

ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు ఎక్కువగా ఆర్థిక సమస్యలే ముఖ్యంగా ఉంటున్నాయి.ప్రతి మనిషికి ఎదో ఒక సమస్య ముఖ్యంగా ఉంటుంది.ఆ సమస్యను ఎలా పరిష్కారించుకోవాలో ఆలోచించుకోవాలి. ఏ సమస్యకైన ఆత్మహత్య పరిష్కారం కాదని ప్రజల్లో అవగాహన కల్పించాలి.కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులతో చర్చిస్తే సమస్యకు పరిష్కార మార్గాలు ఉంటాయి.కానీ చాలా మంది అవేమి ఆలోచిం చకుండా చావు మార్గాన్ని ఎంచుకుంటున్నారు.దీంతో వారి జీవితం అర్థంతరంగా ముగిసిపోతుంది.వారిపై ఆధారపడ్డ తల్లితండ్రులు,భార్య పిల్లలు రోడ్డున పడుతున్నారు.

# బీజేపీ సిద్ధాంతాలు వివరించాకే సభ్యత్వం కోరాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (జనంసాక్షి)** బిజెపి సిద్ధాంతాలు వివరించి బిజెపి సభ్యత్వం తీసుకోమని అడగాలని,సభ్యత్వంలో బీజేపీ తన రికార్డును తానే బద్దలు కొట్టు కుంటుందని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలని,వ్యాపారులు, సీనియర్ సిటిజన్స్ బీజేపీ వెంటనే ఉన్నారని నిజామాబాద్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు.బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ మరియు వ్యాపారస్తుల సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణ తార అధ్యక్షత న నిర్వహించడం జరిగింది. అనంతరం 39 వ వార్డు పరిధిలో కాలనివాసులచే సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు వివరించి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలని ప్రజలు సభ్యత్వం చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. సభ్యత్వం లో బీజేపీ తన రికార్డును తానే బద్దలు కొట్టుకుంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలని అన్నారు. వ్యాపారులు, సీనియర్ సిటిజన్స్ బీజేపీ వెంటనే ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు భరత్, కౌన్సిలర్ లు శ్రీనివాస్, నరేందర్, నాయకులు వేణు, వీరేశం, సరోజ, అనిత, వెంకట్ రెడ్డి, రాజగోపాల్, గోవర్ధన్ పాల్గొన్నారు.






# ఘనంగా సద్దుల బతుకమ్మ

ఏర్పాట్లకు రూ 28 లక్షల నిధులు..

మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** మహిళలకు పెద్ద పండుగ అయిన సద్దుల బతుకమ్మ వస్తున్న సందర్భంగా శనివారము వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ వచ్చే నెలలో తెలంగాణ రాష్ట్ర పండుగ సద్దుల బతుకమ్మ, దసరా ఉన్నందున క్రమంలో మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులతో పాటు, మూల వాగులో సుమారు రూ 28 లక్షలతో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మున్సిపల్ పరిధిలో మహిళలు బతుకమ్మ ఆడే ప్రదేశాలలో చెత్తాచెదారం తొలగించి ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేసి మహిళలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.ఈ సమావేశంలో కమిషనర్ సంపత్ రెడ్డి పాలకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు,ఏఈ నరసింహస్వామి,టీపిఓ అన్సర్,సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చింది రూ.4071 కోట్లు.. ఇచ్చింది రూ.796 కోట్లు

లాభాల వాటాల్లో సింగరేణి కార్మికులకు తీవ్ర అన్యాయం

టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి విమర్శించారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి గతంలో ఎన్నడు లేనివిధంగా రికార్డు స్థాయిలో 70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించి, రికార్డు స్థాయిలోనే బొగ్గు రవాణా కూడా చేశారని తెలిపారు. బొగ్గు గనుల్లో ప్రమాదాలు జరిగి, కార్మికులు చనిపోతున్న, అంగవైకల్యం పొందుతున్న, ఎలాంటి భయానికి లోను కాకుండా, దేశ అభివృద్ధి కోసం పాటుపడిన సింగరేణి కార్మిక వర్గాన్ని ఆయన అభినందించారు. 2022-23 వార్షిక సంవత్సరం 2222 కోట్ల రూపాయల లాభం ఆర్జించిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం 2023 24 వార్షిక సంవత్సరానికి రూ.4071 కోటి రూపాయల నికర లాభం అర్జించిందని, అందులో నుండి 33% వాటా కార్మికులకు వచ్చినప్పుడు 1550 కోట్ల రూపాయలు చెల్లించాల్సిందని ఆయన తెలిపారు. కానీ కేవలం రూ.796 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించి, 2289 కోట్ల రూపాయలు పక్కకు పెట్టడం వెనుక మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రతి కార్మికుడికి 4 లక్షల రూపాయల లాభాల వాటా రావాల్సి ఉండగా, ప్రభుత్వం చేసిన మోసానికి గెలిచిన కార్మిక సంఘాలు వంత పాడటం వలన కేవలం రెండు లక్షల రూపాయలకు లాభాలు తగ్గించబడ్డాయని ఆయన ఆరోపించారు. లాభాల వాటా చెల్లింపుపై ప్రభుత్వం, సింగరేణిలో గెలిచిన సంఘాల నాయకులు చేసిన మోసాన్ని ఎండ కట్టాలని ఆయన కార్మికులకు పిలుపుని చ్చారు. కార్మికులకు జరిగిన ఆర్థిక నష్టం పై, కలిసివచ్చే కార్మిక సంఘాలను కలు పుకొని పోరాడుతామని ఆయన వెల్లడిం చారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిందని అన్నారు. గతంలో ప్రభుత్వ జోక్యం ఉన్నప్పటికిని అది సంస్థ అభివృద్ధికి, కార్మిక సంక్షేమానికి ఉపయోగపడిందని పేర్కొన్నారు. కారుణ్య నియామకాలు, రెండు పీహెచ్డీల పెంపు, గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలపై వడ్డీ చెల్లింపు, ఒక శాతం విద్యుత్ బిల్లు మాఫీ, కార్మికుల తల్లిదండ్రులకు ఉచిత కార్పొరేట్ వైద్యం తదితర ప్రయోజనాలు ఓనగూరిన విషయాన్ని కార్మికులు గుర్తించాలని అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను ఆలోచించి కార్మికులకు 1550 కోట్ల రూపాయలను లాభాల వాటాగా పంచాలని ఆయన డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ నాయకులు మాదాసి రామమూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, పోలాడి శ్రీనివాసరావు, వాసర్ల జోసెఫ్, చల్ల రవీందర్ రెడ్డి, బొగ్గుల సాయి, రాజ్ కుమార్, పల్లె సురేందర్, జనగామ మల్లేష్, పులిపాక శంకర్, రొడ్డ సంప,త్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యానికి పెద్దపీట

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన చైర్‌పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి

**మంథని(జనంసాక్షి):** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు పెజరు కట్ట లోని పాలకవర్గ సభ్యులు గుండా విజయలక్ష్మి పాపారావు, కొట్టే పద్మ రమేష్, చొప్పకట్ల హనుమంతు కాలనీ వాసులతో కలిసి శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.

**వీలైనంత త్వరగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలి**

మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ఆదేశాల మేరకు శనివారం మంథని మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి సంబంధించిన జీవనోపాధి మెరుగు పరుచుటకు సర్వే చేయుటకు ప్రత్యేక సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన మెప్మ ఆర్పిస్ తో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా సర్వేను పూర్తి చేయలనీ ఈ సర్వే ద్వారా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో అందరికీ ఉపాధి కలిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. మున్సిపల్ సూపర్ డెంట్ మనోహర్, మెప్మ డీఎంసీ సతీష్ పాల్గొన్నారు.



స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో..

పట్టణంలోని కాకతీయ పాఠశాల విద్యార్థులతో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ,సురేష్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సూపర్‌డెంట్ మనోహర్ స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మహాత్మ గాంధీపరిశుద్ధమైన, ఆరోగ్యవంతమైన భారత్‌ను ఆవిష్కరించాలన్న మహాత్ముని కలను నిజం చేసి చూపించాలని ప్రజల్లో ప్రతి ఒక్కరూ చెత్తను వీధుల్లో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని పరిసరాలను పరిశుభ్రత ఉంచు కునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమములో స్థానిక కౌన్సిలర్ శ్రీ వి.కే రవి, 1వ వార్డు కౌన్సిలర్ గుండా విజయలక్ష్మి - పాపారావు, కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణం



లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. దేశ రాజధానికి 8వ యువ ముఖ్యమంత్రి ఆమెనే కావడం విశేషం. అతిషితోపాటు కేబినెట్‌లో కొత్త ముఖాలకు చోటిచ్చారు. నూతన మంత్రులుగా సౌరభ్ భరద్వాజ్, కైలాష్ గహ్లోత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేష్ అహ్లావత్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోదియా, ఆప్ నేతలు హాజరయ్యారు. షీలాదీక్షిఆత్, సుష్మాస్వరాజ్ తరవాత అతిషి ఢిల్లీ మూడో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
22 సెప్టెంబర్ 2024
తెలంగాణ

### మోతుగడ్డ వీరభద్రుని ఆలయానికి

# పొంచి ఉన్న ముప్పు

- వరద ఉధృతితో కృంగిన దేవాలయం గుట్ట
- ప్రమాదంలో 13వ శతాబ్దం నాటి దేవాలయం




**భద్రాచలం (జనం సాక్షి) :** పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవాహం మధ్యలో ద్వీపకల్పంపై వేంచేసి ఉన్న ఆలయం శ్రీ వీరభద్రుని దేవాలయం. భద్రాచలం పరిసర ప్రాంత ప్రజలకు శివరాత్రి అనగానే గుర్తుకు వచ్చే ఈ ఆలయం 13వ శతాబ్దంలో గిరిజనలు నిర్మించినట్లుగా చరిత్ర కలిగి ఉంది. కాకతీయుల కాలంనాటి ఆలయం. వీరభద్ర సమేత, భద్రకాళీ మాత దేవాలయంగా గుర్తింపు. శివరాత్రి నాడు జరిగే కళ్యాణం వీక్షించడానికి భద్రాచలం పరిసర ప్రాంత ప్రజలతోపాటు చతిస్గడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ ప్రాంతాల నుంచి ఆలయానికి భక్తులు విచ్చేస్తుంటారు. భద్రాచలం నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో చెన్నంపేట అనే గ్రామం మీదుగా ఈ ఆలయానికి దారి. గోదావరి నది ప్రవాహం మధ్యలో ద్వీపకల్పంలో ఈ ఆలయం నిర్మించి ఉంటుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయం నేడు ప్రమాదపుట అంచుల్లో ఉంది. ఇటీవల వచ్చిన గోదావరి వరదలతో ఆలయం చుట్టూ ఉన్న మట్టి కొట్టుకుపోవడంతో.. ఆలయం పరిసర భాగాన కట్టడం కుంగిపోవడానికి సిద్ధంగా ఉంది. కాకతీయుల నాటి కట్టడం, గిరిజనుల ఆరాధ్య దైవం మోతుగడ్డ వీరభద్రుని ఆలయానికి ఎటువంటి నష్టం కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు మరమ్మత్తులు జరిపించాలని భక్తులు కోరుకుంటున్నారు.



# పారను చేత పట్టి.. పిచ్చి చెట్లను తొలగించిన కలెక్టర్




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (జూలై 21) జనంసాక్షి :** పరిసరాల పరిశుభ్రత ప్రతీ పౌరుడి బాధ్యత అని జిల్లా కలెక్టరు జితేష్ పటేల్ అన్నారు. జిల్లాలో ఈ నెల 17 నుంచి చేపట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా యువజన క్రీడలు, గ్రామీణ అభివృద్ధిశాఖల ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీదేవిపల్లిలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో క్రీడాకారులకు కావలసిన విశాలమైన స్థలం ఉందనీ ఇక్కడ రన్నింగ్ ట్రాక్, హాకీ కోర్టు, వాలీబాల్ కోర్టు, స్విమ్మింగ్ పూల్, అన్ని రకాల క్రీడలకు సంబంధించిన సదుపాయాలు సమకూర్చుతామని తెలిపారు. కళాశాలలో పూర్వం చదువుకున్న విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు అందరూ సమిష్టిగా పనిచేసి కళాశాల మైదానాన్ని క్రీడాకారులకు మరింత సౌకర్యవంతంగా తయారు చేయాలని సూచించారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో మహిళలు తడి, పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని దానివల్ల ప్రభుత్వానికి సహాయపడిన వారు అవుతారని పేర్కొన్నారు. ప్రజలు, అధికారులు శానిటైజషన్ సిబ్బంది సహకారంతో అతి కొద్ది కాలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పరిశుభ్ర జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా యువజన క్రీడా అధికారి పరందామ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, విద్యాశాఖ నుండి సైదులు, ఎస్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వనజ, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో బీవీ చలపతి, ఎన్ఎస్ఎస్ అధికారి పూర్ణచందర్, హాకీ కోచ్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు..



### గ్రీన్ భద్రాద్రి సేవలు

# అభినందనీయం

### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** గ్రీన్ భద్రాద్రి వారి సేవలో అభినందనీయమని గత 12 ఏళ్లుగా భద్రాచల పట్టణంలో మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి వారు నాటిన మొక్కలు నేడు మహావృక్షాలుగా మారి ఎంతోమంది ప్రజలకు నీడనిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరికెల తిరుపతి రావు, భీమవరపు వెంకటరెడ్డి గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు, తుమ్మలపల్లి ధనేశ్వరావు (ధనం), ఆలీ పాషా, మస్తాన్ వలీ, ప్రేమ్ కుమార్, గ్రీన్ మాజీ అధ్యక్షులు బోనాల సూర్య నారాయణ, బెల్లంకొండ రాంబాబు, రాణి, కుమారీ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** అనారోగ్యానికి గురైన వారు సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన పంపిణీ చేశారు. భద్రాచలానికి చెందిన కృష్ణవేణికి ఆరోగ్యం బాగొలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా రూ.60లకు చెక్కు రాగా ఆ చెక్కును ఎమ్మెల్యే కృష్ణవేణి కుటుంబ సభ్యులకు అందజేసారు. వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, ఎండి నవాబ్, నర్రా రాము, రాజశేఖర్, మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- రూ.20 లక్షల సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం
- గురుకుల బాలికల రెసిడెన్షియల్ కళాశాల, వసతి గృహం ఆకస్మిక తనిఖీ
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..




**బూర్గంపహాడ్ సెప్టెంబరు 21 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో తినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం అన్నారు. శనివారం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి బూర్గంపహాడ్, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాల్లో రూ.20లక్షలతో నిర్మించిన ఐదు సీసీ రోడ్లను లాంఛనంగా ప్రారంభించారు. తొలుత నాగినేని ప్రోలు రెడ్డిపాలెంలో రెండు సీసీ రోడ్లను ప్రారంభించిన ఆయన ఐటీసీ సహకారంతో నిర్మించిన బస్షెల్టర్, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం బూర్గంపహాడ్ లో మూడు సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామాల్లో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చి గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం గురుకుల బాలికల రెసిడెన్షియల్ కళాశాల, వసతి గృహాన్ని ఎమ్మెల్యే పాయం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులు ఎమ్మెల్యేకు నిర్ణీత సమయంలో అల్పాహారం, భోజనం పెట్టడంలేదని చెప్పడంతో పాటు ఫ్యాన్లు తిరగడంలేదని, భోజనశాల వద్ద అపరిశుభ్రంగా ఉంటుందని చెప్పగా వార్డెన్ను పిలిచి విద్యార్థులకు మెనూ ప్రకారం నిర్ణీత సమయంలో అల్పాహారం, భోజనం అందించాలని ఆదేశించి మరోసారి ఇలా జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల, హాస్టల్ పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే గోడలు శిథిల మవడంతో ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీరాజ్ డీఈ పొదెం వెంకటేశ్వర్లు, ఏఈ చారి, ఎంపీవో సునీల్ శర్మ, ఐకేపీ ఏపీఎం, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, ఇంగువ రమేష్, భజన ప్రసాద్, సతీష్, కాంగ్రెస్ నాయకులు చల్లా వెంకట నారాయణ, మందా నాగరాజు, జక్కం బలరామ్, చక్రవర్తి, మహిళా నాయకురాలు బర్ల నాగమణి, వెంకటరమణ, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 21 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 63 లక్షల మంది స్వయం సహాయక సంఘ మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలనే లక్ష్యంతో మహిళా శక్తి పథకాన్ని తీసుకువచ్చిందని ఈ పథకంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు అన్నారు. శనివారం మండల పర్యటనకు వచ్చిన ఆయన ఐకేపీ కార్యాలయంలో మహిళా శక్తి కుట్టు కేంద్రంలో టైలరింగ్ హబ్ (బల్క్ కటింగ్ మిషన్), గుండీలు కుట్టే మిషన్, కాజాలు కుట్టే మిషన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, ఎన్నికల హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను 100.శాతం అమలు చేస్తున్నామన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన టైలరింగ్ హబ్బు మహిళా టైలర్లు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. తొలుత ఎమ్మెల్యే పాయంను మహిళా సమాఖ్య బాధ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు వరికూటి మమత, కోశాధికారి ధనలక్ష్మి, ఏపీఎం నాగార్జున, తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్ శర్మ, గ్రామసంఘ సహాయకులు, స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఖాతాల సంఘం ప్రారంభ సమావేశం



నల్గొండటౌన్, సెప్టెంబర్ 21(జనంసాక్షి) ప్రభుత్వ ఖాతాల సంఘం తొలి సమావేశం, శాసనమండలి కమిటీ సమావేశ మందిరములో జరిగినది. పి ఏ సి కమిటీ ఛైర్మన్ శ్రీ అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కమిటీ సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాష్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యన్నం శ్రీనివాస రెడ్డి, రామారావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్ బలాల, కూనంనేని సాంబశివరావు, టి జీవన్ రెడ్డి, టి భాను ప్రసాద్ రావు, యల్ రమణ, సత్యవతి రాథోడ్, అకౌంటెంట్ జనరల్ శ్రీమతి పి. మాధవి, శాసన మండలి కార్యదర్శి డా. వి. నరసింహాచార్యులు హాజరైనారు. ముందుగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ కు సభ్యులకు పుష్ప గుచ్చం ఇచ్చి అసెంబ్లీ స్పీకర్, కౌన్సిల్ ఛైర్మన, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, లెజిస్లేటివ్ సెక్రటరీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన పి ఏ సి ఛైర్మన్ మాట్లాడుతూ, శాసన పరిషత్ ఛైర్మన్ కు, శాసన సభ స్పీకర్ కు, శాసన వ్యవహారాల శాఖా మంత్రి కు, కమిటీ సభ్యులకు, ఇతర ఉన్నతాధికారులకు స్వాగతం పలుకుతున్నాను అని తెలిపారు. అదేవిధంగా ఛైర్మన్ ప్రసంగిస్తూ, శత వసంతాలు పూర్తి చేసుకున్న ఈ ప్రభుత్వ ఖాతాల సంఘానికి నన్ను ఛైర్మన్గా నియమించడం గర్వంగా భావిస్తున్నాను. గతంలో ఎంతో మంది ప్రముఖులు, మేధావులు ఈ కమిటీకి ఛైర్మన్గా గా సేవలు అందించారని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత గల ప్రభుత్వ లెక్కల కమిటీ (2024-25) కు ఛైర్మన్ గా నన్ను నియమించినందుకు చాలా సంతోషము మరియు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. పార్టీలకు అతీతంగా, నిష్పక్షపాతంగా పనిచేసి కమిటీ తన కర్తవ్యాలను నెరవేర్చుటలో మరియు లక్ష్యాలను సాధించుటలో మనమందరం సమిష్టిగా కృషి చేయవలసి ఉన్నదని తెలిపారు. వివిధ పద్దుల కింద ప్రభుత్వ వ్యయం కొరకు మంజూరు చేసిన నిధులను సక్రమంగా వెచ్చించారా లేదా అధిక వ్యయం చేసారా, అధిక వ్యయం చేసినచో అందుకు దారితీసిన పరిస్థితులు మొదలగు విషయాలను కమిటీ పరిశీలించ వలసి ఉన్నదని తెలిపారు. ప్రజలు వివిధ రూపాలలో ప్రభుత్వానికి జమ చేసిన మొత్తంను రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి సక్రమంగా వెచ్చించారా లేదా అని అనునిత్యం ప్రభుత్వ ఖాతాలపై ఆడిట్ చేస్తూ, ప్రభుత్వ దుభారా కట్టడికి తీసుకోవలసిన పొదుపు చర్యలను తెలిపి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటును అందిచవలసి ఉన్నదని పేర్కొన్నారు. వివిధ పథకాల అమలులో క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి సంక్షేమ పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయుటలో కమిటీ తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా తెలపాలి అని పేర్కొన్నారు. సి అండ్ ఏ జి వారు వివిధ నివేదికలలో శాఖల వారీగా లేదా సంవత్సరాల వారీగా పేర్కొన్న ఆడిట్ పేరాలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై కమిటీ సమావేశంలో చర్చించి కమిటీ సభ్యుల అభిప్రాయం ప్రకారంగా తదుపరి కార్యాచరణ రూపొందిచుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా, ఛైర్మన్ ప్రసంగిస్తూ, ప్రభుత్వం వివిధ సందర్భాలలో చేస్తున్న వ్యయం, సి అండ్ ఏ జి ఆడిట్ పేరాల రూపంలో వివిధ హెడ్ ల క్రింద తెలుపగా వాటిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై నివేదికను కోరటం ద్వారా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కార్యనిర్వహణ శాఖ ఎల్లప్పుడూ శాసన శాఖకు బాధ్యత వహించాలి అనే సూత్రాన్ని నిజం చేస్తూ మరియు ఇరు వ్యవస్థల మధ్య నిరోధ సమతుల్యం (చెక్స్ అండ్ బాలన్స్ థియరీ)ని చక్కగా పాటించడం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ముఖ్య లక్షణం అని తెలియజేశారు. శాసన పరిషత్తు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, పి ఏ సి కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అత్యంత ప్రాధాన్యత గల కమిటీ. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పి ఏ సి కమిటీ ఛైర్మన్ కి మరియు సభ్యులందరికి సముచిత ప్రాముఖ్యత ఉన్నదని మరియ నిధులను ఖర్చు చేయడంలో జరుగుతున్న జాప్యం, నిరుపయోగమైన ఖర్చులపై సంబంధిత శాఖాధికారులను ప్రశ్నించి, వివరణ కోరే అధికారం కమిటీకి ఉన్నదని తెలియజేస్తూ, పి ఏ సి కమిటీ సభ్యులందరు ప్రతి కమిటీ సమావేశానికి తప్పకుండా హాజరై తమ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు.

అప్రాప్రియేషన్ అకౌంట్స్ మరియు ఆడిట్ రిపోర్టులను పరిశీలించే విషయంలో అకౌంటెంట్ జనరల్ కమిటీకి అవసరమైన గైడెన్స్ ఇస్తూ, పూర్తి సహాయ, సహకారాలను అందిస్తారని తెలియజేశారు. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, పి ఏ సి కమిటీ చైర్మన్ గా ఎన్నికైన అరికెపూడి గాంధీ కు, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్లు, అనుభవజ్ఞులు కమిటీలో ఉన్నరని పేర్కొంటూ, అన్ని కమిటీల మాదిరిగా కాకుండా పి ఏ సి బాధ్యతలు భిన్నంగా ఉంటాయని, శాసనసభ ఆమోదం పొందిన కేటాయింపులలో ప్రతి శాఖ ఎంత ఖర్చు పెడుతుందనే విషయాన్ని కమిటీ పరిశీలిస్తుందని పేర్కొన్నారు. ఈ కమిటీ అన్ని ప్రభుత్వ శాఖలపై సమీక్షను నిర్వహించవచ్చును అని తెలిపారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, నిధులను ఖర్చు చేయడంలో జరిగే అవకతవకలు మరియు లోపాలను ఎత్తిచూపుతూ, ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడాల్సిందిగా సభ్యులందరిని కోరారు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మొదటగా కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిఏసి మినీ అసెంబ్లీ లాంటిదని, ఉభయ సభలు సంవత్సరమంతా సమావేశాలు నిర్వహించలేవు కావున శాసనసభ కమిటీలు నిరంతరం క్రియాశీలకంగా ఉంటాయని, అందుకే ప్రజాస్వామ్యంలో కమిటీ వ్యవస్థను సూక్ష్మ శాసన వ్యవస్థగా అభివర్ణిస్తారని తెలిపారు. శాసనసభ నియమావళి ప్రకారమే ప్రతిపక్ష సభ్యుడిని పి ఏ సి ఛైర్మన్ గా నియమించడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం లోని అన్ని శాఖలకు కెటాయించిన బడ్జెట్ ను నియమాలకు అనుగుణంగా వ్యయం చేశారా లేదా అని కూడా తనిఖీ చేసే అధికారం ఈ ఒక్క కమిటీ మాత్రమే కలిగి ఉన్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కల కమిటీ భారతదేశంలో మొదటిసారిగా 1919లో మాంటేగ్ చేమ్స్ ఫర్డ్ సంస్కరణల సిఫారసుల మేరకు 1921లో ప్రారంభించడం జరిగినదని తెలియజేశారు. ఆ ఆడిట్ పేరాలను పబ్లిక్ అకౌంట్స్ కమిటీ టేకప్ చేసి, సంబంధిత శాఖాధికారుల వివరణ తీసుకున్న తరువాత, దానితో తృప్తిచెందినట్లయితే ఆయా పేరాలను డ్రాప్ చేయడం గాని, లేదా వాటిపై తదుపరి చర్యలకు సిఫారసు చేసి, కమిటీ తన నివేదికను ఉభయ సభల ముందుంచడం జరుగుతుంది. తదనంతరం ఆ సిఫారసులను ఆయా శాఖలకు పంపి వాటిపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్స్ ను సమర్పించవలసిందిగా ఆదేశించడం జరుగుతుందని తెలియజేశారు. భారత రాజ్యాంగంలోని 151(2) అధికరణం క్రింద సభాసమక్షంలో ఉంచిన లెక్కలు లేదా విషయాలు లేదా ఖాతాలను నిర్దేశించిన విధంగా వ్యయం చేసారా లేదా అనే విషయాన్ని ఈ కమిటీ పరిశీలిస్తుందని తెలిపారు. అకౌంటెంట్ జనరల్ పి. మాధవి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలకు సంబంధిచిన ఎన్నో ఆడిట్ పేరాలు ఇంకా అపరిష్కృతంగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా కమిటీ సమర్ధవంతంగా పనిచేయుటకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. శాసన మండలి కార్యదర్శి డా. వి. నరసింహాచార్యులు మాట్లాడుతూ, ఈ ప్రారంభ సమావేశానికి విచ్చేసిన పెద్దలందరికీ, కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులకు, అకౌంటెంట్ జనరల్ మరియు ఇతర ఉన్నతాధికారులకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

# సుప్రీంతీర్పుతో వీఐ షేర్లలో భూకంపం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** దేశీయంగా టెలికాం మార్కెట్లో ఒక వెలుగువెలిగిన సంస్థలు ఐడియా, వొడఫోన్. అయితే అంబానీ రాకతో ఇవి అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నాయి. ఆ తర్వాత రెండు సంస్థలు కలిసి పనిచేయాలని నిర్ణయించినప్పటికీ అంబానీ దెబ్బకు భారీ నష్టాలతో సతమతమౌతున్నాయి. చాలా కాలం పోరాడిన తర్వాత ఇప్పుడు మెల్లగా కంపెనీ పరిస్థితులు కుదుటపడటం మ్నొదలుపెట్టాయి. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వొడాఫోన్ ఐడియా షేర్ల ధరలు భారీగా పతనమయ్యాయి. శుక్రవారం కంపెనీ షేర్లు రూ.10 దిగువన 52 వారాల కనిష్ఠ ధర రూ.9.79కి చేరాయి. అయితే కొద్ది సేపటికే రికవర్ అయిన టెలికాం స్టాక్ చివరికి 1 శాతం పెరుగుదలతో రూ.10.48 వద్ద స్థిరపడింది. సుప్రీం కోర్టు నిర్ణయం తర్వాత బ్రోకరేజ్ సంస్థ నువామా మాత్రమే వొడాఫోన్ ఐడియా షేర్లపై బుల్లిష్ వ్యూ ప్రకటించింది. కంపెనీ వ్యవహారంలో సర్దుబాటు చేసిన స్థూల ఆదాయం(ఏజీఆర్)లో ఆరోపించిన లోపాలను




సరిదిద్దాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌లను సుప్రీంకోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. నష్టాల్లో కొనసాగుతున్న టెలికాం దిగ్గజానికి ప్రభుత్వ మద్దతు ఉందని బ్రోకరేజ్ సంస్థ తన నోట్స్‌లో పేర్కొంది. వొడాఫోన్ ఐడియా తన బ్యాడ్ ఫేజ్‌ను వదిలిపెట్టిందని బ్రోకరేజ్ హౌస్ అభిప్రాయపడింది. మీడియం నుంచి లాంగ్ టర్మ్‌లో రూ.15 స్థాయికి చేరుకోవచ్చని బ్రోకరేజ్ వెల్లడించింది.

ఈ బ్రోకరేజ్ నోమురా ఇండియా గతంలో కంపెనీ షేర్లకు అందించిన 'న్యూట్రల్' రేటింగ్‌కి వ్యతిరేకంగా స్టాక్‌పై బై రేటింగ్ అందించింది. రానున్న కాలంలో కంపెనీ షేర్ల ధరలు రూ.15 స్థాయికి చేరుకోవచ్చని టార్గెట్ ధరను ప్రకటించింది. సుప్రీం కోర్టు తీర్పును పరిశీలిస్తే.. ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్.క్యూరేటివ్ పిటిషన్లను ఓపెన్ కోర్టులో విచారణకు లిస్టింగ్ చేయాలంటూ టెలికాం కంపెనీల విజ్ఞప్తిని కూడా గవాయ్ ధర్మాసనం తోసిపుచ్చింది. క్యురేటివ్ పిటిషన్ అనేది సుప్రీంకోర్టులో చివరి ప్రయత్నం ఆ తర్వాత ఈ కోర్టును ఆశ్రయించడానికి చట్టపరమైన మార్గం లేదు. క్యూరేటివ్ పిటిషన్ వోడాఫోన్ ఐడియా దాఖలు చేసిన ఏజీఆర్ బకాయిలపై 2019 తీర్పును పునఃపరిశీలించాలని కోరింది. వొడాఫోన్ ఐడియా ఇంతకుముందు రూ.70,300 కోట్ల ఏజీఆర్ బాధ్యతను నివేదించింది. కంపెనీ అంచనా ప్రకారం ఏజీఆర్ చెల్లింపుల బాధ్యత 50 శాతం తక్కువగా రూ.35,400 కోట్లుగా ఉంది.




## జీవిత కాల గరిష్టానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు

**ముంబయి, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వల్లో మరో జీవిత కాల గరిష్ట రికార్డు నమోదైంది. ఈ నెల 13వ తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వు నిల్వలు 223 మిలియన్ డాలర్లు వృద్ధి చెంది 689.46 బిలియన్ డాలర్లకు దూసుకెళ్లిందని ఆర్బీఐ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. కానీ, ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్సీఏస్) మాత్రం 515 మిలియన్ డాలర్లు తగ్గిపోయి 603.63 బిలియన్ డాలర్లతో సరి పెట్టుకున్నాయి. బంగారం రిజర్వ్ నిల్వలు 899 మిలియన్ డాలర్లు వృద్ధి చెంది 62.8 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడ్డాయి. మరోవైపు స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్డీఆర్ఎస్) 53 మిలియన్ డాలర్లు క్షీణించి 18.42 బిలియన్ డాలర్లకు చేరాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 108 మిలియన్ డాలర్లు పడిపోయి 4.52 బిలియన్ డాలర్లకు చేరాయి.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹512 | ₹61 |
| వరంగల్ | ₹512 | ₹61 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్

| | |
|---|---|
| ₹75,110 (24 క్యారెట్లు) | ₹68,850 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹68,850 (22 క్యారెట్లు) | ₹75,110 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్ ₹97,500

# కుబేరులనే వణికిస్తున్న గోల్డ్ రేటు




**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** యూఎస్ ఫెడరల్ రిజర్వు తన వడ్డీ రేట్లను తగ్గించిన నాటి నుంచి అనూహ్యంగా పసిడి ధరలు ధనవంతులకు సైతం దూరమవుతున్నాయి. ఇప్పటి వరకు సామాన్య మధ్యతరగతి పెరుగుతున్న రేట్లతో ఆందోళన చెందగా, ఇది ధనికులకు సైతం అందని ద్రాక్షగా మారుతోంది. దీంతో దీపావళి, దసరా కోసం వారాంతంలో షాపింగ్ చేయాలనుకున్న ప్రజలు వాటిని విరమించుకుంటున్నారు. 22 క్యారెట్ల గోల్డ్ రేటు నిన్నటితో పోల్చితే ఏకంగా 100 గ్రాములకు రూ.7,500 పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని వినిధ నగరాల్లో నేడు పెరిగిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.6960, ముంబైలో రూ.6960, ఢిల్లీలో రూ.6975, కలకత్తాలో రూ.6960, బెంగళూరులో రూ.6960, కేరళలో రూ.6960, వడోదరలో రూ.6965, మంగళూరులో రూ.6960, నాశిక్ లో రూ.6963, అయోధ్యలో రూ.6975, బళ్లారిలో రూ.6960, గురుగ్రాములో రూ.6975, నోయిడాలో రూ.6975 వద్ద కొనసాగుతున్నాయి. %+శీశ్రీస ఙ్వ%: శుక్రవారం శపించిన లక్ష్మీదేవి.. ఏకంగా రూ.6,600 పెరిగిన గోల్డ్ రేట్లు, ఏపీ తెలంగాణ రేట్లివే.. ఇదే క్రమంలో దేశంలో నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు 24 క్యారెట్ల పసిడి ధర ఏకంగా రూ.8,200 భారీ పెరుగుదల నమోదైంది. దీంతో వివిధ ప్రముఖ నగరాల్లో నేడు పెరిగిన రిటైల్ విక్రయ ధరలను చూస్తే... గ్రాముకు చెన్నైలో రూ.7593, ముంబైలో రూ.7593, ఢిల్లీలో రూ.7608, కలకత్తాలో రూ.7593, బెంగళూరులో రూ.7593, కేరళలో రూ.7593, వడోదరలో రూ.7598, మంగళూరులో రూ.7593, నాశిక్ లో రూ.7598, అయోధ్యలో రూ.7608, బళ్లారిలో రూ.7593, గురుగ్రాములో రూ.7608, నోయిడాలో రూ.7608గా ఉన్నాయి.

ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6960గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7593 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.500 పెరిగి రూ.98,000 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి.

ప్రస్తుతం ఆర్థిక ఆరోగ్యం, స్థిరత్వాన్ని కొనసాగించే క్రమంలో.. గ్లోబల్ సెంట్రల్ బ్యాంకుల పసిడి కొనుగోళ్లు ప్రస్తుత ధరల పెరుగుదలకు కీలక కారణం కావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పసిడి డిమాండ్ పెరగడం, ముఖ్యంగా ఆర్థిక అస్థిరతలు లేదా మునుపటి కంటే ఎక్కువ రిస్క్ ఉన్న సమయంలో ధరలను ప్రభావితం చేస్తుంది. కేంద్ర బ్యాంకులు తమ ఆర్థిక విధానాలను సానుకూలంగా మార్చినప్పుడు, గోల్డ్ హోల్డింగ్స్ ఎక్కువగా ఉండటాన్ని భద్రతగా భావించి, భారీగా కొత్త నిల్వలు పెంచుతుంటాయి. ఇది పరోక్షంగా మార్కెట్లలో ధరల పెరుగుదలకు దారితీస్తుంటాయి.

## ఇన్వెస్టర్లకు ఎల్ఐసీ శుభవార్త

ప్రస్తుతం మార్కెట్లలో పెట్టుబడి ట్రెండ్ లను పరిశీలిస్తే.. గడచిన కొన్ని త్రైమాసికాలుగా దేశంలో ప్రజలు తమ డబ్బును బ్యాంకుల్లో డిపాజిట్లుగా ఉండటం కంటే స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చెయటం ఉత్తమంగా భావిస్తున్నారు. ఈ క్రమంలో చాలా మంది నేరుగా పెట్టుబడుల కంటే మ్యూచువల్ ఫండ్లను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో చిన్న ఇన్వెస్టర్లను సైతం భాగస్వాములుగా చేసుకునేందుకు మ్యూచువల్ ఫండ్ సంస్థలు కొత్త ఆలోచనలతో ముందుకు వస్తున్నారు. ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులను ఆకర్షించడానికి కనీస రోజువారీ ఎస్ఐపీ పెట్టుబడి పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.300ను రూ.100కి తగ్గించడాన్ని పరిశీలిస్తోంది. ఇదే క్రమంలో నెలవారీ కనీస ఎస్ఐపీ పెట్టుబడి మ్నొత్తాన్ని రూ.1,000 నుంచి రూ.200కి తగ్గించే ప్రణాళికలు ఉన్నాయి. వాస్తవానికి మైక్రో ఎస్ఐపీ ఇటీవల మార్కెట్లలో భారీగా గుర్తింపును పొందుతున్న సంగతి తెలిసిందే. దేశంలో ప్రతి చిన్న పెట్టుబడిదారుడికి సైతం మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులకు ప్రాప్యతను మెరుగుపరచడం లక్ష్యంగా తాజా మార్పులు వస్తున్నాయి. రానున్న మూడేళ్లలో కనీస సిప్ మ్నొత్తాన్ని తగ్గించటం వల్ల ఎక్కువ సంఖ్యలో భాగస్వాములుగా మారుతారని అంచనా వేయబడుతోంది.

దీనిపై ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో ఆర్కే ఝా మాట్లాడుతూ ఏఎంసీ రిజిస్ట్రార్ కేఫిన్‌టెక్ సర్వీస్‌తో కలిసి పనిచేస్తోందన్నారు. అలాగే కనీస రోజువారీ, నెలవారీ ఎస్ఐపీ పరిమితిని రూ.100, రూ.200కి తగ్గించడానికి వచ్చే నెల ప్రారంభంలో అనుబంధాన్ని దాఖలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ దశ ఈక్విటీ మార్కెట్ బూమ్ నుంచి ప్రయోజనం పొందని సమాజంలోని వర్గాలను చేరుకోవడానికి ఫండ్ హౌస్‌కి సహాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఫండ్ హౌస్ నిర్వహణలో ఉన్న ఆస్తులను ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.35,000 కోట్ల నుంచి రూ.65,000 కోట్లకు,2026 చివరి నాటికి రూ.లక్ష కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.




## బాలికపై అత్యాచారం

- అరెస్ట్ చేసి జువైనల్ హోమ్‌కు తరలింపు

**విశాఖపట్టణం, సెప్టెంబర్21 (జనంసాక్షి) :** మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాజాగా భీమిలిలో కూడా ఇలాంటి ఘటనే వెలుగు చూసింది. పట్టణానికి చెందిన ఓ బాలుడు గత కొన్ని రోజులుగా ప్రేమ పేరుతో బాలిక వెంటపడ్డాడు. ఆమె తిరస్కరించినప్పటికీ రోజూ వెంటపడేవారు. అయితే ఇదే క్రమంలో బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండడాన్ని గమనించిన నిందితుడు.. ఆమెపై దారుణానికి ఒడికట్టాడు. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో బలవంతంగా ప్రవేశించి ఆమెపై అత్యాచారం చేశాడు. అనంతరం అక్కడ్నుంచి పరారయ్యాడు. తల్లి పని నుంచి ఇంటి వచ్చిన తర్వాత బాలిక విషయాన్ని ఆమెకు తెలియజేసింది. దీంతో బాధితులు భీమిలి పోలీసులను ఆశ్రయించారు. ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం అతణ్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అయితే నిందితుడు మైనర్ కావడంతో జువైనల్ హోమ్‌కి తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇటీవల ఏలూరు జిల్లాలో హాస్టల్ విద్యార్థినిలపై వార్డెన్ అత్యాచారం చేసిన ఘటన సైతం సంచలనం సృష్టించింది. ఏలూరులోని ఓ ఆశ్రమ పాఠశాల వసతి గృహం వార్డెన్ బొమ్మిరెడ్డిపల్లి శశికుమార్(56) ఫొటోగ్రఫీ పేరుతో ఈనెల 15న ఇద్దరు 8వ తరగతి విద్యార్థినిలను కారులో తీసుకెళ్లాడు. బాపట్ల తీసుకువెళ్లి అక్కడ అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక జరిగిన సంఘటనను తల్లిదండ్రులకు, తోటి విద్యార్థులకు చెప్పడంతో ఏలూరు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన శశికుమార్, అతని భార్య ఫణిశ్రీ, కేర్ టేకర్ లావణ్యలను అరెస్టు చేసినట్లు ఏలూరు జిల్లా ఎస్పీ కిషోర్ చెప్పారు. ఇలాంటి ఘటనలు ప్రతి రోజూ వెలుగు చూస్తుండడంతో మహిళలకు రక్షణ ఉందా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

# లడ్డూ వ్యవహారంలో దోషులను వదిలేది లేదు

- ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి తీరుతాం
- లోతుగా విచారణ జరగాల్సిన అవసరం ఉంది
- అన్ని దేవాలయాల్లో పరీక్షలు, సంప్రోక్షణ కార్యక్రమాలు
- ఆరోపణలు వస్తే ఎదురుదాడితో జగన్ విమర్శలు
- మండిపడ్డ సిఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి, సెప్టెంబర్21 (జనంసాక్షి) :** తిరుమల లడ్డూ వ్యవహారంలో దోషులను వదిలేది లేదని, ఎంతటి వారైనా కఠినంగా చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి తీవ్రంగా స్పందించారు. తిరుమల లడ్డూ విషయంలో జగన్ చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. ఇది చాలా సున్నితమైన అంశం అని, దీనిపై లోతుగా విచారణ జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రోజూ మూడుసార్లు పరీక్షలు చేశామని ఎవరిని మభ్యపెడుతున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ ఏడు కొండలను.. రెండు కొండలు అన్నాడని.. అప్పుడు పోరాడామని సీఎం చెప్పారు. అమరావతిలో రూ. 250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదామని భావిస్తే.. దానిని కుదించారన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో పరీక్షలు, సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడతామని సీఎం చెప్పారు.జగన్ పాలనలో దేవుళ్ల విగ్రహాలను ధ్వంసం చేసే ఎన్నో దుస్సాహాలు చేశారని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. తిరుమల వెంకన్న స్వామితో ఎవరూ ఆటలాడకూడదన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలు అన్నింటిలో తనిఖీలు చేపిస్తున్నామని సీఎం చెప్పారు. కిలో 600 రూపాయలు పైన అమ్మే నెయ్యి 320 రూపాయలకే ఎలా లభించిందని సీఎం ప్రశ్నించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో వ్యవస్థలన్నిటిని సర్వనాశనం చేశారంటూ జగన్‌పై సీఎం చంద్రబాబు ఫైర్ అయ్యారు. తిరుమల పవిత్రతను కాపాడే అంశంపై వేద పండితులు, మఠాధిపతులతో చర్చలు జరుపుతామన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయని సీఎం చంద్రబాబు విమర్శించారు. రామతీర్థంలో రాములవారి విగ్రహ తల తొలిగిస్తే దిక్కులేకుండా పోయిందన్నారు. నిందితులపై కనీసం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇలా ఒక్కటని కాదు.. నాటి ప్రభుత్వం చెయ్యని తప్పులేదని సీఎం అన్నారు. నాడు ప్రజల సెంటిమెంట్స్‌తో ఆడుకున్నారని.. ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వలేదని విమర్శించారు. పోలవరం, అమరావతి నాశనం చేసి.. వాటిపైనా ఎదురుదాడి చేసి తప్పుడు ప్రచారం చేశారని జగన్ పాలనా తీరును సీఎం చంద్రబాబు తూర్పారబట్టారు. జగన్ తన సొంత బాబాయి హత్య విషయంలో ఎలా బుకాయించారో.. నేడు ప్రకాశం బ్యారేజీలో బోట్ల విషయంలోనూ అలాగే మాట్లాడుతున్నారని విమర్శించారు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్‌తో పోల్చానని సీఎం చంద్రబాబు చెప్పారు. తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో ఎన్‌డీడీబీ రిపోర్ట్ ఇస్తే దానిపై సమాధానం చెప్పకుండా బుకాయించే వాళ్లను ఏమనాలని ప్రశ్నించారు. రూ. 320 కే కిలో ఆవు నెయ్యి ఎలా వస్తుందని సీఎం ప్రశ్నించారు. శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలో రివర్స్ టెండర్లు ఏంటని ప్రశ్నించారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి కదా అని అన్నారు. తప్పు చేసింది కాక.. ఇది డైవర్షన్ పాలిటిక్స్ అని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారంటూ జగన్ తీరుపై సీఎం చంద్రబాబు ఫైర్ అయ్యారు. ప్రభుత్వం మారిన వెంటనే తిరుమలను ప్రక్షాళన చేయమని కొత్త ఈవోకు చెప్పానన్నారు. ఆయన అనేక చర్యలు తీసుకున్నారని సీఎం చెప్పారు. లడ్డూ నాణ్యతను పెంచారన్నారు. పలు కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారన్నారు. లడ్డూ నాణ్యత కోసం నందిని నుంచి నెయ్యి కొనుగోలు చేశారన్నారు. ఈవో టీటీడీనీ ప్రక్షాళన చేశారు కానీ.. ఇవన్నీ బయటకు వచ్చి చెప్పలేదన్నారు. ఇప్పుడు ఆ ఏడు కొండలవాడే తనతో లడ్డూ వ్యవహారంపై మాట్లాడించారేమో అని సీఎం అన్నారు. ఆ దేవుడే తన నోటి నుంచి నిజాలు చెప్పించాడేమోనని అన్నారు.'ఆ దేవుడే నా నోటి నుంచి నిజాలు చెప్పించాడు. మనం నిమిత్తమాత్రులం మాత్రమే. దేవుడే అన్నీ చేయిస్తాడు. టీటీడీ విషయంలో నెక్ట్స్ ఏం చేయాలి? ఎలా చేయాలి? అనేది చర్చిస్తున్నాం. జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చించి సంప్రోక్షణ ఎలా ఉండాలో నిర్ణయిస్తాం. ఇప్పటికే ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నాం.' అని సీఎం చంద్రబాబు చెప్పారు. సుబ్బారెడ్డికి జగన్ ఎలా సర్టిఫికెట్ ఇస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. తిరుమలలో ఏం సంప్రదాయాలను వీళ్లు పాటించారని నిలదీశారు. తిరుమల సెట్‌ను ఇంట్లో వేసుకున్నవారిని ఏమనాలని నిలదీశారు. కేరళ గురువాయూర్ టెంపుల్‌లో చొక్కా విప్పి వెళ్లాలని.. అది సంప్రదాయం అని.. అందరూ పాటించాలన్నారు. ప్రతి మతానికి కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయన్న సీఎం.. వాటిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. శ్రీవారి లడ్డూ కంటే బాగా చేయాలని చాలా మంది ప్రయత్నం చేశారని.. కానీ సాధ్యం కాలేదన్నారు. 1817 నుంచి శ్రీవారి లడ్డూ అక్కడ తయారవుతోందన్నారు. అయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డూ తయారు చేయాలని చూశారని.. కానీ సాధ్యం కాలేదన్నారు. తాను ఏ పని చేసినా

మనసులో వెంకటేశ్వర స్వామిని స్మరించుకున్నాకే పని మొదలు పెడతానని సీఎం చంద్రబాబు చెప్పారు. తమ ఇంటి ఇలవేల్పు వెంకటేశ్వర స్వామి అని అన్నారు. తన చిన్నతనంలో తన ఇంటి దగ్గర నుంచి చూస్తే తిరుమల కొండ కనిపించేదని చెప్పారు. అందుకే తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

## లడ్డూ వార్త తెలియగానే భక్తుడిగా తల్లడిల్లి పోయా

- నేరస్థులను కఠినంగా శిక్షించాల్సిందే
- సిఎం చంద్రబాబును కోరిన నటుడు మోహన్ బాబు



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వుని కలుపుతున్నారని వార్తలు తెలియగానే ఒక భక్తుడిగా తల్లడిల్లిపోయానని సీనియర్ నటుడు మోహన్‌బాబు అన్నారు. ఆ స్వామి దగ్గర ఇలా జరగడం ఘోరం, పాపమని, ఇదేగాని నిజమైతే నేరస్థులను శిక్షించాలని ఏపీ సీఎం చంద్రబాబును కోరారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రపంచ వ్యాప్తంగా ప్రతి హిందువు పూజించే కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి. ఆ దైవానికి నిత్యం సమర్పించే లడ్డూలలో కలిపే ఆవు నెయ్యిలో దాదాపు 3 నెలల క్రితం వరకు ఇతర జంతువుల కొవ్వుని కలుపు తున్నారని తెలియగానే ఒక భక్తుడిగా తల్లడిల్లిపోయాను. తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. నిత్యం 'మోహన్‌బాబు విశ్వవిద్యాలయం' నుంచి కనిపించే తిరుమల క్షేత్రాన్ని చూసి నాతో పాటు వేల మంది ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, భక్తిపూర్వకంగా నమస్కరించుకుంటూ ఉంటాం. ఆ స్వామి దగ్గర ఇలా జరగడం ఘోరం, పాపం, ఘోరాతి ఘోరం, నికృష్టం, అతినీచం, హేయం, అరాచకం. ఇదే నిజమైతే నేరస్థులను శిక్షించాలని నా ఆత్మీయుడు, నా మిత్రుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని హృదయపూర్వకంగా కోరుకుంటూ... ఈ కలియుగ దైవం శ్రీనివాసుని ఆశీస్సులు నా మిత్రుడు అందుకుని నూరేళ్ళు చల్లగా ఉండాలని కోరుకుంటున్నాను'ఇక మోహన్‌బాబు సినిమాల విషయానికొస్తే, తనయుడు మంచు విష్ణుతో కలిసి 'కన్నప్ప'లో నటిస్తున్నారు.

## ఆ బ్యూటీఫుల్ గవర్నర్‌కు 13 ఏళ్ల జైలుశిక్ష

**బీజింగ్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** చైనాలో ఓ మహిళా ఆఫీసర్‌కు 13 ఏళ్ల జైలుశిక్ష పడింది. ప్రవర్తన సరిగా లేదని ఆమెకు సుమారు కోటిన్నర ఫైన్ కూడా వేశారు. చూడటానికి అందంగా కనిపించే జాంగ్ యాంగ్ అనే మహిళ.. గుజావ్ ప్రావిన్సులో సీపీసీ పార్టీ గవర్నర్‌గా, డిప్యూటీ సెక్రటరీగా చేసింది. ఆమెకు బ్యూటీఫుల్ గవర్నర్ అన్న నిక్‌నేమ్ ఉన్నది. అయితే ఆమె తన చూపుల వలతో అనేక మందిని బుట్టలో వేసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. పదవిలో తనకన్నా చిన్నవారైన 58 మంది మగ ఆఫీసర్లతో ఆమె లైంగిక సంబంధం పెట్టుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వారి వద్ద నుంచి ఆమె సుమారు 60 మిలియన్ల యువాన్లు లంచంగా తీసుకున్నట్లు కూడా అభియోగం



నమోదు అయ్యింది. 22 ఏళ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీలో చేరిన జాంగ్‌కు ఇప్పుడు 52 ఏళ్లు. జాతీయ పీపుల్స్ కాంగ్రెస్ పార్టీలో ఆమె ప్రస్తుతం డిప్యూటీ ర్యాంక్‌లో ఉన్నది. రైతులకు సాయం చేసేందుకు ఫ్రూట్ అండ్ అగ్రికల్చర్ అసోసియేషన్‌ను ఆమె ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పెట్టుబడులు, అభివృద్ధి పేరుతో ఆమె మోసాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. వ్యక్తిగత సంబంధాలు పెట్టుకోని కంపెనీలను ఆమె పట్టించుకునేది కాదు అని ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. క్రమశిక్షణా, చట్టపరమైన ఉల్లంఘనలకు జాంగ్ పాల్పడినట్లు గుజావ్ ప్రావిన్షియల్ కమిటీ తన తీర్పులో పేర్కొన్నది. 58 మంది మగ సిబ్బందితో ఆమె అఫైర్ పెట్టుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆమె ఇచ్చిన ఆఫర్లను స్వీకరించిన వారు ఆమెకు లవర్లుగా ఉండిపోయారు. కొందరు ఆమెకు భయపడి .. ఆమెకు లొంగిపోయారు. ఓవర్‌టైం వర్క్, బిజినెస్ ట్రిప్ పేర్లతో ఆమె తన లవర్స్‌తో సమయం గడిపేదని తేలింది. ఏప్రిల్ 2023లో ఆమెను అరెస్టు చేశారు. సెప్టెంబర్‌లో పదవి నుంచి తొలగించారు. సీపీసీ నుంచి ఆమెను వెలివేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 22 సెప్టెంబర్ 2024 తెలంగాణ

## టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సన్మానించిన గౌడ నాయకులు

### సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురామ్ గౌడ్..



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 09 (జనంసాక్షి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియామిస్తూ... ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉత్తర్వులను జారీ చేయడం పట్ల సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురామ్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలక రాజకీయాల్లోకి ప్రవేశించి రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా, టిపిసిసి అధికార ప్రతినిధిగా, ప్రధాన కార్యదర్శిగా, టిపిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సేవలను గుర్తించి అధిష్టానం టిపిసిసి అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియమించడంతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహం వెల్లువిరుస్తోందని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ నియామకం జరిపిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, సిఎం రేవంత్ రెడ్డి లకు సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురామ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టిపిసిసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను శాలువ, పూల బొకెలతో కరీంనగర్ ఉమ్మడి జిల్లా గౌడ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరశురాం గౌడ్, వ్యవస్థాపక సభ్యులు సంపునూరి మల్లేశం గౌడ్, సింగం సత్తి గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, కర్బుజా తిరుపతి గౌడ్, కలర్ సత్తన్న గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొమురయ్య గౌడ్, తాళ్లపల్లి లింగాగౌడ్, కరీంనగర్ మండల అధ్యక్షులు బుర్ర గంగయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు ముత్యం శంకరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు

● ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి,సెప్టెంబర్ 21(జనంసాక్షి) :** జిల్లాలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నిర్దేశించిన 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి మండలాల వారీగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో మొత్తం 8569 వ్యాపార యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3791 యూనిట్ల ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాడి పశువులు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్ మొదలగు రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 2156 కుటీర పరిశ్రమలు, 6 ఆహార శుద్ధి కేంద్రాలు, 141 పౌల్ట్రీ యూనిట్లు, 4 పౌల్ట్రీ మదర్ యూనిట్లు, 1484 సోషల్ మొబిలైజేషన్ యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమ్మ క్యాంటీన్లు, మీసేవ కేంద్రాలు, పాడి పశువుల యూనిట్లు మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. మహిళా సంఘాల ఎన్.పి.ఏ 1.5 శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవిందర్ రాథోడ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవికుమార్, డిపిఎం, ఏపిఎం లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ క్లోరినేషన్ చేయించండి

● పూసాల గ్రామ ప్రజల ఆవేదన
● రెండు సంవత్సరాలుగా క్లోరినేషన్ చేయని వాటర్ ట్యాంక్
● అధికారులు స్పందించాలని వినతి



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 21(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని పూసాల వాటర్ ట్యాంక్ మెట్లు విరిగిపోవడంతో గత రెండు సంవత్సరాలుగా వాటర్ ట్యాంక్ శుభ్రం చేయడం లేదని క్లోరినేషన్ కావడంలేదని వెంటనే సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని పూసాల గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. రెండు సంవత్సరాలుగా క్లోరినేషన్ చేయకపోవడంతో అట్టి నీటిని తాగడం వల్ల వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వాటర్ ట్యాంక్ మెట్లు విరిగిపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్న రిపేర్ చేయించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటి కైనా స్పందించి వాటర్ ట్యాంక్ మెట్లు పునర్నిర్మాణం చేసి వాటర్ ట్యాంక్ శుభ్రపరచి ఫ్లోరినేషన్ చేయాలని పూసాల గ్రామస్తులు కోరారు. జిల్లా కలెక్టర్ తో పాటు మున్సి పల్ అధికారులు ,సంబంధిత శాఖ అధికారులు స్పందించాలన్నారు.



## నిరుపేదలకు అన్నదానం

**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** స్వర్గీయ కూర లక్ష్మారెడ్డి స్మాకర్థాం అతని కూమారుడైన కూర నరేందర్‌రెడ్డి దంపతుల కుమారుడు, కుమార్తెల కోరిక మేరకు నిరుపేద మహిళలలకు అన్నదానం చేయాలనే ఉద్దేశ్యంతోని కాలనిలోని సబ్‌స్టేషన్ వద్ద అన్నదానం చేశారు. శనివారం జోన్-3 డివిజన్‌లో పని చేస్తున్న 20మంది పారిశుద్య కార్మికులకు, నిరుపేద మహిళలలకు అన్నదానం చేశారు. నిరుపేదలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు వక్తలు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త సత్యనారాయణరెడ్డి, పిన్నింటి రాంరెడ్డి, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, చల్లా అశోక్ రెడ్డి, ఎం.మహేందర్ రెడ్డి, అనుము రాములు, ఇరికి మహేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

అడిషినల్ జిల్లా స్పెషల్ జడ్జీ టీ శ్రీనివాస్ రావు




**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** విద్యార్థులు చిన్ననాటి నుండి చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అడిషినల్ జిల్లా స్పెషల్ జడ్జీ టీ శ్రీనివాస్ రావు సూచించారు. శనివారం మండల లీగల్ సర్వీస్ ఆథారిటీ ఆధ్వర్యంలో న్యూమారేడుపాక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన ఆయన పాల్గొని మాట్లాడారు. చట్టాలపై అవగాహన పెంచుకోవటం వల్ల చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకోవడానికి ప్రతిరోజు జ్ఞానాన్ని పెంచే పుస్తకాలను చదువాలని సూచించారు. చిన్నారులు ధూమపానం, మద్యపానం, డ్రగ్స్‌లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో ఎక్కడైనా అన్యాయం జరిగితే వెంటనే సంబంధిత శాఖలకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పీ. స్వర్ణ, న్యాయవాది గుడికందుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన బొప్పాపూర్ మార్కెట్ కమిటి చైర్పర్సన్




**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 21, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ మార్కెట్ కమిటి చైర్పర్సన్ గా ఎన్నికైన షేక్ సాబేర బేగం శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ కమిటి చైర్పర్సన్‌గా అవకాశం కల్పించినందుకు, రైతులకు బాధ్యతాయుతంగా పనిచేస్తానని మంత్రి పొన్నంకు సాబేర బేగం తెలిపారు. మార్కెట్ కమిటి అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ఎల్లాప్పుడు అదుబాటులో ఉంటానన్నారు. మంత్రిని కలిసిన వారిలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, మహమ్మద్ షకీల్ ఉన్నారు.

## గత సంవత్సరంతో పోల్చుకుంటే కేవలం 8శాతం మాత్రమే పెరిగిన లాభాల వాటా

● సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహరావు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** గత సంవత్సరంతో పోల్చుకుంటే కేవలం 0.8శాతం మాత్రమే లాభాల వాటా పెరిగిందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహరావు అన్నారు. శనివారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 కృషి భవన్ నందు ఏరియా సెక్రెటరీ కుంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ద్వారా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీసీఐ మెంబర్ నర సింహారావు మాట్లాడుతూ సింగరేణిలో లాభాలు గత సంవత్సరంలో కన్నా రెండింతలు పెరిగినప్పటికీ వాటా మాత్రము గత సంవత్సరంతో పోల్చుకుంటే 0.8శాతం మాత్రమే పెరిగిందని తద్వారా గత సంవత్సరం కంటే కేవలము ఈ సంవత్సరం 12 నుంచి 20 వేల వరకు మాత్రమే ఎక్కువ వస్తుందని 2023-2024 గాను లాభల వాటా 4701 కోట్లు వచ్చినప్పటికీ 2412 కోట్ల మీద 33శాతం అనగా 795.96 కోట్ల రూపాయలు కార్మికులకు రానున్నాయని మిగిలిన 2289 కోట్ల రూపాయలు సంస్థ డెవలప్మెంట్ కు ఉపయోగిస్తామని యాజమాన్యం చెబుతున్నప్పటికీ అవి ఎంతవరకు వాస్తవమో అనే విషయము శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు, సింగరేణి సంస్థకొరకు మాత్రమే ఉప యోగించాలె తప్ప రాష్ట్ర ప్రభుత్వము గత ప్రభుత్వంలో మాదిరిగా వ్యవహరించకూడదని బొగ్గు నిక్షేపాలను కొత్త బొగ్గు గనులను ఏర్పాటు చేసుకోవాలని యాజమాన్యానికి సూచిస్తూ సింగరేణి కార్మికుడు సాధారణ మరణంతో చనిపోతే కార్మికుడి కుటుంబం రోడ్డున పడకుండా యాజమాన్యం ఆర్థికంగా కోటి రూపాయల వరకు సహకరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువ అవుతున్న కొద్ది సింగరేణి సంస్థ మనుగడ తగ్గిపోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు నిజాయితీగా పని చేస్తున్నటువంటి అధికారులను కాపాడుకోవాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు. ఇవన్నీ కార్మికులు గ్రహిస్తున్నారని రాజకీయ నాయకుల జోక్యంతో ఇటు వంటి వివాదా స్పదమైన ఇబ్బందులు జరుగుతున్నాయని కార్మికులు ఇట్టి విషయాల మీద పూర్తి అవగా హనతో ఉండి ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినయ్, ఉల్లి మొగిలి, సారంగం, వినేష్, సంపత్ కుమార్, రాంప్రసాద్, నరసింహ, భూమయ్య, శ్రావణ్, నరహరి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటా 33శాతం చెల్లించేందకు కృషి చేసిన ఐఎన్‌టీయూసీ

●ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యాక్షుడు పోగుల ధర్మపురి



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాల్లో నుండి ఉద్యోగులకు 33శాతం వాటా చెల్లించేందుకు ఐఎన్‌టీయూసీ కృషి చేసిందని ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యాక్షుడు పోగుల ధర్మపురి అన్నారు. శనివారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రజా పాలనలో 33శాతం అంటే 796 కోట్లు కార్మికులకు చెల్లించనున్నట్లు తెలిపారు. ఒక్కో కార్మికునికి లక్షకు పైగా దసరా లోపు చెల్లించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా కాంట్రాక్టు కార్మికులకు ఎన్నడూ లేని విధంగా 5వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించడానికి అంగీకరించినట్లు తెలిపారు. కార్మికుల కోసం నూతన క్వార్టర్ల నిర్మాణం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, కార్మికుల పిల్లల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం వంటి సంక్షేమ పథకాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో కార్మికుల కోసం కోటి రూపాయలు ప్రమాద భీమా వచ్చిన నెలల వ్యవధిలోప్రకటించి కార్మికుల కోసం పని చేసే ప్రభుత్వంగా పేరు పొందిందన్నారు. లాభాల వాటా కోసం కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు భట్టి విక్రమార్క్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో కొత్త సత్యనారాయణ రెడ్డి, ఎస్‌కే అక్బర్ ఆలీ, నాచగోని దశరథమ్‌గౌడ్, వడ్డేపల్లి దాసు, సదానందం, ఐరెడ్డి సంపత్ రెడ్డి, అవినాష్, ఆనంతరాములు, అనుము రాములు, సురేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ విజయవంతం చేయండి

- ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బీ. అశోక్



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** ఈ నెల 30న ఛలో హైదరాబాద్ విజయ వంతం చేయాలని కాంట్రాక్టు కార్మికులకు ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బీ. అశోక్ పిలుపు నిచ్చారు. శనివారం కాలనిలోని హౌజ్‌కీపింగ్ సెక్షన్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్ని ఛలో హైదరాబాదు పోస్టరును ఆవిష్కరించి మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్‌లు, మూడు నేర చట్టాలు రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30న ఛలో హైదరాబాద్ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. జాతీయ కమిటీ పిలుపులో భాగంగా నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వ సంస్థలు అయినటువంటి బొగ్గు గనులు, రైల్వే, ఎల్‌ఐసి, టెలిగ్రామ్, బిఎస్‌ఎన్‌ఎల్, బ్యాంకింగ్ తదితర అన్నిటిని ప్రవేట్ పరం చేయడం పెట్టుబడిదారులకు అమ్మి వేయడాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలన్నారు అట్లాగే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచాలన్నారు. దీని కోసం ఛలో హైదరాబాద్ సెప్టెంబర్ 30న ఇంద్ర పార్క్ మహాధర్నను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి. లక్ష్మి, మేరీ, కుందారపు శారద, ఎం.లింగయ్య, ఎం.లక్ష్మి భాగ్యలక్ష్మి రాజమణి, యు.పద్మ కే. బాబు, సదానందం, మంజునాథ్. వినోద్, సంజీవ్, అంజలి, కొత్తమని సరూప తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 21, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం, కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ వీరుడు, మాజీ మంత్రివర్యులు కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగ, బలహీన వర్గాల సంక్షేమానికి బాపూజీ కృషి చేశారని, లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ప్రభుత్వం ఈ నెల 25న అధికారికంగా వర్ధంతి నిర్వహించడానికి ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఏలూరి రాజయ్య, బండారి బాల్‌రెడ్డి, చెన్ని బాబు, మెండే శ్రీనివాస్‌యాదవ్, మహబూబ్, లక్ష్మణ్‌గౌడ్, పద్మశాలి సేవా సంఘ అధ్యక్షులు రాపల్లి దేవాంతం, ప్రధాన కార్యదర్శి వనం రమేష్, ఉపాధ్యక్షులు గోష్కి దేవదాస్, శ్రీరాం సుదర్శన్, కోశాధికారి వనం బాలరాజు, సంయుక్త కార్యదర్శి రాపల్లి అంబదాస్, యూత్ అధ్యక్షులు సుంకి భాస్కర్, సభ్యులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరమార్శించిన జిల్లా వైద్యాధికారి



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 21, (జనంసాక్షి):** వీర్నపల్లి మండలంలోని మద్దిమల్ల గ్రామానికి చెందిన పర్లపల్లి ఆశ్విత (14) బాలిక కెజిబివి వీర్నపల్లి పాఠశాలలో 8వ తరగతి చదువుతూ శుక్రవారం పాఠశాల భవనం నుండి దూకగా, ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలో గల బిసి వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుతున్న రమావత్ రోహిత్‌కు పాము కాటు వేయడంతో ఆ విద్యార్థులను శనివారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత్‌రావు ఆసుపత్రికి వచ్చి పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆసుపత్రిలో ఇద్దరు విద్యార్థులు చికిత్సలు పొందుతుండగా చికిత్సకు సంబంధించిన వివరాలను డాక్టర్ అభినయ్‌ని అడిగి తెలుసుకున్నారు. అశ్విత వెన్నుపూసకు సంబంధించిన చిన్న ఫ్రాక్చర్స్ ఉన్నాయని అది కూడా ఆపరేషన్ లేకుండానే నయం అవుతుందని వైద్యులు తెలిపారు. అశ్విత తండ్రి గల్ఫ్‌లో ఉపాధి నిమిత్తం ఉండగా తల్లి ఇంటి వద్దనే ఉంటుందని, పాఠశాలకు వెళ్లమని పలుమార్లు మందలించడం వలన మనస్థాపం చెంది పాఠశాల భవనంపై నుండి దూకినట్లు తెలిపారు. ప్రస్తుతం అశ్విత ఆరోగ్యం నిలకడగా ఉండగా మానసిక వైద్య నిపుణులతో చరవాణిలో ఒకసారి పాప మానసిక ఆరోగ్యం విషయం కోసం తెలుసుకోవాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విషయంలో మందలించకుండా నిదానంగా నచ్చజెప్పాలని వివరించారు. పాము కాటుకు చికిత్స పొందుతున్న ఇల్లంతకుంట మండల గాలిపెల్లి బిసి వెల్ఫేర్ హాస్టల్లో చదువుతున్న రామావత్ రోహిత్ అనే విద్యార్థిని కలిసి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డాక్టర్ అభినయ్‌తో పాటు అశ్విని హాస్పిటల్ సిబ్బంది, మండల ఇంచార్జీ వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఉన్నారు.

## బచపన్ పాఠశాలలో జంగిల్ దినోత్సవ వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** పట్టణములోని బచపన్ పాఠశాలలో జంగిల్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకల్లో చిన్నారులు వివిధ వేషాధారాణ లతో ప్రదర్శిస్తూ అర్యణంలో జంతువులు ఏలా నివసిస్తాయో అలా ప్రదర్శించారు. అరణ్యంలో జంతువుల గురించి విద్యార్థులకు హెచ్‌ఎం సుధారాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నజీమా బేగం, కావ్య, రసజ్ఞ, సంది స్రవంతి, మమత, వాసీమా, సుప్రజ, శృతి, హారిక, అనుషా, రజిత, మాధవి, ఉమ, పీఈటీ అశోక్ పాల్గొన్నారు.

# పంత్ ఆయుధ పూజ.. ఫలితం అదిరిందిపో

రెండేండ్ల క్రితం కారు యాక్సిడెంట్ నుంచి మృత్యుంజయుడిగా బయటపడిన రిషభ్ పంత్‌లో శతకంతో మెరిశాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆరో సెంచరీతో లెజెండ్ ఎంఎస్ ధోనీ సరసన చేరాడు. బంగ్లాదేశ్ బౌలర్లను ఉతికారేసిన పంత్ శతక గర్జన వెనుక ఓ రహస్యం ఉంది. మూడోరోజు క్రీజులోకి వచ్చే ముందు పంత్ తన కిట్‌కు ఆయుధ పూజ చేశాడు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చెపాక్ స్టేడియంలో పంత్ మెరుపు ఇన్నింగ్స్ అతడిలో మునపటి కసి, దూకుడు ఇంకా చెక్కుచెదరలేదని చాటాయి. ఓవర్‌నైట్ స్కోర్ 12తో మూడోరోజు క్రీజులోకి వచ్చిన పంత్ తుఫాన్‌లా చెలరేగాడు. అయితే.. అంతకంటే ముందు అతడు తన బ్యాట్, గ్లోవ్స్, ఇతర సామగ్రికి పూజ చేశాడు. 'కారు యాక్సిడెంట్ అనంతరం పునర్జన్మ పొందిన నాకు ఈ మ్యాచ్ చాలా కీలకం. నా కెరీర్‌ను నిర్ణయించే మ్యాచ్ ఇది. సెంచరీతో తిరిగి వస్తాను.. అందుకు మీ ఆశీర్వాదం కావాలి' అని పంత్ మనసులో



అనుకున్నట్టున్నాడు. ఆ తర్వాత మైదానంలో పంత్ చెలరేగిపోయాడు. శుభ్‌మన్ గిల్(119 నాటౌట్)తో పాటు సెంచరీ బాదేసి 'వారెవ్వా పంత్.. నువ్వు నిజంగా యోధుడివి' అంటూ క్రీడా దిగ్గజాల ప్రశంసలు అందుకున్నాడు.

### రిషభ్ పంత్(109), శుభ్‌మన్ గిల్(119 నాటౌట్)

చెపాక్‌లో పంత్ వీరకొట్టుడు కొట్టాడు. టాపార్డర్ కుప్పకూలిన చోట తనలో పరుగుల దాహం తగ్గలేదని చాటుతూ జట్టుకు మరోసారి వెన్నెముకలా నిలిచాడు. 67 పరుగులకే మూడు వికెట్లు పడిన దశలో సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆపద్బాంధవుడి పాత్ర పోషించాడు. గిల్ అండగా బంగ్లాదేశ్ బౌలర్లను ఊచకోత కోసిన పంత్ టెస్టుల్లో ఆరో సెంచరీతో గర్జించాడు.

### ఆసీస్ క్రికెటర్ల గుండెల్లో రైళ్లు

ఇంకేమంది.. టీమిండియా భారీ ఆధిక్యంలో నిలిచింది. అంతకంటే ముఖ్యమైన విషయం ఏంటంటే..? నవంబర్‌లో ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు పంత్ తన మార్క్ షాట్లతో అలరించడంతో భారత జట్టులో ఆనందంలో మునిగిపోయింది. చెపాక్‌లో పంత్ విధ్వంసం చూసిన ఆసీస్ క్రికెటర్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని వేరే చెప్పాలా..!

# వన్డేల్లో 200 వికెట్లు

### చరిత్రపుటల్లో ఇంగ్లండ్ స్పిన్నర్

టీ20 స్పెషలిస్ట్ అయిన ఇంగ్లండ్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ చరిత్ర సృష్టించాడు. ఆ దేశం తరుపున వన్డేల్లో 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా రికార్డుపుటల్లోకి ఎక్కాడు. సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డేలో రషీద్ ఈ ఘనతకు చేరువయ్యాడు. గత కొన్ని ఏండ్లుగా ఇంగ్లండ్ విజయాల్లో కీలకం అవుతున్న ఈ



లెగ్ స్పిన్నర్ 137వ మ్యాచ్‌లో ఈ ఫీట్ నమోదు చేశాడు. శనివారం గ్లెన్ మ్యాక్స్‌వెల్ వికెట్ పడగొట్టిన రషీద్ రెండొందల క్లబ్‌లో చేరాడు. అతడి తర్వాత ఇంగ్లండ్ తరఫున వన్డేల్లో ఎక్కువ వికెట్లు తీసిన స్పిన్నర్ల జాబితాలో మోయిన్ అలీ(111 వికెట్లు), గ్రేమ్ స్వాన్(104 వికెట్లు)లు ఉన్నారు. అంతేకాదు 50 ఓవర్ల ఫార్మాట్‌లో రెండొందల వికెట్లు పడగొట్టిన మూడో ఇంగ్లండ్ బౌలర్‌గానూ రషీద్ గుర్తింపు సాధించాడు. అతడి కంటే ముందు మాజీ స్పీడ్‌స్టర్ డారెన్ గాఫ్, వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్‌లు ఈ మైలురాయికి చేరుకున్నారు.

# శ్రీలంక, న్యూజిలాండ్ టెస్టు వాయిదా.. కారణమిదే..!

శ్రీలంక, న్యూజిలాండ్‌ల మధ్య రసవత్తరంగా సాగుతున్న తొలి టెస్టు వాయిదా పడింది. గాలే స్టేడియంలో నాలుగో రోజు ఇరుజట్ల ఆటగాళ్లు మైదానంలోకి రాలేదు. తిరిగి సెప్టెంబర్ 22, ఆదివారం యాథావిధిగా మ్యాచ్ మొదలవ్వనుంది. అంటే.. ఆరు రోజుల టెస్టు మ్యాచ్ అన్నమాట. అదేంటీ? సుదీర్ఘ ఫార్మాట్‌లో ఐదు రోజులే కదా అని ఆశ్చర్యపోతున్నారా? అయితే.. మీరు అందుకు కారణం ఉందిలేండి. అదేంటంటే.? శ్రీలంకలో శనివారం అధ్యక్ష ఎన్నికలు ఉన్నాయి. అందుకని లంక క్రికెటర్లతో పాటు కోచింగ్ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా 'రెస్ట్ డే'గా ప్రకటించారు. ఈ విషయాన్నిలంక బోర్డు ఐసీసీకి ఇదివరకే విన్నవించింది. గతంలో కూడా ఓసారి లంక ఆరు రోజుల టెస్ట్ మ్యాచ్ ఆడింది. శ్రీలంక జట్టు 2008లో టెస్టు సిరీస్ కోసం బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లింది. ఆ సమయంలోనే అక్కడ అధ్యక్ష ఎన్నికలు జరగడంతో ఆరు రోజుల టెస్టు ఆడింది.



### మెండిస్ సెంచరీతో

ఈమధ్యే ఇంగ్లండ్‌పై ఓవల్ స్టేడియంలో చారిత్రక విజయం సాధించిన లంక స్వదేశంలో అదరగొడుతోంది. న్యూజిలాండ్‌పై 202 పరుగుల ఆధిక్యం సంపాదించింది. తొలి ఇన్నింగ్స్‌లో కమిందు మెండిస్(114) సెంచరీతో కోలుకున్న ఆతిథ్య జట్టు 305 పరుగులకు ఆలౌటయ్యింది. అనంతరం కివీస్‌ను 340కే కట్టడి చేసిన లంక రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 237 రన్స్ కొట్టింది. మూడో రోజు ఆట ముగిసే సరికి కెప్టెన్ ధనంజయ డిసిల్వా(34 నాటౌట్), వెటరన్ ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్(34 నాటౌట్)లు క్రీజులో ఉన్నారు.

# హలో శాంటో.. ఇక్కడ ఓ ఫీల్డర్ తగ్గాడు'

భారత జట్టు వికెట్ కీపర్ రిషభ్ పంత్ టెస్టుల్లో తన ఆగమనాన్ని ఘనంగా చాటాడు. తొలి ఇన్నింగ్స్‌లో విఫలైమన పంత్.. చెపాక్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీతో విజృంభించాడు. ఒంటిచేతి విన్యాసాలతో అలరించిన పంత్ టీమిండియాను పటిష్ఠ స్థితిలో నిలిపాడు. అంతేకాదండోయ్.. 2019లో మహేంద్ర సింగ్ ధోనీ మాదిరిగానే అతడూ కాసేపు బంగ్లాదేశ్ కెప్టెన్ తానే అన్నట్టుగా ప్రవర్తించాడు. అవును.. మ్యాచ్ మధ్యలో పంత్ ఫీల్డింగ్ సెట్ చేసిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. మైదానంలో కుదురుగా ఉండడం అంటే పంత్‌కు నచ్చదు. బ్యాటింగ్, వికెట్ కీపింగ్ ఏదైనా సరే తెగ ఆస్వాదిస్తాడు. చెపాక్ టెస్టులో మూడో రోజు పంత్ ఏకంగా బంగ్లాదేశ్ జట్టు ఫీల్డింగ్ సెట్ చేశాడు. 23 పరుగుల వద్ద ఉన్న పంత్.. ప్రత్యర్థి కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో వైపు చూస్తూ.. 'ఇక్కడ చూడు. లెగ్ సైడ్ ఓ ఫీల్డర్ తగ్గాడు' అని కేక వేశాడు. అంతే.. శాంటో వెంటనే ఓ ఫీల్డర్‌ను అక్కడికి పంపాడు. ఆ తర్వాత పంత్ మళ్లీ యథావిధిగా బ్యాటింగ్ కొనసాగించి చిరస్మరణీయ శతకం బాదాడు. ఆరో శతకంతో ధోనీ రికార్డును సైతం పంత్ సమం



చేశాడు. శుభ్‌మన్ గిల్(119 నాటౌట్)తో కలిసి రికార్డు భాగస్వామ్యంతో టీమిండియాను పటిష్ఠ స్థితిలో నిలిపాడు.

### ఆరు వికెట్ల దూరంలో

చెపాక్ టెస్టులో పట్టుబిగించిన టీమిండియా విజయానికి చేరువైంది. రెండో రోజు జస్ప్రీత్ బుమ్రా(450) ధాటికి కుప్పకూలిన బంగ్లాదేశ్‌ను మూడో రోజు శుభ్‌మన్ గిల్(119 నాటౌట్), రిషభ్ పంత్(109)లు శతకాలతో బెంబేలెత్తించారు. వీళ్లిద్దరి రికార్డు భాగస్వామ్యం అనంతరం భారీ ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ అప్పటికే నాలుగు వికెట్లు కోల్పోయింది.

### రిషభ్ పంత్(109), శుభ్‌మన్ గిల్(119 నాటౌట్)

అయితే.. మరో 10 ఓవర్లు ఉన్నాయనగా వెలుతురు తగ్గిపోయింది. మేఘాలు కూడా కమ్ముకోవడంతో అంపైర్లు ఆట ముగిసిందని చెప్పారు. అప్పటికీ బంగ్లా స్కోర్.. 158 కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో(51), షకీబుల్ హసన్(5)లు నాటౌట్‌గా క్రీజును వీడారు. భారత జట్టు విజయానికి ఆరు వికెట్లు అవసరం కాగా.. బంగ్లా ఇంకా 357 రన్స్ కొట్టాలి. నాలుగో రోజు తొలి సెషన్‌లో బుమ్రా నేతృత్వంలోని టీమిండియా పేస్ దళాన్ని బంగ్లా బ్యాటర్లు ఏమేరకు ఎదుర్కొంటారో చూడాలి.

# కౌలురైతుల భరోసాకు మంగళం..!

- పెట్టుబడి సాయంపై చెరో మాట
- మీరు మీరే మాట్లాడుకోమన్న మంత్రి



**వనపర్తి,సెప్టెంబర్21(జనంసాక్షి):** ఉరుము ఉరిమి మంగలం (పగులిచ్చిన కుండ) మీద పడ్డట్లు అయింది తెలంగాణ కౌలు రైతుల పరిస్థితి ...అధికారంలోకి వచ్చిన వెంటనే భూ యజమానులతో పాటు కౌలు రైతులకు కూడా రైతు భరోసా కింద పంట పెట్టుబడికి ఆర్థిక సాయం చేస్తామన్న ప్రభుత్వం చేతులేత్తే దిశగా ప్రకటనలు చేస్తున్నది .కౌలురైతుకు భరోసాపై మీరు, మీరే మాట్లాడుకోవాలని స్వయంగా రాష్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రెడ్డి ఇటీవల ప్రకటించడంతో భూయజమానులతో పాటు కౌలు రైతుల నెత్తిన పిడుగు పడ్డట్లయిందన్న విమర్శలు తలెత్తుతున్నాయి.రైతు భరోసాపై జాప్యం కౌలు రైతుల సాయంపై వెలువడుతున్న ప్రకటనలు చూస్తే ఈ అంశంపై ప్రభుత్వం చేతులేత్తేసినట్లేనని భావిస్తున్నారు.

### కౌలురైతుల భరోసాకు మంగళమేనా..!

ఎవరో ఒకరికే రైతు భరోసా ఇస్తామని కుండబద్దలు కొట్టినట్లు మంత్రి తుమ్మల చెప్పడంతో మరో మ్యానిఫెస్టో హామీకి కాంగ్రెస్ సర్కారు మంగళం పాడినట్లేనని పలువురు రైతు సంఘాల నాయకులు అంటున్నారు. 'రైతులకు, కౌలురైతులకు ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతుభరోసా ఇస్తాం',ఎవరికి ఇవ్వాల్సిన పెట్టుబడి సాయం వాళ్లకు అందజేస్తామని ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షుడిగా ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ హామీ ఒట్టిదేనని తేలిపోయింది. కౌలు రైతులకు రైతుభరోసా ఇస్తారా? అని ఇటీవల ఢిల్లీలో మీడియా అడిగిన ప్రశ్నకు మంత్రి తుమ్మల స్పందిస్తూ.. 'అది రైతులు, కౌలు రైతులు మాట్లాడుకోవాలి అని స్పష్టంచేయడం రాష్ట్ర రైతాంగంలో కలకలం రేపింది.

**-సీఎంది ఒకమాట.. మంత్రిది మరోమాట**

విధానపరమైన నిర్ణయాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రులకు సఖ్యత కుదరడం లేదనే అంశం ఇప్పటికే ప్రచారంలో ఉన్నది. రైతుభరోసాపై మంత్రి తుమ్మల వ్యాఖ్యలతో ఇది మరోసారి నిరూపితమైంది. కౌలు రైతులకు రైతుభరోసాపై సీఎం రేవంత్‌రెడ్డి ఒక విధంగా చెబితే.. ఆ శాఖ మంత్రి తుమ్మల అందుకు భిన్నంగా చెప్పడం గమనార్హం. రైతుభరోసా పంట సాగు చేసిన రైతులకు మాత్రమే అందిస్తామని మంత్రి తుమ్మల తేల్చి చెప్పారు. '99% కాదు%ౌ% 200% చెప్తున్నా.. పంట వేసిన రైతులకు మాత్రమే రైతుభరోసా ఇవ్వాలని కోరుకుంటున్నారు. ప్రభుత్వం కూడా అదే అమలు చేయబోతున్నదని స్పష్టంచేయడంతతో రైతుభరోసాలో కోతలు తప్పవని తేలిపోయింది.కౌలు రైతులకు రైతుబంధు అంశంపై ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ చెప్పిందే ఇప్పుడు నిజమైందని 2019లో రైతుబంధు పెట్టుబడి సాయాన్ని రూ.4 వేల నుంచి రూ.5 వేలకు పెంచే సందర్భంలో కౌలురైతులకు పెట్టుబడి సాయంపై కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'నేను బాధ్యత గల ముఖ్యమంత్రిగా చెప్తున్నా.. రైతులకు మేము సాయం చేస్తున్నాం కాబట్టి రైతులు మానవీయ కోణంలో ఆలోచించి కౌలురైతులకు సాయం చేయాలని,ఇది రైతులు, కౌలు రైతుల మధ్య జరగాల్సిన విషయం. ఆ ఇద్దరి మధ్య సమస్యతో ప్రభుత్వానికి సంబంధం లేదని నిక్కచ్చిగా చెప్పారని గుర్తు చేసుకుంటున్నారు.

# నయావాల్' పుట్టుకొస్తున్నాడు

### మూడులో పాతుకుపోతాడా..?

సుదీర్ఘ ఫార్మాట్‌లో మరో 'నయవాల్' కోసం నిరీక్షిస్తున్న భారత జట్టుకు గుడ్‌న్యూస్. రాహుల్ ద్రవిడ్ వారసుడిగా పేరొందిన ఛతేశ్వర్ పూజారా స్థానాన్ని భర్తీ చేసే యోధుడు దొరికేశాడు. మూడో స్థానంలో వచ్చి బౌలర్లను విసిగిస్తూ.. క్రీజులో పాతుకుపోయి పరుగులు దొంగిలించే 'నయావాల్' పుట్టుకొచ్చాడు. అలాగని ద్రవిడ్, పూజారాల మాదిరిగా జిడ్డులా క్రీజులో పాతుకుపోవడమే పనిగా కాకుండా ధనాధన్ ఆడగల సమర్థుడు అతడు. ఇంతకూ ఎవరతను అని ఆలోచనల్లో పడ్డారా..? ఇంకెవరు.. శుభ్‌మన్ గిల్ టెస్టు క్రికెట్‌లో మూడో స్థానం చాలా కీలకమైనది. ఓపెనర్లు తడబడిన చోట ఇన్నింగ్స్‌కు ఇరుసులా మారాల్సి ఉంటుంది. కొత్త బంతిని పాతబడేలా చేసి తర్వాత వచ్చే ఆటగాళ్లకు పరుగులు చేయడం తేలిక చేయాల్సి వస్తుంది. ఈ బాధ్యతను గతంలో ద్రవిడ్, పూజరాలు అద్భుతంగా పోషించారు. ఆ తర్వాత ఎవరు? అనే ప్రశ్నకు నేనున్నాగా అంటూ గిల్ తన బ్యాటుతోనే సమాధానమిస్తున్నాడు. చెపాక్ స్టేడియంలో ప్రశాంతంగా శతకంతో మెరిసిన గిల్ విమర్శకులకు చెక్ పెట్టాడు. రిషభ్ పంత్(109)తో కలిసి అతడు ఇన్నింగ్స్ నిర్మించి తీరు చూసిన వాళ్లంతా మాజీ ఆటగాళ్లు పూజారా లోటు పూడ్చాడు అంటూ గిల్‌ను ప్రశంసిస్తున్నారు. ఒకప్పుడు ఓపెనర్‌గా ఆడి మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడం



ఇబ్బందే. కానీ, యశస్వీ జైస్వాల్ కోసం తన ప్లేస్ ఇచ్చేసిన గిల్ మూడో స్థానంలో పాతుకుపోవడంపై దృష్టి పెట్టాడు. ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్ సిరీస్‌పై సెంచరీతో సత్తా చాటిని అతడు ఇప్పుడు మళ్లీ ఆపద్బాంధవుడయ్యాడు. చెపాక్‌లో బంగ్లాదేశ్ బౌలర్ల ధాటికి ఒకదశలో 63 పరుగులకే 3 వికెట్లు పడినా గిల్ ఏమాత్రం కంగారు పడలేదు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన అతడు.. ఈసారి బంగ్లాకు ఏ అవకాశం ఇవ్వలేదు. శాంటో సేన ఎత్తులను చిత్తు చేస్తూ.. ఆత్మవిశ్వాసంతో, కచ్చితత్వంతో షాట్లు ఆడుతూ స్కోర్‌బోర్డును నడిపించాడు. అజేయంగా ఐదో సెంచరీ రెండో రోజు 33 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన గిల్.. మూడో రోజు అదే జోరు చూపాడు. టెస్టుల్లో అజేయంగా ఐదో సెంచరీ కొట్టేసి జట్టుకు కొండంత ఆధిక్యాన్ని అందించాడు. చెపాక్‌లో అద్భుత శతకంతో ఇక మూడో స్థానం తనదే అని చెప్పకనే చెప్పేశాడు. ఇదే విషయాన్ని గిల్ మీడియా సమావేశంలో సైతం తెలిపాడు.

# గద్వాల అనంత హాస్పిటల్‌లో వైద్యుల, యాజమానుల తీరు మారదా?

### జిల్లా ఉన్నత అధికారులకు చర్యలు తీసుకోరా

**గద్వాల నడిగడ్డ, జులై 21 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నీ అనంత హాస్పిటల్ లో యాజమాన్యం, డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఐజ పట్టణం చెందిన రతన్ కుమార్ అనే (11) బాలుడిని కడుపు నొప్పి వచ్చిందంటూ బాబు తల్లీ దండ్రులు గద్వాల పట్టణంలో నీ అనంత హాస్పిటల్ కు 16 తారీఖున తీసుకెళ్ళితే..ఏలాంటి రక్త పరీక్షలు చెయ్యకుండా.. కేవలం స్కానింగ్ మాత్రమే తీసి బాబు కు అపెండెక్స్ ఉందనీ అర్జంట్ గా ఆపరేషన్ చెయ్యాలని 29,000 రూపాయలు మాట్లాడి ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ చేసిన తర్వాత బాబు కు ఫిట్స్ రావడం జరిగిందనీ, ఎందుకూ ఇలా అవుతుందని ప్రశ్నిస్తే అప్పుడు మీ వాడికీ షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నాయనీ అంటూ చావు కబురు చల్లగా చెప్పారనీ,ఇవన్నీ మీరు ముందే చూసుకోవాలి కదా సార్ అంటే అవన్నీ ఇక్కడ మాట్లాడ కూడదు ముందు కర్నూల్ కు తీసుకెళ్ళండి లేదంటే బాబు ప్రాణాలు పోతాయి అంటూ భయభ్రాంతులకు గురి చేసి వారికీ అనుకులంగా ఉన్నా కర్నూల్ కిమ్స్ హాస్పిటల్ కు రెఫర్ చేశారనీ,అక్కడికి వెళితే మీ బాబు పరిస్థితి సీరియస్ గా వుంది అంటూ గత నాలుగు రోజులుగా ఐసీయూలోలో ఉంచారనీ, షుగర్ లెవెల్స్ చూసుకోకుండా డాక్టర్ సర్జరీ చెయ్యడం తో ఫిట్స్ వచ్చి తర్వాత కిడ్నీ ప్రబ్లమ్స్.. బ్రెయిన్ ఎఫెక్ట్ వంటి సమస్యలు రావడం జరిగిందనీ, ఈ విషయం గురించి శనివారము హాస్పిటల్ దగ్గరికి వెళ్ళి విచారిస్తే హాస్పిటల్ చైర్మన్ వేణుగోపాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ నాకు హాస్పిటల్ కు ఏలాంటి సంబంధం లేదు అంటున్నారనీ, అందులో ఉన్నా మేనేజర్ నేనూ కొత్త గా వచ్చానని,మా చైర్మన్ సర్జరీ చేసినా డాక్టర్ కు మా హాస్పిటల్ కు ఏలాంటి సంబంధం లేదనీ చెపుతున్నారనీ, ఇక హాస్పిటల్ లో మేనేజ్ మెంట్ అనుమతి లెకుండా ఎలా ఇతర డాక్టర్లూ వచ్చి సర్జరీ చేస్తార అని, అసలు హాస్పిటల్ కు బా ధ్యులు ఎవ్వరో అక్కడి వారు సమాధానం చెప్పటం లేదనీ,అందులో నలుగురు డాక్టర్లూ అప్పుడప్పుడు వైద్యం చేసి పోతుంటారంటా అక్రమార్జన కు అలవాటు పడ్డా నలుగురు డాక్టర్లూ హాస్పటిల్ యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కన్వీనర్ ఐజ రాజు మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎం సి నందు, కాంగ్రెస్ జిల్లా అదికార ప్రతినిది కే ఎం ఎస్ ఏసు, నరేంద్ర వర్మ, సి సి నర్సింహ తో పాటు బాధితుడి తండ్రి కాసా పోగు ఆదాము కలిసి ఫిర్యాదు చేసినట్లు వాళ్లు తెలిపారు.

# మెగా వాహనాల తనిఖీలు చేపట్టినా జిల్లా పోలీస్ యంత్రాంగం

### పాల్గొన్న జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు

**మానవపాడు, సెప్టెంబర్ 21 (జనం సాక్షి)**

బస్సులు, కార్లు, గుడ్స్, ఆటో లలో క్షుణ్ణంగా తనిఖీలు, బ్రీత్ అనలైజర్స్ తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, ట్రాపిక్ ఉల్లంఘించిన వారికి జరిమానాలు, అనుమానాస్పద వ్యక్తులకు ఫింగర్ ప్రింట్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తనిఖీల్లో ఏలాంటి పత్రాలు లేని 05- బొలిరో వాహనాలు,124-ఆటోలు,102 ద్వి చక్ర వాహనాలు సీజ్ , 16 %ణణ% కేసులు,35 ఓవర్ స్పీడ్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా వాహన దారులు సామాజిక బాధ్యత తో ప్రవర్తించాలి జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ కోరారు.తనిఖీలను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్,శనివారం డి.ఎస్పి శ్రీ కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో, జిల్లా సివిల్ , సాయుద బలగాలు, రవాణా శాఖ ఆధికారులు, సిబ్బంది తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దుల్లో జాతీయ రహదారి పై సాయంత్రము 04 గంటల నుండి 6 గంటల వరకు ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూర్ చెక్ పోస్టు దగ్గర మెగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ముగ్గురు సీఐ లు, 18 మంది ఎస్సై లు,180 మంది పోలీస్ సిబ్బంది తో చేపట్టినా మెగా వాహన తనిఖీల్లో కర్నూల్ వైపు నుండి ఇటు హైదరాబాద్ వైపు నుండి ప్రతి వాహనాన్ని తనిఖీలు చేశారు, వాహనాలకు సంబంధించిన పత్రాలను, వాహనాల డ్రైవరు లకు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు, పరిమితికి మించి ప్యాసింజర్ లను తీసుకెళుతున్న వాహనాలను సీజ్ చేసి



జరిమానాలు విధించారు, గూడ్స్ వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అందుకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు, బస్సు లను సైతం ఆపి ప్యాసింజర్ బ్యాగ్ లను తనిఖీ చేసి పంపించారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ ను పరిశీలించారు. ఈ తనిఖీల్లో 76 బస్సులు, 256 గూడ్స్ వాహనాలు, 168 లారీలు, 171 కార్లు,134 ఆటోలు,365 బైక్ లను తనిఖీలు చేశారు. తనిఖీల్లో ఏలాంటి ధ్రువ పత్రాలు లేని 05- బొలిరో వాహనాలు, 124-ఆటోలు,102 ద్వి చక్ర వాహనాలు సీజ్ చేసి , 16 %ణణ% కేసులు,35 ఓవర్ స్పీడ్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వాహన దారులతో.. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,జిల్లా మూడు రాష్ట్రాలకు సరి హద్దుగా ఉన్నందున జాతీయ రహదారి పై ఎలాంటి ఇల్లీగల్ మెటీరియల్ ట్రాన్స్పోర్ట్ కాకుండ ఉండేందుకు మరియు గూడ్స్ వాహనాలలో ప్యాసింజర్స్ ను తరలించకుండ ఉండేందుకు మరియు ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్స్ ను తరలించకుండా ఉండేందుకు వాహన దారులకు,ప్యాసింజర్స్ ను అవగహన కల్పించేందుకు మెగా వాహన తనిఖీలు చేపట్టినట్టు ఎస్పి తెలిపారు. ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్స్ ను తరలించవద్దు అని , గూడ్స్ వాహనాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్యాసింజర్స్ ను తరలించకూడదని, ఈ మధ్యనే పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్స్ వెళ్ళడం వల్ల ప్రమాదం జరిగిన విషయన్ని గమనించాలని అన్నారు.

ఉల్లంఘించిన వారికి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వాహన దారులు సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలని , ట్రాఫిక్ నియమాలను పాటించాలని , ఇంటి నుండి బయటకు వచ్చిన ప్యాసింజర్స్ కు సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చగలమనే నమ్మకం వాహన దారులు కల్పించాలని అన్నారు. ఈ మెగ తనిఖీల్లో వాహన దారులకు ఏలాంటి ఆటంకం కలుగకుండా తనిఖీలు చెప్పట్టినట్లు జిల్లా ఎస్పి తెలిపారు. ఈ తనిఖీల్లో ఆలంపూర్,గద్వాల్, శాంతి నగర్ సీఐలు రవి బాబు, నాగేశ్వర రెడ్డి, టాటా బాబు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌టక్టర్ రాజు, 18 మంది ఎస్సైలు, 180మంది పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ ఆక్రోష్ మార్చ్ ర్యాలీ ని జయప్రదం చేయండి

### ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి

**లింగాల సెప్టెంబర్ 21( జనం సాక్షి)**

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలో జిల్లా పరిషద్ హై స్కూల్ లో జరిగిన సమావేశానికి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి హాజరై పెన్షన్ ఆక్రోష్ మార్చ్ ఈ నెల 26 వ తేదీన జిల్లా కేంద్రంలో జరుగుతుందని తెలిపారు. దాదాపూ రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయు ల కళ పాతపెన్షన్ ను సాధించడం. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాతపెన్షన్ ను ఖచ్చితంగా అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. మా రాష్ట్ర అధ్యక్షుడు ఘంగాపురం స్థిత ప్రజ్ఞ పిలుపు మేరకు నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు అమరేందర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పెన్షన్ ఆక్రోష్ మార్చ్ జరుగుతుందని , ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం బషీర్ అహ్మద్, కొండయ్య, పురుషోత్తం, రామచంద్రం, విజయ కుమార్, శేఖర్, రమేష్, శశి కళ, మహేశ్వరి, యాదమ్మ, ధరం సింగ్, శమీన్ బేగం, నర్సింహులు, చంద్ర కళ, సుజాత తదితరులు పాల్గొన్నారు



జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
22 సెప్టెంబర్ 2024

## హరీష్ రావును కాకుండా
# అరికెపూడిని ఎలా నియమిస్తారు?

- పిఎసి ఛైర్మన్‌ను ఎన్నుకున్నారా..ఎంపిక చేశారా
- స్పీకర్‌ను సూటిగానే ప్రశ్నించామన్న వేముల, గంగుల



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** ప్రతిపక్ష పార్టీలకు దశాబ్దాలుగా వస్తున్న ఆనవాయితీని కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. పీఏసీ సమావేశానికి వచ్చాం.. కానీ మీటింగ్ ప్రారంభంలోనే పీఏసీ నియామకంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అడిగామని తెలిపారు. కమిటీని ఎన్నుకున్నారా.. సెలక్షన్ చేశారా అని అడిగామన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి , గంగుల కమలాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ...రూల్ 250 ప్రకారం పీఏసీ కమిటీని ఎన్నుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం కోరామని అన్నారు. అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ పేర్లు, మండలి నుంచి ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ పేర్లు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఇచ్చామని చెప్పారు. కానీ హరీష్‌రావు పేరు లేకుండా అరికపూడి గాంధీ ఎలా వచ్చిందని ప్రశ్నించారు.పీఏసీ చైర్మన్‌ను ప్రతిపక్ష పార్టీ నియమిస్తుందని గుర్తుచేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు పీఏసీ చైర్మన్‌గా ప్రతిపక్ష పార్టీలకే పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చినట్లు గుర్తుచేశారు. గతంలో కూడా ప్రతిపక్ష పార్టీలోఉన్న నేతలే పీఏసీ చైర్మన్లు అయ్యారని వివరించారు. కేంద్రంలో కూడా ఇదే ఫార్ములా ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీలకే పీఏసీ చైర్మన్‌గా చేశారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచన మేరకే లోక్‌సభలో కేసీ వేణుగోపాల్ పీఏసీ చైర్మన్ అయ్యారని గుర్తుచేశారు. ÷ఖఏసీ నియామకంపై స్పీకర్‌ను అడిగితే ఆయన ఒక్కమాట కూడా ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. అన్నింటికీ మంత్రి శ్రీధర్ బాబు సమాధానం ఎలా చెబుతారని నిలదీశారు. పీఏసీ నియామకంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసి నిరసన తెలిపామని చెప్పారు. తెలంగాణ ప్రజలు, మేధావులు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి ఆలోచించాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పీఏసీ చైర్మన్ కోసం నామినేషన్ వేయలేదని.. ఆయనను ఎలా చైర్మన్‌గా నియమిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రశ్నించారు. హరీష్ రావును ఎందుకు లిస్ట్‌లో లేకుండా చేశారని నిలదీశారు. హరీష్ రావు అంటే అధికార పార్టీకి భయమా అని అడిగారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గంగుల కమలాకర్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీల పేర్లు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఇచ్చామని గుర్తుచేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చాలా కీలకమని చెప్పారు. తాము అన్ని గమనిస్తామన్నారు. ఈ విషయంపై తెలంగాణ హై కోర్టును కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ స్పీకర్‌ను కలుద్దామని చూస్తే ఆయన వెళ్లిపోయారని అన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఓడిపోయిన కాంగ్రెస్ నేతలకు కూడా నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రోటోకాల్ పాటించడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శలు చేశారు. కల్యాణ లక్ష్మి చెక్కులు కూడా కాంగ్రెస్ నేతలే పంచుతున్నారని.. గెలిచిన ఎమ్మెల్యేలు ఏం చేయాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ
# సీతారాం ఏచూరీ

- నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా నడిచిన కమ్యూనిస్ట్
- ఏచూరీతో మాబంధం రక్త సంబంధం
- రవీంద్రభారతి సంస్మరణలో పాల్గొన్న కెటిఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ అని బిఆర్ఎస్ నేతల కెటిఆర్ పేర్కొన్నారు. ఓట్ల రాజకీయంలో వెనుకబడినా.. తాము ప్రజల కోసం పోరాటంలో ముందున్నామని చాటిచెప్పిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కేటీఆర్ అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. సీతారాం ఏచూరి గొప్పదనాన్ని కీర్తించారు. ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డలుగా ఏచూరీతో మాబంధం రక్త సంబంధం అని అన్నారు. నమ్మిన సిద్ధాంత కోసం ఆఖరి వరకు పోరాడిన ఏచూరీ జీవితం తమ లాంటి వారికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఎప్పుడు కండువా మార్చుతారో తెలియని కాలంలో సీతారాం ఏచూరి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఫిరాయింపుల కాలంలో పదవుల కోసం కాకుండా.. సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కీర్తించారు. తిట్లు, బూతులు చలామణి అవుతోన్న ప్రస్తుత రాజకీయాల్లో ఏచూరీ రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న కుటుంబంలో పుట్టినప్పటకీ.. ప్రజల కష్టం తెలిసిన వ్యక్తి ఏచూరీ అని.. ఇందిరా గాంధీని రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఏకైక వ్యక్తి అన్నారు. దీన్ని బట్టే సీతారం ఏచూరీ గుండె ధైర్యం ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రశ్నించటమే ప్రజాస్వామ్యం అని నమ్మిన వ్యక్తి ఏచూరీ అని కీర్తించారు. రవీంద్ర భారతిలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభ జరిగింది. ఈ సంస్మరణ సభకు కేటీఆర్, కోదండరాం, తమ్మినేని వీరభద్రం, బీవీ రాఘవులు, మోహన్ కందా, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికాసేపట్లో ఈ సమావేశానికి హాజరవనుండగా.. కేటీఆర్ తన ప్రసంగం ముగిసిన వెంటనే సభ నుంచి వెళ్లిపోయారు. పదవుల చుట్టూ పరిభ్రమించే ఈనాటి రాజకీయాల్లో స్థిరంగా, సిద్ధాంతం కోసం నిలబడ్డ నాయకుడు సీతారాం ఏచూరి కేటీఆర్ తెలిపారు. ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం అని చెప్పక తప్పదని కేటీఆర్ తెలిపారు. రాజ్యాంగాన్ని రాజకీయం కోసం అపహాస్యం చేస్తున్న ఈ రోజుల్లో రాజ్యాంగాన్ని త్రికరణ శుద్ధితో నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. ప్రశ్నించడమే ప్రజాస్వామ్యం అని గుండెల నిండా నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. పదవులతోనే కీర్తి వస్తుందని అనుకునే వారు కొందరు ఉంటారు. కానీ పదవులు లేకున్నా ఐడియాలజీ, ప్రజా సమస్యల పట్ల అవగాహన, పని చేయాలన్న తపన, నిత్యం ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఆలోచన, నిత్యం కొత్తది నేర్చుకోవాలనే అభిలాష, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా చిరంజీవిగా నిలబడేలా చేస్తుందనడానికి ఏచూరి జీవితం ఒక ఉదాహరణగా నేను భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలబడుదాం.. అదే మనందరం ఏచూరికి మనస్ఫూర్తిగా ఇవ్వగలిగే నివాళి అని భావిస్తున్నాను. నమ్మిన సిద్ధాంతం కోసం ఆఖరి వరకు కట్టుబడి పోరాడిన సీతారాం ఏచూరి జీవితం మా లాంటి కొత్త తరం నాయకులకు కూడా ఆదర్శం అని కేటీఆర్ తెలిపారు.

# టిటిడికి స్వచ్ఛమైన పాల ఉత్పత్తులు అందిస్తాం

- విజయ డెయిరీ ద్వారా అందించేందుకు సిద్ధం
- టిటిడి ఇవోకు ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్ లేఖ




**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రసాదాల కోసం స్వచ్ఛమైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ విజయ డెయిరీ తెలిపింది. ఈ మేరకు తితిదే ఈవో జె.శ్యామలరావుకు లేఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను పశుసంవర్ధకశాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్ తెలిపారు. దేశవ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తుల రంగంలో తెలంగాణ విజయ డెయిరీ ప్రసిద్ధి చెందింది. వినియోగదారులకు విలువైన, నాణ్యమైన ఉత్పత్తులు సరఫరా చేసిన చరిత్ర ఉంది. విజయ డెయిరీ ఉత్పత్తుల్లో నాణ్యత నిర్ధరించడంతో పాటు లక్షలాది మంది పాల రైతుల జీవనోపాధికి సంస్థ తోడ్పడుతోంది. తితిదేకు అధిక నాణ్యత గల నెయ్యి, ఇతర పాల ఉత్పత్తుల అవసరాలన్నింటినీ తీర్చడానికి మా సంస్థ సన్నద్ధతలను తెలియజేస్తున్నాం. విజయ డెయిరీ ప్రభుత్వ సంస్థ అయినందున సరఫరాలో స్వచ్ఛత, నాణ్యత, ధరల విషయంలో పూర్తి పారదర్శకంగా ఉంటుంది. దేవస్థానం, భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించాలని లేఖలో పేర్కొన్నారు. విజయ డైరీ ఉత్పత్తులలో నాణ్యతను నిర్ధారించడంతో పాటు, లక్షలాది మంది పాల రైతుల జీవనోపాధికి సంస్థ తోడ్పడుతుందని ఆయన తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి అధిక నాణ్యత గల నెయ్యి, ఇతర పాల ఉత్పత్తుల అవసరాలన్నింటినీ తీర్చడానికి విజయ డైరీ సంస్థ సన్నద్ధతను తెలియజేశారు. విజయ డైరీ ప్రభుత్వ సంస్థ అయినందున సరఫరాల స్వచ్ఛత, నాణ్యత, ధరల విషయంలో పూర్తి పారదర్శకంగా ఉంటుందని ఆయన తెలిపారు.

# కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలు

- కోకాపేటలో అక్రమ కట్టడాల కూల్చివేత



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. నగర శివారులోని నార్సింగి మున్సిపాలిటీలో గండిపేట మండల రెవెన్యూ అధికారులు, నార్సింగి మున్సిపాలిటీ అధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించారు. కోకాపేట్‌లో సర్వే నంబర్ 147లో కొందరు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మించారు. దీంతో అధికారులు జేసీబీల సహాయంతో అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపట్టారు. మరోపక్క నార్సింగి మున్సిపాలిటీలోని అక్రమంగా నిర్మించిన భవనాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. భవనానికి జి ప్లస్ 2 అనుమతులు తీసుకున్న వ్యక్తి జి ప్లస్ 5 నిర్మాణం చేపట్టాడు. అంటే 3 అంతస్తులు అదనంగా నిర్మించాడు. దీంతో భారీబందోబస్తు నడుమ అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని గండిపేట్ తహసీల్దారు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మరోవైపు బాధితులు మాత్రం అన్ని అనుమతులు తీసుకున్న తర్వాత డోర్ నంబర్,విద్యుత్ మీటర్లు పొందామని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టు పక్కల పెద్ద పెద్ద భవనాలు నిర్మాణం చేపట్టినా వాటిని కూల్చివేయకుండా నిరుపేదలైన తమ ఇళ్లను మాత్రమే కూల్చివేశారంటూ బాధితులు ఆందోళనకు దిగారు.

## తెలుగువర్సిటీకి పొట్టిశ్రీరాములు
# పేరు తొలగించవద్దు

- తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వినతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** నగరంలోని తెలుగు విశ్వవిద్యాలయానికి ప్రముఖ కవి, పరిశోధకుడు, ఉద్యమకారుడు సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ స్పందించింది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి పునరాలోచన చేయాలని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ కోరారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదని, దేశం గర్వించదగ్గ నాయకుడని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొని మహాత్మాగాంధీ ప్రశంసలందుకున్నారని, ఆ మహనీయుడి జ్ఞాపకార్థం తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టారని గుర్తు చేశారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కానీ, ఆయన్ని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం సమంజసం కాదన్నారు. ఏదైనా కొత్త ప్రాజెక్టుకు సురవరం పేరు పెట్టి.. ఆయన్ని గౌరవించాలని కోరారు.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకును
# ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ ఆలీ షబ్బీర్ ఆదేశాను సారం కామారెడ్డి లో దేవునిపల్లి భగత్ సింగ్ విగ్రహం పక్కన నూతన హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ను శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు చాట్ల వంశీకృష్ణ, పాత శివ కృష్ణమూర్తి, ఆకుల రూప రవి, తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశపు మొట్టమొదటి సోలార్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను
# కరీంనగర్‌లో ప్రారంభించిన ఫ్రేయర్ ఎనర్జీ






**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** ఫ్రేయర్ ఎనర్జీ భారతదేశంలోని మొట్టమొదటి సోలార్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను శనివారం రోజు కరీంనగర్‌లో ప్రారంభించింది. ఈ కొత్త ఎక్స్పీరియన్స్ సెంటర్ ఫ్రేయర్ ఎనర్జీ యొక్క నిబద్ధతలో ఒక కీలక మైలురాయి అని వినియోగదారులను సౌర శక్తికి మారాలనుకునే వారికి సులభతరం చేస్తుంది. ఈ సోలార్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ సోలార్ సిస్టమ్‌లోని ప్రతి అంశం గురించి తెలుసుకునే అవకాశం అందిస్తుంది. కెవెల్ మోనో పెర్క్ , మోనో బైఫేషియల్ ప్యానెళ్లతో పాటు ఇన్వర్టర్‌లు, ఎసిడిబి, డిసిడిబి బాక్స్‌లు, ఎర్తింగ్ కేబుల్స్, ఏసి/డిసి కేబుల్‌లు, లైటెనింగ్ అరెస్టర్స్, మాడ్యూల్స్ కోసం గాల్వనైజ్డ్ ఇనుప నిర్మాణాలు వంటి ముఖ్యమైన సోలార్ సిస్టమ్ విడిభాగాలను గురించి వినియోగదారులు నేరుగా తెలుసుకునేందుకు ఉపయోగపడుతుంది. ఈ ఓమ్ని - ఛానల్ విధానం ఫ్రేయర్ ఎనర్జీ యాప్ తో మిళితమై ఉంటుందని ఇక్కడ కస్టమర్‌లు తక్షణ కోట్, తక్షణ రుణ ఆమోదాలు, వాస్తవ సమయంలో ఇన్‌స్టాలేషన్, సిస్టమ్ పనితీరును ట్రాక్ చేయవచ్చు అని ఇది గొప్ప సోలార్ సిస్టమ్ ను ప్రత్యేకముగా నిలిపే అంశం ఏమిటో అర్థం చేసుకోవడానికి వారికి సహాయపడుతుంది. అది సాధారణ వ్యవస్థతో పోలిస్తే అధిక పొదుపును పొందటానికి సహాయపడుతుందని ఇంటరాక్టివ్, పారదర్శక, యాక్సెస్ చేయగల ప్లాట్‌ఫారమ్‌ను అందించడం ద్వారా, తగిన సమాచారంతో నిర్ణయం తీసుకోవడానికి సౌరశక్తిని స్వీకరించడాన్ని వేగవంతం చేయడానికి ఫ్రేయర్ ఎనర్జీ ప్రయత్నిస్తుంది. ఫ్రేయర్ ఎనర్జీని మిగిలిన సంస్థలకు భిన్నంగా ఉంచేది ఏమిటంటే, దేశవ్యాప్తంగా ఉన్న మా కస్టమర్‌లకు ఒకే రీతిలో కస్టమర్ అనుభవాన్ని అందించాలనే మా లక్ష్యం, ప్రతి ఒక్కరూ అత్యధిక నాణ్యత గల సోలార్ పరిష్కారాలకు అవకాశాలను పొందేలా చూడడం అని సోలార్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కస్టమర్‌లతో లోతైన సంబంధాన్ని పెంపొందించుకోవడంలో మాకు సహాయం చేయనుంది. అతి సులభంగా సోలార్ కి మారడానికి తగిన నిర్ణయాన్ని తీసుకునేందుకు తోడ్పడనుందని రాబోయే నెలల్లో, మేము కార్యకలాపాలు నిర్వహించే ప్రతి నగరంలో ఇలాంటి ఒక కేంద్రాన్ని ప్రారంభిస్తామని ఫ్రేయర్ ఎనర్జీ డైరెక్టర్ రాధికా చౌదరి తెలిపారు. ఫ్రేయర్ ఎనర్జీ మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ మర్ధా మాట్లాడుతూ, ఈ కేంద్రం మా బ్రాండ్‌ను బలోపేతం చేస్తుందని కస్టమర్‌ల నడుమ నమ్మకం, అవగాహనను పెంపొందించడంలో సహాయపడుతుందని ఈ విభిన్న విధానం మరింత మంది కస్టమర్‌లు సోలార్‌కు మారడానికి దారితీస్తుందని ఫ్రేయర్ ఎనర్జీ వృద్ధిని మరింత వేగవంతం చేస్తుందని మేము నమ్ముతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రేయర్ ఎనర్జీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో అలరించిన ఫ్రెషర్స్ డే
# రెవా రాప్లోడీ 2024





**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ , పి.జి కళాశాలలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రెవా రాప్లోడీ 24 పేరిట శుభం గార్డెన్స్ లో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు స్వాగతోత్సవ వేడుకలను కళాశాల కరెస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ స్వాగతోత్సవ వేడుకలకు ఆల్ఫోర్స్ ఎడ్యుకేషనల్ సొసైటి ఛైర్మన్ వి.నరేందర్‌రెడ్డి, విశిష్ట అతిథిగా ఆల్ఫోర్స్ లియోక్లబ్ అడ్వైజర్ కెప్టెన్ లయన్ డా.బి.మధుసుదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చేశారు. ఈ సందర్భంగా విశిష్ఠ అతిథి వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత లక్ష్యాలని విద్యార్థి దశలోనే నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కఠోరశ్రమతో గమ్యం వైపు అభివృద్ధి చెందేలా ప్రణాళిక రచించుకోవాలని ఉద్బోధించారు. జీవితంలో ఉన్నత శిఖరాలని అందుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు తేవాలని సూచించారు. కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... క్రియాశీలక విద్య నైపుణ్యాభివృద్ధికి కళాశాలలో ఏర్పాటు చేసిన క్లబ్స్ ఎలా దోహదపడుతాయో వివరించారు. ముఖ్యఅతిథి బి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యని ఛాలెంజింగ్ గా తీసుకోవాలని, వాటిని అధిగమించేందుకు శాయశక్తులా పోరాడాలని విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ సభా కార్యక్రమాల తదుపరి విద్యార్థులు ప్రదర్శించిన డాన్సులతో, వివిధ రకాల పాటలతో విద్యార్థుల సంబరాలు ఆహుతులని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370